సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 13 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 351

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయనం - వర్ష ఋతువు, అశ్వయుజ మాసం బహుళ పక్షం సప్తమి సా.5.49 వరకు, ఆరుద్ర సా.6.29 వరకు, వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.12 నుంచి 1.00 వరకు తిరిగి మ.2.34 నుంచి 3.22 వరకు

## బీసీ రిజర్వేషన్లే అజెండాగా

# 16న మంత్రివర్గ భేటీ

● బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో పిటిషన్ వేయనున్న రాష్ట్ర ప్రభుత్వం ● జనరల్కు 50%తో ఎన్నికలు పెట్టాల్సిందేనన్న హైకోర్టు ● ముందుకు వెళ్లడం తప్ప మార్గంలేని పరిస్థితిలో ఈసీ ● ఏం చేయాలో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపిందంటూకథనాలు ● సుప్రీం పరిణామాలను ను తర్వాతి కార్యాచరణ కు సిద్ధం కావాలని నిర్ణయం



వివరాలు-2లో


తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే జీవోను హైకోర్టు కొట్టేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తీర్పు గురువారం వచ్చినప్పటికీ తీర్పుకాపీ అందుబాటులోకి వచ్చింది. అందులో సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి మించకుండా రిజర్వేషన్లు ఖర్భారు చేయాలని, జీవోలో యాభై శాత్వానికి మించి ఇచ్చిన రిజర్వేషన్ను జనరల్ సీట్లుగా పరిగణిస్తూ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుకు వెళ్లాలని హైకోర్టు స్పష్టం చేసింది

# ఆపరేషన్ బ్లూ స్టార్ తప్పే

● దాని వల్లే ఇందిరా గాంధీ ప్రాణాలు కోల్పోయారు

● కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం సంచలన వ్యాఖ్యలు

1984లో అమృత్ సర్లోని స్వర్ణ దేవాలయం నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టడానికి మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సూచనల మేరకు నిర్వహించిన 'ఆపరేషన్ బ్లూ స్టార్' తప్పుడు మార్గమని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరం అభిప్రాయపడ్డారు. ఆ తప్పునకు ఇందిగా గాంధీ తన ప్రాణాలను కోల్పోయారన్నారు.


వివరాలు-6లో




## లాలూ కుటుంబంలో ముదిరిన వివాదం



6 లో


● తేజస్వీ, మీసా భారతిలను అన్నాలో చేసిన తేజ్ ప్రతాప్ యాదవ్

● ఎన్నికల ముందు కుటుంబకలహాలతో ఆర్జేడీలో ఆందోళన

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులు మాత్రమే సమయం ఉంది. ఇప్పటికే ఎన్డీయే, మహాఘటబంధన్ కూటములు సీట్ల షేరింగ్పై చర్చోపచర్చలు నిర్వహిస్తున్నాయి. ఇదిలా ఉంటే, మరోవైపు రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో వివాదం మరింత ముదురుతోంది.

## గ్రీన్ క్రాకర్స్‌కు సుప్రీం గ్రీన్ సిగ్నల్



6 లో


● ఢిల్లీ వాసులు పండుగ చేసుకునే అవకాశం ● చాలా ఏళ్ళుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది ● రాజధానిలో వాహన కాలుష్యం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది

ఢిల్లీ వాసులు అన్ని పండుగలు బాగానే చేసుకుంటారు. కానీ దీపావళి మాత్రం వాళ్ళకు ఉండదు. దీనికి కారణం అక్కడ కాలుష్యం. ఢిల్లీ చుట్టుపక్కల ఉండే రాష్ట్రాల్లో ఇదే టైమ్ లో నూర్పిడులు చేస్తారు. దాంతో ఢిల్లీకి విపరీతంగా దుమ్ము వస్తుంది. దానికి తోడు రాజధానిలో వాహన కాలుష్యం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది.

# ఒక్కటైన బీసీ సంఘాలు



3 లో


తెలంగాణ బీసీ జేఏసీ ఏర్పాటయ్యింది. బీసీల 42% రిజర్వేషన్లే లక్ష్యంగా బీసీల జేఏసీ ఏర్పాటు చేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, నారగోని, రాజారాం యాదవ్, దాసు సరేష్, గుజ్జ కృష్ణ, నీలం వెంకటేశ్, మల్లయ్య యాదవ్ తదితర బీసీ సంఘాల నేతలు హాజరయ్యారు.

● బీసీల 42% రిజర్వేషన్లే లక్ష్యం ● తెలంగాణ బీసీ జాక్ ఏర్పాటు ● అధికార ప్రతిపక్ష పార్టీలకు హెచ్చరిక ● బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటే తగిన గుణపాఠం తప్పదు ● బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్ ● బీసీనేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీల జాక్ ఏర్పాటు ● సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో హాజరైన బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, నారగోని, రాజారాం యాదవ్, దాసు సురేష్ తదితర బీసీ సంఘాల నేతలు

## సాంకేతిక మార్పులలో

# తెలంగాణ ముందంజ

● క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి

● భారతదేశపు తొలి సెమీకండక్టర్ ● ఇన్నోవేషన్ మ్యూజియం హైదరాబాద్లో ప్రారంభం

● టీ - చిప్ పథకానికి కేంద్రస్థాయిలో మద్దతు ఇస్తామన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

భారతదేశంలో సెమీకండక్టర్ రంగానికి కొత్త దిశ చూపే చారిత్రాత్మక అడుగుగా, దేశంలోనే తొలి 'సెమీకండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియం' హైదరాబాద్లో ఘనంగా ప్రారంభమైంది. టెక్నాలజీ చిప్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (టీ-చిప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మ్యూజియం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కీలక నాయకులు, పారిశ్రామిక వేత్తలు, హాజరయ్యారు.



2 లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## కాంగ్రెస్ అంటేనే నేను..

● నేను అంటేనే కాంగ్రెస్ అని నిలబడిన నేత దామోదర్ రెడ్డి

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

నేను అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే నేను అని నిలబడి కొట్లాడిన ధీరోదాత్తుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రము లో ఏర్పాటు చేసిన దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు.



2 లో


## ఐపిఎస్ అధికారులపై వేధింపులు



3 లో


● దేశంలో ఉన్నత స్థాయిలో ఉన్న దళిత అధికారులు ● సుప్రీం చీఫ్ జస్టిస్ పైనా తప్పని దాడులు ● ఎంపీ మల్లు రవి ఆవేదన

## నిర్మాణ రంగ వృద్ధి రేటు

# 11.97 శాతం

● సెప్టెంబర్ లో ఇళ్ల రిజిస్ట్రేషన్లలో 35 శాతం పెరుగుదల ● వ్యవసాయం తర్వాత రియల్ ఎస్టేట్ లోనే ఎక్కువ మందికి ఉపాధి ● రెండు, మూడు నెలల్లో 'ఏఐ' సిటీకి భూమి పూజ ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




2 లో


గత '2024-25లో రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని = రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సుమారు 11.97 శాతం వృద్ధి రేటుతో నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80వేల కోట్లకు పైగా సమకూర్చింది. స్టేట్ సర్వీసెస్ జీఎస్ డీపీలో ఈ రెండు రంగాల వాటానే 24.9 శాతంగా ఉంది' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.



"మీరు ప్రపంచంలో చూడాలనుకునే మార్పు మీరే అయి ఉండాలి."
- మహాత్మా గాంధీ



"నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛను ఇస్తాను."
- సుభాష్ చంద్రబోస్



"వారు నన్ను చంపవచ్చు, కానీ వారు నా ఆలోచనలను చంపలేరు. వారు నా శరీరాన్ని నలిపివేయగలరు, కానీ వారు నా ఆత్మను నలిపివేయలేరు."
- భగత్ సింగ్

# బీసీ రిజర్వేషన్లే అజెండాగా 16న మంత్రివర్గ భేటీ

● బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో పిటిషన్ వేయనున్న రాష్ట్ర ప్రభుత్వం ● జనరల్‌కు 50%తో ఎన్నికలు పెట్టాల్సిందేనన్న హైకోర్టు
● ముందుకు వెళ్లడం తప్ప మార్గంలేని పరిస్థితిలో ఈసీ ● ఏం చేయాలో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపిందంటూ కథనాలు ● సుప్రీం పరిణామాలనును తదుపరి కార్యాచరణకు సిద్ధం కావాలని నిర్ణయం



హైదరాబాద్ : తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే జీవోను హైకోర్టు కొట్టేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తీర్పు గురువారం వచ్చినప్పటికీ తీర్పుకాపీ అందుబాటులోకి వచ్చింది. అందులో సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు చేయాలని, జీవోలో యాభై శాతానికి మించి ఇచ్చిన రిజర్వేషన్ను జనరల్ సీట్లుగా పరిగణిస్తూ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుకు వెళ్లాలని హైకోర్టు స్పష్టం చేసింది. 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాల్సిందేనని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఎన్నికల సంఘం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సంఘం స్వతంత్ర వ్యవస్థ అయినప్పటికీ ఈ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముడిపడిన అంశం కావడంతో హైకోర్టు ఆదేశంపై ఏం చేయాలో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. సోమవారం స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) లేదా అత్యవసర విచారణ కింద పిటిషన్ దాఖలు చేయనుంది. హైకోర్టు తీర్పు కాపీతో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తాము చేసిన కార్యాచరణ వివరాలన్నింటినీ సమగ్రంగా పిటిషన్లో భాగంగా సుప్రీంకోర్టుకు అందజేయనుంది. జీవో నంబరు 9 మీద హైకోర్టులో పిటిషన్ వేసి స్టే సంపాదించిన బుట్టెంగారి మాధవరెడ్డి తదితరులు శుక్రవారమే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేస్తే తమ వాదనలు విన్న తరువాతే ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ కేవియట్ పిటిషన్ వేశారు. రిజర్వేషన్లు యాభై శాతం మించకుండా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో జీవో నంబర్ 9లో కల్పించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి అవకాశం లేదని స్పష్టమవుతోంది. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూనే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర మంత్రివర్గం, కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడుతున్ననేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయానికి వచ్చారు. సుప్రీంకోర్టులో పిటిషన్ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఎప్పటికప్పుడు న్యాయ నిపుణులు, అడ్వొకేట్ జనరల్తో పాటు పలువురు నిపుణులతో చర్చిస్తున్నారు. శుక్రవారం రాత్రి హైకోర్టు తీర్పు కాపీ వచ్చిన తర్వాత 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి అనే అభిప్రాయం ధ్రువీకరణ కావడంతో సుప్రీంను ఆశ్రయించాలని నిర్ణయించారు. శనివారం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ జూమ్ మీటింగ్లో సుదీర్ఘంగా మాట్లాడారు. సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది.

**16న మంత్రివర్గం**

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 15, 10, 25 శాతం చొప్పున రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలు జరపాలని హైకోర్టు చెబుతున్న నేపథ్యంలో బీసీలకు 42 శాతం సాధించుకోవాల్సిందేనని పట్టుదలతో ఉన్న రాష్ట్ర మంత్రివర్గం ఈ అంశంపై చర్చించేందుకు గురువారం(16వ తేదీ) సమావేశం అవుతోంది. సుప్రీంకోర్టులో సోమవారం పిటిషన్ వేస్తున్న నేపథ్యంలో సుప్రీం స్పందన తర్వాత కార్యాచరణ చర్చించాలనే ఉద్దేశంతో మంత్రివర్గ సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నారు. అన్ని సామాజిక వర్గాలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించరాదని గతంలో పలు కేసుల విచారణల్లో భాగంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. బీసీలకు ఇప్పుడున్న వాటికన్నా రిజర్వేషన్లు పెంచాలన్నా అందుకు సంబంధించి సమగ్ర వివరాలు ఉండాలని (ఎంపిరికల్ డేటా) సూచించింది. 2022లో బీసీలకు రిజర్వేషన్లకు సంబంధించిన ఒక తీర్పులో ట్రిపుల్ టెస్ట్ను నిర్దేశించింది. 1) స్థానికంగా ఓబీసీల సమగ్ర వివరాలను సేకరించాలి. అందుకు ప్రత్యేకంగా ఒక కమిషన్ను ఏర్పాటు చేయాలి. 2) కమిషన్ అధ్యయనం తరువాత రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించాలి. 3) మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల విషయంలో మొదటి రెండు టెస్టులు పాసయింది. మూడో సూచనతోనే ఇప్పుడు చిక్కుముడి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే వివరాల ప్రకారం రాష్ట్రంలో 56 శాతానికి పైగా బీసీలు ఉన్నారని తేలింది. జనాభా నిష్పత్తి ప్రకారమే వారికి 42 శాతం కేటాయిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. కానీ, 42 శాతం కలిపితే రాష్ట్రంలో రిజర్వేషన్లు 67 శాతం అయ్యాయి. సుప్రీం తీర్పు మేరకు రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు, రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించి, అమలు చేయాలంటే అందుకు రాజ్యాంగ సవరణ అవసరం. తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో పెట్టాలి. అందుకోసమే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు 2018 పంచాయతీరాజ్ చట్టంలో సవ రణలు చేస్తూ ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపింది. దీనిపై కేంద్రం సమాధానం చెప్పడంలేదు. వెరసి ఇప్పుడు ఈ అంశం సుప్రీంకు చేరనుంది. ఇప్పటికే రాష్ట్రంలో గ్రామాల్లో పంచాయతీల గడువు ముగిసి ఏడాదిన్నరకు పైగా అవుతుంది. ఫలితంగా కేంద్రం నుంచి అందాల్సిన నిధులు అందడంలేదు. పాలక మండళ్లు లేకపోవడంతో గ్రామాల అభివృద్ధి విషయంలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ విషయాన్ని కూడా సుప్రీంలో ప్రస్తావించనున్నారు.

**మమ్మల్ని ఏం చేయమంటారు?**

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లను ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వాటి ప్రకారం ఎన్నికలను నిర్వహించాలంటూ గత నెలలో ఎన్నికల కమిషన్కు లేఖ రాసింది. దాని ఆధారంగానే సెప్టెంబరు చివర్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్లు విడుదల చేసింది. రిజర్వేషన్లకు ప్రాతిపదిక అయిన జీవో నంబర్ 9ను హైకోర్టు కొట్టేయడంతో ఎన్నికల ప్రక్రియను ఈసీ నిలిపేసింది. ఈ మేరకు గురువారమే ప్రకటన కూడా విడుదల చేసింది. తాజాగా అందుబాటులోకి వచ్చిన తీర్పు కాపీలో రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేస్తూ ఎన్నికలు నిర్వహించాల్సిందేనని హైకోర్టు చెప్పడంతో, దానికి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రాతిపదికగా ప్రస్తావించడంతో ఈసీ సందిగ్ధంలో పడింది. గురువారం ఎన్నికల ప్రక్రియను నిలిపేసిన ఈసీ తీర్పు కాపీ అందిన తర్వాత ఏమీ చేయకుండా కూర్చోలేని పరిస్థితి ఏర్పడింది. దాంతో 'మమ్మల్ని ఏం చేయమంటార'ంటూ ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మొత్తం వ్యవహారంపై ఎన్నికల కమిషన్ కూడా న్యాయ నిపుణులతో చర్చిస్తోంది. ఎన్నికల సంఘం అడిగితే సుప్రీంకోర్టుకు వెళుతున్నట్లు చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

**తీర్పులో ఏముంది?**

హైకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) మీద గురుతర బాధ్యత పడింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ముందుకు వెళ్లాలని, 50 శాతం సీట్లు ఓపెన్ క్యాటగిరీకి నోటిపై చేసి, ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలని హైకోర్టు రాష్ట్ర ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. తీర్పులో పలు కీలక విషయాలు ప్రస్తావించింది. చట్టబద్ధంగా అనుమతించిన కాలం కంటే ఎక్కువగా స్థానిక ఎన్నికలను ఆపడానికి వీల్లేదని, పంచాయతీల గడువు ముగియడానికి ముందే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని చట్టంలో స్పష్టంగా ఉందని హైకోర్టు గుర్తు చేసింది. గతంలో కూడా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా తీవ్ర ఆలస్యం చేయడంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. సెప్టెంబరు 30 లోగా అంటే మూడు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాల్సిందే అని హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. పంచాయతీల పదవీకాలం ముగిసి హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చే నాటికి పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించక 15 నెలలైంది. ప్రస్తుతం 18 నెలలుగా పంచాయతీలు కార్యవర్గం లేకుండా ఖాళీగా ఉంటున్నాయి. ప్రస్తుతం హైకోర్టు డివిజన్ బెంచ్ ఇదే విషయాన్ని నొక్కి చెప్పింది. తాము ఎన్నికల ప్రక్రియను ఆపడం లేదని పదే పదే గుర్తుచేసింది. చట్టబద్ధమైన పరిమితి(స్టాట్యుటరీ పీరియడ్) కంటే ఎక్కువకాలం స్థానిక ఎన్నికలు వాయిదా వేయడం కుదరదని చెప్పింది. ఎన్నికల ప్రక్రియపై ముందుకు వెళ్లాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. తాము ఎన్నికల ప్రక్రియను నిలిపేయడం లేదని, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా ఉన్న రిజర్వేషన్ల జీవోపై మాత్రమే స్టే ఇచ్చామని గుర్తు చేసింది. రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లో 50 శాతానికి మించరాదన్న సూత్రం ప్రకారం ఓపెన్ క్యాటగిరీకి 50 శాతం సీట్లను కేటాయిస్తూ నోటిఫై చేయాలని, ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ముందుకు వెళ్లిపోవాలని తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో 50 శాతం సీట్లు ఓపెన్ క్యాటగిరీకి కేటాయిస్తూ నోటిఫై చేసి ఎన్నికల ప్రక్రియ కొనసాగించాల్సిన బాధ్యత రాష్ట్ర ఎన్నికల సంఘం మీద పడింది.

ఈ లెక్కన ఎప్పట్లాగే ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం 15, 10 శాతం పోగా బీసీలకు 25 శాతం మిగులుతాయి. ఓపెన్ క్యాటగిరీలో కచ్చితంగా 50 శాతం సీట్లు కొనసాగించాల్సి ఉంటుంది. ఏవైనా రాష్ట్రాలు ట్రిపుల్ టెస్ట్ అమలు చేయలేకపోతే ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘాలు దామాషా సీట్లను ఓపెన్ క్యాటగిరీగా నోటిఫై చేసి ఎన్నికలు కొనసాగించాలని సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని హైకోర్టు తన తీర్పులో ప్రస్తావించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఎన్నికల ప్రక్రియపై ముందుకు వెళ్లడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది.

# కాంగ్రెస్ అంటేనే నేను..

**నేను అంటేనే కాంగ్రెస్ అని నిలబడిన నేత దామోదర్ రెడ్డి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేను అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే నేను అని నిలబడి కొట్లాడిన ధీరోదాత్తుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రము లో ఏర్పాటు చేసిన దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు.తాను చదువుకునే రోజుల్లోనే దామోదర్ రెడ్డి ప్రజల్లో ఆదర్శ నాయకునిగా గుర్తింపు సాధించారని అన్నారు.1985లో ఒక పార్టీ హవా నడిచింది ఎవరు గెలవలేని సందర్భంలో కూడా ఆనాడు గెలిచి కాంగ్రెస్ జెండాను దామోదర్ రెడ్డి రెపరెప లాడించారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం, పేదల సంక్షేమం కోసం దామోదర్ రెడ్డి పోరాడిన సంఘటనలు కో కొల్లలుగా ఉన్నాయని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇతర పార్టీలతో రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా, మంత్రిగా ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధికి దామోదర్ రెడ్డి కృషి చేశారని తెలిపారు. యువత రాజకీయాల్లో రావడానికి స్ఫూర్తిదాయక జీవితం గడపడానికి దామోదర్ రెడ్డి ఆదర్శంగా నిలిచారు అన్నారు. రాష్ట్రంలో ఒక దశాబ్దం పాటు వేరే రాజకీయ పార్టీ ఉన్నప్పటికీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ లోనే కొనసాగిన ధీరోదాత్తుడు దామోదర్ రెడ్డి అని డిప్యూటీ సీఎం తెలిపారు. నీలాంటి రాజకీయ నాయకుడు మా పార్టీకి అవసరమని ఎన్నో పార్టీల పెద్దలు ఒత్తిడి చేసిన దామోదర్ రెడ్డి లొంగకుండా కాంగ్రెస్ సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎన్నికల ముందు తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా మీదుగా వెళుతున్న సందర్భంలో తన వయసును కూడా లెక్కచేయకుండా నా అడుగులో అడుగు వేసిన గొప్ప సోదరుడు దామోదర్ రెడ్డి మన మధ్య లేకపోవడం దురదృష్టకరం అన్నారు. తన జీవితం మొత్తం ప్రజలకే అంకితమై అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వారితో మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం కోసం తపించారని గుర్తు చేశారు. ఎప్పుడు ప్రత్యేక తెలంగాణ కోసం నేను ఉన్న అని మాట్లాడిన ఈరోజు అతడు దామోదర్ రెడ్డి అన్నారు. దామోదర్ రెడ్డి నమ్మిన ఆశయాలను, సిద్ధాంతాలను, ఆలోచనలను ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని వారికి ఘనమైన నివాళులు అర్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.

# మేడారంలో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లోని సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించారు. మేడారం అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఆ పనులు వేగంగా సాగి, రాబోయే మేడారం మహా జాతరకు ముందు పూర్తవ్వాలని తల్లులను ప్రార్థించారు.జాతర సమయంలో లక్షలాది మంది భక్తులు విచ్చేసే ఈ ప్రాంతంలో సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. తల్లుల దీవెనలతో మేడారం అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తవుతాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లోని సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించారు.

మేడారం అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఆ పనులు వేగంగా సాగి, రాబోయే మేడారం మహా జాతరకు ముందు పూర్తవ్వాలని తల్లులను ప్రార్థించారు.జాతర సమయంలో లక్షలాది మంది భక్తులు విచ్చేసే ఈ ప్రాంతంలో సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. తల్లుల దీవెనలతో మేడారం అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తవుతాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# నిర్మాణ రంగ వృద్ధి రేటు 11.97 శాతం

● సెప్టెంబర్‌లో ఇళ్ల రిజిస్ట్రేషన్లలో 35 శాతం పెరుగుదల ● వ్యవసాయం తర్వాత రియల్ ఎస్టేట్ లోనే ఎక్కువ మందికి ఉపాధి
● రెండు, మూడు నెలల్లో 'ఏఐ' సిటీకి భూమి పూజ ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గత '2024–25లో రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని = రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సుమారు 11.97 శాతం వృద్ధి రేటుతో నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80వేల కోట్లకు పైగా సమకూర్చింది. స్టేట్ సర్వీసెస్ జీఎస్ డీపీలో ఈ రెండు రంగాల వాటానే 24.9 శాతంగా ఉంది' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్ మెంట్ కౌన్సిల్(నారెడ్కో) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైటెక్స్ లో నిర్వహిస్తున్న '15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో'లో ఆయన ఆదివారం పాల్గొని ప్రసంగించారు. 'హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ %-% మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్ లో రూ.2820 కోట్ల విలువైన 4903 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ఏడాది సెప్టెంబర్ లో రూ.4804 కోట్ల విలువైన 6612 ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. ఇది 35 శాతం అధికం. విలువలో వార్షిక వృద్ధి 70 శాతంగా నమోదయ్యింది.ఇవి కేవలం గణాంకాలు కాదు... రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానాలు' అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 'ఈ సెప్టెంబర్ లో రూ.కోటిపైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం పెరుగుదల ఉంది. మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతం' అని చెప్పారు. 'భారత్ లో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే... అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో స్థిరాస్తి రంగ వాటా సగటున 10 శాతం 15 శాతం కాగా... చైనాలో అత్యధికంగా 23 శాతం నుంచి 25 శాతం వరకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముంది' అని అభిప్రాయపడ్డారు. 'ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో ఫేజ్ %-% 2, భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు తదితర ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి. డిసెంబర్ నాటికి 'ఫ్యూచర్ సిటీ'లో జోనలైజేషన్ ప్రక్రియను పట్టాలెక్కించాలనే పట్టుదలతో ఉన్నాం. అక్కడే 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్న ఏఐ సిటీకి రెండు, మూడు నెలల్లోనే భూమి పూజ చేయబోతున్నాం' అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నారెడ్కో తెలంగాణ ప్రతినిధులు విజయసాయి మేక, కాళీ ప్రసాద్ దామెర, డా.లయన్ కిరణ్, కె.శ్రీధర్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**"గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ ప్రారంభం**

గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో "రన్ ఫర్ గ్రేస్, స్ట్రీక్ ఫర్ లైఫ్" అనే థీమ్తో నిర్వహించిన "గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ ఎనిమిదో ఎడిషన్" ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లక్షలాది మందిని కబళిస్తున్న కాన్సర్ మహమ్మారిపై అవగాహన కల్పించాల్సిన సామాజిక బాధ్యత మనందరి పై ఉందన్నారు. "ఆరోగ్య తెలంగాణ" ను నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఆరోగ్యాన్ని



మించిన సంపద ఏదీ లేదన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. సమాజంలో క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు "గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్" చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు.ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఛైర్మన్ శివసేనారెడ్డి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. చినబాబు సుంకవల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ-2కి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే దామన్న వల్లే అని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. ఎస్సారెస్పీ-2కి ఆర్డీఆర్ (మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి) అని నామకరణం చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవో తెస్తామన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని దామన్న నిలబెట్టారు. ఆనాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎస్సారెస్పీ ప్రాజెక్టును తీసుకొచ్చారు. తుంగతుర్తి ప్రజల కోసం దామన్న పనిచేశారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ అధిష్ఠానం అండగా ఉంటుందని సోనియా గాంధీ చెప్పారు. ఆయన కుటుంబానికి రాజకీయంగా అవకాశం ఇస్తాం. దామన్న మృతి పట్ల సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సంతాపం తెలిపారు" అని రేవంత్రెడ్డి తెలిపారు.

## సౌదీ నుంచి హైదరాబాద్‌కు కోమా పేషెంట్

● మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ
● 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' సమన్వయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గత ఎనభై రోజులుగా, సౌదీ అరేబియా రాజధాని రియాద్ లో చికిత్స పొందుతున్న కోమా పెషెంట్ లోకిని క్రిష్ణమూర్తిని హైదరాబాద్ కు తరలించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. వైద్య సిబ్బంది పర్యవేక్షణలో సౌదీ ఎయిర్ లైన్స్ విమానంలో స్ట్రెచర్ పై మెడికల్ ఎవాక్యుయేషన్ చేస్తున్న పెషెంట్ తో అతని భార్య తెనుగు అశ్విని ప్రయాణిస్తున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్ కు చేరిన పెషెంట్ ను దక్కన్ హాస్పిటల్ లో చేరుస్తారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఎల్కతుర్తి కి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ లోకిని క్రిష్ణమూర్తి (35) సౌదీలో జూలై 23న అపస్మారక స్థితికి చేరారు. అధిక బీపీ తో, మెదడులోని రక్తనాళాలు చిట్లి కోమాలోకి జారిపోయిన అతనికి, రియాద్ లోని ఎస్ఎంసీ ఆసుపత్రిలో కోమా స్థితిలో వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రభుత్వం సౌదీలోని ఇండియన్ ఎంబసీతో సంప్రదించి పెషెంట్ ను వాపస్ తెప్పించడానికి కృషి చేశారు. సౌదీ లోని గ్లోబల్ తెలంగాణ ఫోరం అధ్యక్షులు మహ్మద్ జబ్బార్ సమన్వయం చేశారు. సహాయం కోసం పెషెంట్ తండ్రి సూరయ్య గతనెల 9న 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి

**సాంకేతిక మార్పులలో**

# తెలంగాణ ముందంజ

● క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి
● భారతదేశపు తొలి సెమీకండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియం హైదరాబాద్‌లో ప్రారంభం ● టీ - చిప్ పథకానికి కేంద్రస్థాయిలో మద్దతు ఇస్తామన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతదేశంలో సెమీకండక్టర్ రంగానికి కొత్త దిశ చూపే చారిత్రాత్మక అడుగుగా, దేశంలోనే తొలి 'సెమీకండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియం' హైదరాబాద్లో ఘనంగా ప్రారంభమైంది. టెక్నాలజీ చిప్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (టీ–చిప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మ్యూజియం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కీలక నాయకులు, పారిశ్రామిక వేత్తలు, అకాడమియా, పెట్టుబడిదారులు, ప్రజలు విస్తృతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఐటీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డి హాజరై సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ మ్యూజియంలో హ్యూమనాయిడ్ రోబోట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్తో నడిచే పెట్ డాగ్, దేశంలోనే తొలి స్వదేశీ ఏఐ చిప్, మళ్లీ వాడదగిన రాకెట్ ఇంజిన్, నెక్స్ట్ జనరేషన్ ఈవీ మరియు డిస్ప్లే టెక్నాలజీలు వంటి అద్భుత ఆవిష్కరణలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం లభించింది. ప్రత్యేకంగా రూపొందించిన 30 రోజుల ఇన్నోవేషన్ రెసిడెన్సీ మోడల్ ద్వారా ప్రతి నెలా కొత్త స్టార్టప్లు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు తమ సాంకేతికతను ఇక్కడ ప్రదర్శించనున్నారు.ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ "సెమీకండక్టర్ రంగం దేశ ప్రాధాన్య రంగంగా మారింది. 'సెమీకాన్ ఇండియా', 'డిజిటల్ ఇండియా', 'మేక్ ఇన్ ఇండియా' వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల దిశగా టీ–%చిప్ చేస్తున్న పని ప్రశంసనీయం. దేశ వ్యాప్తంగా ఈ రంగం అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని విధాలా మద్దతు ఇవ్వడానికి నేను కేంద్ర స్థాయిలో కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.అనంతరం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ "తెలంగాణా ఎప్పుడూ సాంకేతిక మార్పులలో ముందంజలో ఉంటుంది. ఈ రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన మద్దతు, మౌలిక వసతులు, ప్రతిభా వికాసం వంటి అన్ని అంశాల్లో సహకరిస్తుంది. ఈ మ్యూజియం విద్యార్థులకు ప్రేరణగా, స్టార్టప్లకు వేదికగా, పరిశోధనకు ప్రయోగశాలగా మారనుంది" అని తెలిపారు. అనంతరం టీ–చిప్ ఛైర్మన్ సందీప్ కుమార్ మక్తాల మాట్లాడుతూ "ఇది కేవలం ప్రదర్శన స్థలం మాత్రమే కాదు – ఇది పరిశోధన, పరిశ్రమ, సమాజం మధ్య వారధిగా నిలుస్తుంది. తెలంగాణా మన ప్రారంభ వేదిక, కానీ మా లక్ష్యం ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ను నిర్మించడం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విధాననిర్మాతలు, పెట్టుబడిదారులు, పరిశ్రమ నాయకులు, వందలాది మంది ప్రజలు హాజరై ఆసక్తిగా సాంకేతిక ప్రదర్శనలను వీక్షించారు. ఈ మ్యూజియం ప్రతి నెలా డెమో డేస్, ఇన్వెస్టర్ మీట్స్, గ్లోబల్ షోకేస్లు వంటి అనేక కార్యక్రమాలకు వేదిక కానుంది. త్వరలో దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, ఐటీ పార్కులు, పరిశోధనా కేంద్రాల్లో కూడా ఈ మోడల్ను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# ఖర్గేను పరామర్శించిన

**మంత్రి జూపల్లి కృష్ణారావు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం న్యూ ఢిల్లీలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు.



"మనకు లోతైన నిజాయితీ, మాటలో ధైర్యం మరియు చర్యలో శ్రద్ధ కావాలి."
- సరోజినీ నాయుడు



"చరిత్రలో అరుదుగా మనం పాతదాని నుండి కొత్తదానికి అడుగుపెట్టినప్పుడు, ఒక యుగం ముగిసినప్పుడు, మరియు చాలా కాలంగా అణచివేయబడిన దేశం యొక్క ఆత్మ ఉచ్ఛరణను పొందినప్పుడు ఒక క్షణం వస్తుంది."
- జవహర్‌లాల్ నెహ్రూ



"యూరప్ సమస్యలు ప్రపంచ సమస్యలు, కానీ ప్రపంచ సమస్యలు యూరప్ సమస్యలు కావు అనే మనస్తత్వం నుండి యూరప్ ఎక్కడో ఎదగాలి."
- ఎస్. జైశంకర్





# ఒక్కటైన బీసీ సంఘాలు

● బీసీల 42% రిజర్వేషన్లే లక్ష్యం ● తెలంగాణ బీసీ జాక్ ఏర్పాటు ● అధికార ప్రతిపక్ష పార్టీలకు హెచ్చరిక ● బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటే తగిన గుణపాఠం తప్పదు ● బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్ ● బీసీనేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీల జాక్ ఏర్పాటు ● సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో హాజరైన బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, నారగోని, రాజారాం యాదవ్, దాసు సురేష్ తదితర బీసీ సంఘాల నేతలు

తెలంగాణ బ్యూరో్రప్రతినిధి : తెలంగాణ బీసీ జేఏసీ ఏర్పాటయ్యింది. బీసీల 42% రిజర్వేషన్లే లక్ష్యంగా బీసీల జేఏసీ ఏర్పాటు చేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, నారగోని, రాజారాం యాదవ్, దాసు సరేష్, గుజ్జ కృష్ణ, నీలం వెంకటేశ్, మల్లయ్య యాదవ్, తదితర బీసీ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం. భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇచ్చారని ఆవేధన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ విడుదల కావడంతో వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టే ఇస్తారు. కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించింది. నోటిఫికేషన్ ఇచిన తరువాత ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రిజర్వేషన్ల కేసులో 30 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు ఇది చాలా అన్యాయం అన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫి కేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉ న్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారీ రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను వేదికగా చేసుకుని అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ కోరాలన్నారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉ %శీ%దే. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. 'మండల్ కమిషన్ ఉద్యమం తరహాలో.. ధర్నాలు, రాస్తా రోకోలు, ఆందోళనలతో తెలంగాణను స్తంభింపజేస్తాం. బీసీలకు 42% రిజర్వేషన్లపై న్యాయస్థానం స్టే ఇవ్వడం సరికాదు. నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా... స్టే విధించి బీసీల హక్కులకు విఘాతం కలిగించారు. అన్ని పిటిషన్లను రెండు రోజులపాటు సమగ్రంగా విచారించాల్సి ఉన్నప్పటికీ హడావిడిగా ఎందుకు తీర్పు ఇచ్చారు?' అని కృష్ణయ్య ప్రశ్నించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా.. బీసీలంటే అంత చులకనగా ఉందా.. ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. ఈ కేసు బలంగా యుంది ఇతర రాష్ట్రాల విషయం వేరు మన రాష్ట్రం విషయం వేరు మన రాష్ట్రంలో బీసీ వాదం బలంగా ఉంది. అన్ని పార్టీలు బీసీ సీఎం నినాదం ఎత్తుకున్నాయి. ఈ కేసు రాజ్యాంగపరంగా బలంగా యుంది. రాజ్యాంగంలోని 243-డి-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉంది. దీని ప్రకారం జీవో జారీ చేశారు. చట్ట ప్రకారమే జీవో విడుదల చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడి శాసనసభలో బీసీ బిల్లు పాసయింది. న్యాయపరంగా కూడా జీవోకు బలం ఉంది. మండల్ కమిషన్ కేసు సందర్భంగా 9 మంది జడ్జీల ధర్మాసనం తీర్పు ప్రకారం జనాభా లెక్కలు ఉంటే దానిని అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చు అని తీర్పు చెప్పింది ప్రత్యేకంగా డెడికేటెడ్ బీసీ కమిషన్ వేసే జనాభా లెక్కలు తీసి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు కృష్ణమూర్తి కేసులో తీర్పు చెప్పింది. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల సందర్భంగా 50% సీలింగ్ ను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. సమయం - సందర్భాన్ని బట్టి 50 శాతం సడలించాలని ఆదేశాలు యున్నవి. అగ్రకులాలకు రిజర్వేషన్లపై ఈ కేసు సందర్భంగా 50% సీలింగ్ ఎత్తివేసారు. బీసీ కేసు సందర్భంగా ఎత్తివేయడానికి అభ్యంతరం ఏమిటి? రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ కు అర్థం హేతుబద్ధత లేదు. ఎందుకంటే విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లకు "మెరిట్" దెబ్బ తింటుందని వాదన చేసి 50 శాతం సీలింగ్ పెట్టారు. మండల్ కమిషన్ కేసులో కూడా రాజకీయ, విద్య, ఉద్యోగాలకు "మెరిట్" యుంటుందని 50 శాతం సీలింగ్ ప్రస్తావన యుంది. చదువు రాని వారు కూడా ఎన్నికలలో పోటీ చేస్తారు. అలాంటప్పుడు ఈ రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం నిబంధనకు ఎలాంటి హేతుబద్ధమైన కారణం లేదు. ఇది పూర్తి అసంబద్ధమైనది. బి.సి.ల విషయంలో కోర్టు తీర్పులు న్యాయం, ధర్మం ఆదారంగా కాకుండా కులాన్ని బట్టి తీర్పు ఇస్తారనే అపవాదు ప్రజలలో యుంది. ఇది ప్రజాస్వామ్యం - ప్రజా స్వామ్యంలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో వాటా ఇవ్వాలి. రాజ్యాంగంలో సామాజిక న్యాయమును స్పష్టంగా పేర్కొంది. 76 సంవత్సరాల తర్వాత కూడా ఏది సామాజిక న్యాయం? అప్పుల్లో వాటా పంచుతున్నారు. మరి ఆస్తుల్లో సంపదలో అధికారంలో వాటా ఎందుకివ్వరు? ప్రజలకు న్యాయం చేయడానికి సాంప్రదాయ తీర్పులను ఉన్నత స్థాయి న్యాయ స్థానాల తీర్పులపై ఆధార పడరాదు. కొత్త పద్ధతిలో చట్టం - న్యాయంతో పాటు ధర్మం గురించి చర్చించాలని కృష్ణయ్య పేర్కొన్నారు. బీసీ జేఏసీ ఏర్పాటుచైర్మన్ ర్ కృష్ణయ్య, వీసీ వీజీర్ నారాగోని, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, కో చైర్మన్ దాసు సురేష్, రాజారామ్ యాదవ్, కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

ఎన్నికల సంఘం ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నది




తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః నేడ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదలకానుంది. ఎన్నికల సంఘం రేపు ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. రేపటి నుంచి మొదలు 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 22 న నామినేషన్లు పరిశీలన కాగా.. 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఇవ్వనున్నారు. నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం చేసిన జిల్లా ఎన్నికల సంఘం. షేక్ పేట్ తహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. సికింద్రాబాద్ ఆర్డిఓ సాయిరాం రిటర్నింగ్ అధికారిగా నామినేషన్లు స్వీకరించనున్నారు. వచ్చేనెల 11 ఉప ఎన్నిక పోలింగ్ జరగనున్నది. పోలింగ్ అనంతరం 14వ తేదీన ఓట్ల కౌంటింగ్ చేయనున్నారు. ఉపఎన్నిక నేపథ్యంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు తమ అభ్యర్థిని ప్రకటించగా బీజేపీ అభ్యర్థిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల కోలాహలం నెలకొంది.

## పచ్చి జూటా మాటలతో అధికారంలోకి కాంగ్రెస్

● బీసీ రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి మోసం
● అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆత్మ గౌరవ పోరాటంగా తీసుకుం టున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన విమర్శల వర్షం కురిపించారు. జూబ్లీహిల్స్లో ప్రచార సభలో మాట్లాడుతూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "పచ్చి జూటా మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఇప్పుడు హైడ్రా పేరుతో బుల్డోజర్లతో పాలన చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పుడు నిర్ణయించుకోవాలి ౨ కార్ కావాలా? లేక బుల్డోజర్ కావాలా?" అని ఆయన అన్నారు. "ఈ ఎన్నికలు వ్యక్తుల మధ్య జరిగేవి కావు. ఇది ప్రజల గౌరవం కోసం జరుగుతున్న పోరాటం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానని రేవంత్ రెడ్డి మోసం చేశాడు. పార్లమెంట్లో చేసే పనిని అసెంబ్లీలో చేస్తే చెల్లదని ఆయనకే తెలుసు. ఆజారుద్దీన్కి ఇచ్చిన ఎమ్మెల్సీ కూడా కోర్టులో నిలవదు. అతనినీ మోసం చేశాడు. తెలిసి తెలిసి మోసం చేయడమే రేవంత్ పాలసీ," అని కేటీఆర్ అన్నారు. అంతేకాదు, కాంగ్రెస్ నేతలపై అవినీతి ఆరోపణలు కూడా గుప్పించారు. "ఈ రెండేళ్లలో వాళ్లు ఫుల్గా డబ్బులు సంపాదించారు. ఇప్పుడు ఆ డబ్బులతో ఓటుకు పది వేల రూపాయలు ఇస్తున్నారు. ఆ డబ్బులు తీసుకోండి కానీ ఓటు మాత్రం కారు గుర్తుకే వేయండి. పువ్వు గుర్తుకి అసలు ఓటు వేయొద్దు ౨ అది పూజకు పనికిరాని పువ్వు లాంటిది," అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్కు గట్టి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని, రేవంత్ రెడ్డి తీరుపై తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఆగ్రహిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# పార్టీ ప్రోగ్రామ్స్‌ని ఎమ్మెల్యేలు పట్టించుకోరా ?

● పార్టీ కార్యక్రమాలకు రాకుంటే లోకల్ బీ ఫామ్స్ ఉండవని క్లారిటీ ● మేం చెబితే ఇస్తారనుకునే వాళ్ళ ఆటలు సాగవన్న మధుసూదన్ రెడ్డి ● ఎమ్మెల్యేలు యెన్నం, అనిరుధ్‌రెడ్డిని ఉద్దేశించే అలా మాట్లాడారా ? ● మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి హాట్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి : అక్కడి హస్తం పార్టీలో ఐక్యత మేడిపండు చందమేనా? నాయకులు పైకి కౌగిలించుకుంటున్నట్టు కనిపిస్తున్నా కడుపులో కత్తులు పెట్టుకుని తిరుగుతున్నారా? జిల్లాలో ఉన్నదే ముగ్గురు ఎమ్మెల్యేలు. వాళ్ళలో ఇద్దరు ఒక వర్గం, ఒకాయన మరో వర్గంగా రాజకీయం చేస్తున్నారా? జిల్లా అధ్యక్షుడు తాజాగా ఇచ్చిన సీరియస్ వార్నింగ్ ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకేనా? ఎవరా ముగ్గురు? ఏంటా మేడిపండు కథ? మహబూబ్ నగర్ జిల్లా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. తాజాగా పార్టీ చేపట్టిన ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు జిల్లా కాంగ్రెస్లో చర్చనీయాంశం అవుతున్నాయి. పార్టీ కార్యక్రమాలకు ఎవరైనా డుమ్మా కొడితే పీసీసీకి రిపోర్ట్ చేస్తానని కాంగ్రెస్ తరపున లోకల్ బాడీస్ ఎన్నికల్లో పోటీ చేయదలచుకున్న వారు కార్యక్రమాలకు రాకుంటే బీ ఫామ్ ఇచ్చేది లేదని క్లారిటీగా చెప్పేశారాయన. అంతవరకు ఓకే అనుకున్నా%ూ% ఎక్కడో కూర్చుని మేం చెబితే బీ ఫామ్స్ ఇస్తారని ఎవరైతే పగటి కలలు కంటున్నారో వారి ఆటలు సాగనివ్వమనడం మాత్రం కాక రేపుతోంది. ఆ పగటి కలలు కంటున్నది ఎవరన్న పాయింట్ చుట్టూ రకరకాల విశ్లేషణలు నడుస్తున్నాయి. జిల్లా పరిధిలో మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రస్తుతం దేవరకద్ర ఎమ్మెల్యేగా ఆయనే ఉన్నారు. ఇక మహబూబ్ నగర్ ఎమ్మెల్యేగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల నుంచి అనిరుధ్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో మధుసూద్రనెడ్డి మాటలు బీ ఫామ్స్ ఇచ్చే అధికారం ఉన్న ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను ఉద్దేశించేనా అన్న సందేహాలు వస్తున్నాయట చాలామందికి. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ మూడు నియోజకవర్గాల నేతలు, ఆశావహులతో కళకళలాడిన జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అధికారం వచ్చాక సందడి తగ్గినట్లు హస్తం శ్రేణులు మాట్లాడుకుంటున్నాయి. పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలకు మహబూబ్ నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలతో పాటు ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా డుమ్మా కొడుతోందని, ఆ విషయంలో డీసీసీ అధ్యక్షుడు అసహనంగా ఉన్నట్టు కాంగ్రెస్ వర్గాలే చెప్పుకుంటున్నాయి. మొన్నటి ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమానికి సమాచారం ఇచ్చినా జిల్లాలోని ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు, ఆయా మండలాల నాయకులు కూడా హాజరవకపోవడంతో.. డీప్గా హర్ట్ అయి మేటర్ని సీరియస్గా తీసుకున్నారట మధుసూదన్ రెడ్డి. అందుకే వేదిక మీది నుంచి పార్టీ కార్యక్రమాలను లైట్ తీసుకుంటే ఉపేక్షించేది లేదంటూ హాట్ కామెంట్స్ చేసి ఉంటారని విశ్లేషిస్తున్నారు పొలిటికల్ పండిట్స్. ఈ వ్యాఖ్యలు సూటిగా మహబూబ్ నగర్ , జడ్చర్ల ఎమ్మెల్యేలతో పాటు వారి అనుచరగణాన్ని ఉద్దేశించినవేనన్న అభిప్రాయం బలంగా ఉంది. మరోవైపు రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన పాలమూరులో పార్టీ కార్యక్రమాలను , సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకుపోవడంతో పాటు విపక్షాల విమర్శలను ఘాటుగా తిప్పికొట్టాల్సిన ఎమ్మెల్యేలు ఆ సంగతి మర్చిపోయి వర్గపోరుకు తెరలేపడంపై పార్టీ కేడర్లో కూడా అసహనం పెరుగుతున్నట్టు తెలుస్తోంది. విపక్షానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు ముగ్గురూ కలిసి నడుస్తుంటే%ూ%. అధికార పార్టీలోని వాళ్ళు మాత్రం ఎవరి దారి వారిది అన్నట్టు వ్యవహరించడం పార్టీ మనుగడకు మంచిది కాదని కార్యకర్తలే అంటున్నారు. యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్రెడ్డి ఒకటై వారి పనులు వారు చేసుకుంటున్నారని, దేవరకద్ర ఎమ్మెల్యే అయిన జిల్లా అధ్యక్షుడు నిర్వహించే పార్టీ ప్రోగ్రామ్స్ను వాళ్లు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆయన అలా బరస్ట్ అయి ఉంటారని అంచనా వేస్తున్నారు. మొత్తం మీద పాలమూరు కాంగ్రెస్ రచ్చ వీధికెక్కింది. సీఎం సొంత జిల్లాలో పార్టీ పెద్దలు వెంటనే జోక్యం చేసుకుని వెంటనే సెట్ చేయకుంటే డ్యామేజ్ ఎక్కువ అవుతుందని అంటున్నారు రాజకీయ పండితులు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో

కేఏ పాల్!



హైదరాబాద్ ః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజాశాంతి పార్టీ నుంచి ముస్లిం అభ్యర్థికి టికెట్ ఇస్తానని, లేదంటేతానే పోటీ చేస్తానని పార్టీ చీఫ్ కేఏ పాల్ స్పష్టం చేశారు. ప్రజాశాంతి పార్టీకి ఓటేస్తే 100 రోజుల్లో లక్ష ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటేయవద్దని ప్రజలను కోరారు. తెలంగాణ మంత్రులు ఒకరిపై ఒకరు హైకమాండ్కు ఫిర్యాదు చేసుకుంటున్నారని, మంత్రి పొంగులేటిపై మంత్రి కొండా సురేఖ సీఎంకు ఫిర్యాదు చేశారని విమర్శించారు.

# ఐపిఎస్ అధికారులపై వేధింపులు

దేశంలో ఉన్నత స్థాయి దళిత అధికారులైన చీఫ్ జస్టిస్‌పై దాడులను తీవ్రంగా ఖండించిన ఎంపీ మల్లు రవి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సుప్రీం సీజే గవాయ్పై బూట్ విసరడం హర్యానా దళిత ఐపిఎస్ ఆత్మహత్మ దేనికి నిదర్శనం అని ఎంపీ మల్లు రవి ప్రశ్నిం చారు దళితులు జీవించే హక్కును కాలరాస్తున్నారు బీజేపి విధానాలతో దేశంలో పెరుగుతున్న కుల వివక్ష విబేధాలు బీజేపి కులవివక్ష రాజకీయాలపై ఆర్ఎస్ఎస్ చీఫ్ ఎందుకు మాట్లాడరు ప్రపంచ దేశాల ముందు భారత్ పరువు పోతుంది దళితుల ఆత్మహత్మలు పరిష్కారం కాదు ఆత్మగౌరవం కోసం తిరగబడండి బీజేపికి కేంద్రంలో అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదు నాగర్ కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి నాగర్ కర్నూల్.వెలుగు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి అనుసరిస్తున్న విధానాలతో దేశంలో కుల వివక్ష పెరిగిపోతోందని నాగర్ కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి ఆందోళన వ్యక్తం చేశారు.నోటితో ఆదర్శాలు వల్లించే బీజేపి నాయకులు చేతల్లో దళితులు,నిమ్న వర్గాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని.బలవంతపు చావులకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు.దళితుల జీవించే హక్కు కాలరాస్తున్న బీజేపికి కేంద్రంలో అధికారంలో కొనసాగే నైతిక హక్కు కోల్పోయారన్న ఆయన హిందువులందరు ఒక్కటే అని చెప్పే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ బాగవత్ దేశంలో జరుగుతున్న సంఘటనలపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్పై ఓపెన్ కోర్టులో బూటు విసిరిన ఘటనపై ప్రధాని మోదీ స్పందించిన తీరు దేశంలోని దళితులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్న ఎంపీ పార్లమెంట్లో తాము దిష్టిబొమ్మల్లా చేతులకు కట్టుకుని కూర్చోలేమని స్పష్టం చేశారు.రాజ్యాంగ వేదికలపై దళితులపై జరుగుతున్న దాడులను నిలదీస్తునే ఉంటామన్నారు.ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్లో కల్వకుర్తి,అచ్చంపేట ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి,డా.వంశీకృష్ణ,డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్దన్ రెడ్డి,కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్తో కలిసి ప్రెస్మీట్ నిర్వహించారు. దేశంలో కుల వివక్షను పెంచిపోషిస్తున్న బీజేపి విధానాల కారణంగా హర్యానాలో దళిత ఐపిఎస్ సూసైడ్ చేసుకున్నారని ఆరోపించారు.తనపై అధికారుల వేధింపులను మూడు పేజీల మరణ వాంగ్మూలంలో ప్రస్తావించిన హర్యానాలోని బీజేపి ప్రభుత్వం,ఐపిఎస్ల వ్యవహారాలను పర్యవేక్షించే కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఆత్మహత్యకు పాల్పడిన ఐపిఎస్ అధికారి భార్య ఐఏఎస్ అధికారిణి అయినప్పటికి తన భర్త చావుకు కారణమైన దోషులకు శిక్షలు పడేలాచూడాలని అర్థించే దుస్థితి నెలకొందన్నారు. తన ప్రతిభతో సుప్రీం చీఫ్ జస్టిస్ వరకు ఎదిగిన జస్టిస్ గవాయ్పై కోర్టులో బూటు విసిరిన ఘటనతో ప్రపంచ దేశాల ముందు భారత్ తలదించుకోవాల్సిన దుస్థితి కల్పించారని అన్నారు.ఈ ఘటనలపై ప్రధాని మోదీ ఎందుకు స్పందించలేదని నిలదీశారు.తనను తాను చాయ్వాలాగా,బీసీల బిడ్డగా చెప్పుకునే ప్రధాని మోదీ ఈ ఘటనలను బహిరంగంగా ఖండించి ఎందుకు మద్దతుగా నిలవలేదని ప్రశ్నించారు.దళితులు ఐఏఎస్లు,ఐపిఎస్లు,జడ్జీలుగా ఎదిగితే బీజెపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు.ప్రజాస్వామ్య దేశంలో దళిత ఐఏఎస్,ఐపిఎస్,జడ్జీలకే రక్షణ లేకపోతే సామాన్య దళితుల పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు.జస్టిస్ గవాయ్పై జరిగిన దాడిపై కె.ఎ. పాల్ కేసు వేసే వరకు కేంద్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదని విమర్శించారు.దళితులు జీవించే హక్కును కాలరాస్తున్న బీజేపి ప్రభుత్వాన్నీ ప్రజలు గద్దె దించుతారని హెచ్చరించారు.ఆత్మహత్మలు కాదు తిరగబడండి... ఉన్నత చదువులతో ఎదుగుతున్న దళితులు అవమానాలు,వివక్షకు గురై ఆత్మనూన్యతతో ఆత్మహత్మలకు పాల్పడటం పరిష్కారం కాదన్న మల్లు రవి తిరగబడాలని పిలుపునిచ్చారు.దళితులకు చావాల్సిన పరిస్థితులే ఎదురైతే దీనికి కారణమైన వారిని చంపిన తర్వాతే తమ చావు గురించి ఆలోచించాలన్నారు. రాజ్యసభలో మాట్లాడిన హెూం మంత్రి అమిత్ షా పదే పదే అంబేద్కర్ పేరు తలిస్తే ఏమోస్తుందని వెటకారం చేస్తు దేవుడిని తలుచుకుంటే పుణ్యమొస్తుందని అనడం దుర్మార్గమన్నారు.అయోధ్యలో రాముడి గుడి కట్టించిన బీజేపి రాముడి ఆదర్శాలను భూస్థాపితం చేసిందన్నారు.దేశంలో దళితులు,నిమ్న వర్గాలను తుడిచేయడం రామ రాజ్యమా అని ప్రశ్నించారు.మర్యాద పురుషోత్తముడైన రాముడి పేరుతో రాజకీయాలు చేసే బీజేపికి ఆయన పేరు ఎత్తే యోగ్యత లేదన్నారు.దళితుల హక్కుల రక్షణకై సంస్థ ఏర్పాటు...,దళితుల హక్కులు, భవిష్యత్, రక్షణ తదితర అంశాలపై త్వరలో ఒక సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు మల్లు రవి ప్రకటించారు.జాతీయ ఎస్సీ కమీషన్లో దాఖలైన కేసుల సంఖ్య పెరిగిందని వాటిని మూసేయాలని కేంద్రం ఆదేశించడం దిగజారుడుతనానికి పరాకాష్టగా అభివర్ణించారు.సుప్రీం కోర్టు,హైకోర్టులలో కేసుల సంఖ్య పెరిగితే విచారణ లేకుండా వాటిని కూడా మూసేస్తారా అని ప్రశ్నించారు.మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దళితులు,నిమ్నవర్గాల జాతుల సంరక్షణకు అభయమిస్తే బీజేపి ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారో దేశమంతా గమనిస్తుందన్నారు.

## జనార్ధనానంద సరస్వతి స్వామి ట్రస్ట్

సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సికింద్రాబాద్ పద్మానగర్లోని స్కందగిరి సుబ్రమణ్య స్వామి టెంపుల్ లో శ్రీ జనార్ధన నంద సరస్వతి స్వామి ట్రస్ట్ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆదివారం నాడు రజతోత్సవ వేడుకల ముగింపు నకు ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కంచి కామకోటి పీఠం శ్రీకార్యం కి చెందిన చల్లా విశ్వనాథ శాస్త్రీ, ఛైర్మన్ సాయినాథ శర్మ, బ్రహ్మానంద శర్మ, సెక్రటరీ దర్భనం వెంకట రమణ శర్మ, ఐ ఫోకస్ కుప్పా వాసుదేవ శర్మతో పాటు భరత్ గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రవి ప్రసాద్ గౌడ్, ప్రభుగుప్తా, కేఎం కృష్ణ, మాజీ మంత్రి ఆంజనేయులు, అనిత, శారద మల్లేష్ హాజరైనారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవ ఆహ్వాం సంఘః పిలుపు మేరకు స్కందగిరి టెంపుల్కు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. చతుర్వేద పరీక్షలను నిర్వహించి సుమారు వందకు పైగా విద్యార్థులను వేద రంగంలోకి తీసుకురావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. తెలుగు విద్యార్థులు తమ విద్యాభ్యాసం పై దృష్టి సారిస్తున్నట్లే వేదాలు, ఉపనిషత్తులను నేర్పించి భవిషత్ తరాలకు వేద సంస్కృతులను మరింతగా తీసుకువెళ్లాలని ఈ విషయంలో శ్రీ జనార్ధన నంద సరస్వతి స్వామి ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియడారు.

# ఉత్సాహంగా పల్స్ పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్



ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పల్స్ పోలియో కార్యక్రమాన్ని తెలంగాణ ఆరోగ్య %డ% కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వెస్ట్ మారేడుపల్లిలో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం రాష్ట్రంలోని ఆరు జిల్లాలలో నిర్వహిస్తున్నామనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 0-5 సంవత్సరముల లోపు పిల్లలు 17,32,171 పిల్లలకు పోలియో చుక్కల మందును వేస్తున్నామని 6897 బూతులు ఏర్పాటు చేశామని తెలియజేశారు ఈ మేరకు ఆదివారము పోలియో బూత్ లలో పోలియో మందును 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు వేస్తామని 13,%డ%14 తేదీలలో ఎవరైనా పిల్లలు పోలియో బూత్ లలో తీసుకొని పిల్లలకు మా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కల మందులు వేస్తారని తెలియజేశారు. హైదరాబాద్ జిల్లాలో 15 తేదీ నాడు కూడా గృహ సందర్శన చేసి పోలియో మందు వేసుకొని పిల్లలకు వేస్తారని తెలియజేశారు. ఆరు జిల్లాలలో 259 మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేశామని,138 ట్రాన్సిట్ పాయింట్స్ ,576 రూట్ సూపర్వైజర్స్ పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 9110 మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు 6574 అంగన్వాడి కార్యకర్తలు పాల్గొంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 19,10,400 డోసుల పోలియో వ్యాక్సిన్ ను జిల్లాలకు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా మండలి సభ్యులు, మెప్మా గ్రూప్ సభ్యులు, %ంవతీజూ% గ్రూప్ సభ్యులు , నర్సింగ్ అండ్ మరియు పార మెడికల్ విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు , ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు, పల్స్ పోలియో కార్యక్రమం కొరకు ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి ఆరు జిల్లాలకు బ్యానర్లు, ఆడియో మరియు వీడియో క్లిప్స్ పంపడం జరిగిందని తెలియజేశారు. ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా పల్స్ పోలియో కార్యక్రమం గురించి ప్రచారం, అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు.. ప్రభుత్వ బాలికల పాఠశాలలో , వెస్ట్ మారేడుపల్లి లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుమారుగా 60 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలు పాల్గొన్నారు. కమిషనర్ మేడంగారూ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కల మందులు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి యొక్క తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కల మందులు వేయించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డా. వెంకటి, డీఎంహెచ్ ఓ హైదరాబాద్, డాక్టర్ సుధీర జాయింట్ డైరెక్టర్ ప్రోగ్రాం, సినీయర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ సాయిబాబా, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ శ్రీకాళ ఇంచార్జ్, డాక్టర్ ఆశ్రిత రెడ్డి, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు , డాక్టర్ విశాల్,గణాంక అధికారి పీటర్సన్, ఇతర ప్రోగ్రాం అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగానూ పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్**

రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నాడు పల్స్ పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వివిధ ప్రాంతాలలో ఈ మేరకు పల్స్ పోలియో వ్యాక్సినేషన్ వేశారు. మన రాష్ట్రంలో పోలియో చివరి కేసు 2007లో నమోదు అయింది. మన దేశంలో 2011లో చివరి కేసు నమోదు అయింది. గత 3 సంవత్సరాలుగా బంగ్లాదేశ్, పాకిస్తాన్ తదితర దేశాల్లో పోలియో కేసులు నమోదు అవుతున్నాయి ఈ నేపథ్యంలో.. ఆయా దేశాల నుంచి మనదేశానికి రాకపోకలు జరుగుతున్న జిల్లాల్లో పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా 290 జిల్లాలను ఎంపిక చేయగా, అందులో మన రాష్ట్రం నుంచి 5 జిల్లాలు (హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, హన్మకొండ) ఉన్నాయి. ఈ ఐదు జిల్లాలతోపాటు వరంగల్ జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతంలోనూ వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఈ 6 జిల్లాల పరిధిలో 0-5 సంవత్సరాల వయసు పిల్లలు 17,56,789 మంది ఉన్నట్టు అధికారులు అంచనా వేశారు. వీరందరికీ నేడు స్పెషల్ డ్రైవ్లో పోలియో వ్యాక్సిన్ వేయనున్నారు అప్పుడే పుట్టిన శిశువుల దగ్గర్నుంచి, 5 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ వ్యాక్సిన్లు వేయించాలని ఇప్పటికే ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తల్లిదండ్రులకు సూచించడంతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేస్తాం

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ తరుపున అభ్యర్థి పోటీ చేస్తున్నారని... బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్నారని పార్టీ అధ్యక్షులు వడ్లమూరి. కృష్ణ స్వరూప్ తెలిపారు. ఇప్పటికే పార్టీ తరుపున పోటీ చేయడానికి పలువురు అభ్యర్థులు పార్టీ కేంద్ర కార్యాలయం నకు దరఖాస్తు చేసికున్నారని... వాటిని పరిశీలించి బలమైన అభ్యర్థి ని సోమవారం ఖరారు చేస్తామన్నారు.. కాంగ్రెస్. బీజేపీ. బి. ఆర్. ఎస్ పార్టీ లు ప్రజలను మోసం చేసాయిన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ల్యాండ్ మాఫియా. పొలిటికల్ సినీ మాఫియా రాజ్యం ఏలుతుందని వీరిని నియంత్రణ చేసి పౌర సమాజానికి న్యాయం. రక్షణ కల్పించడం కేవలం దళిత బహుజన పార్టీ అభ్యర్థి తో నే సాధ్యం అవుతుంద న్నారు. తమ పార్టీ అభ్యర్థి కి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ ఓటర్ మహాశయులు అండదండలు అందించాలని కృష్ణ స్వరూప్ విజ్ఞప్తి చేసారు. ఈ ప్రెస్ నోట్ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాషా.. పార్టీ గ్రేటర్ మహిళా అధ్యక్షులు వరదా జ్యోతి.. జాతీయ ప్రజా స్వామిక లౌకిక కూటమి అధికార ప్రతినిధి కొల్ల. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

సోమవారం 13 అక్టోబర్ 2025

4

suryaeditpage@gmail.com

## కొన్ని జన్మల వెనక



కొన్ని జన్మల వెనక,
తొలిసారి నిన్ను చూశాక,
లయ తప్పిన గుండె
నీ ఆలయమై వెలిసింది
వెను తిరిగి చూడక
కన్నెత్తి కరుణించక
వడివడిగా వెళ్లినా
కడదాకా నీ రూపమే
ఊపిరిగా నిలిచింది
యుగాలు గడిచాక,
నీ నీడగనే నడిచాక,
ఆగి అచ్చెరువు నొందావు
ఇంకా ప్రేమిస్తున్నావా అంటూ.
దిగాలుగా చూశాను ఆ ప్రశ్న వింటూ
అదేమైనా వసంతమా, వచ్చి పోడానికి?
నక్షత్ర మండలమా,కుచించుకుపోడానికి?
ప్రేమ...
అనంత విశ్వం లా..నిలిచి ఉంటుంది
కాంతి పుంజమై నిరంతరమూ వ్యాపిస్తుంది

**డా.డి.వి.జి. శంకరరావు,**
**9440836931.**

## ఆడపిల్ల (ఆడపిల్ల ఆవేదన)



ఆడపిల్లగా పుట్టడం నేరమా..
నే చేసిన పాపమా..
చెత్తబుట్టలో నా స్థానమా..
నా బతుకే ఘోరమా..
పేదరికం నను సాకలేక వదిలేస్తే..
ఉన్నోళ్లు వంశోద్ధారకుడు కావాలని విసిరేస్తే..
మామూలోళ్ళు సమస్యలను తట్టుకోలేక (భయపడి) వడ్లగింజ తో చంపేస్తే...
ఇక ఆడజాతే కాదు, మగ జాతి పుట్టుకెక్కడిది.
అసలు మానవ జాతి మనుగడెక్కడిది..
మా (మన)అస్తిత్వం లేనిదే పురుష సమాజానికి
ఎక్కడిది సంపూర్ణత్వం..
సమానత్వం,
సమానత్వం అని అంటారెందుకమ్మా..
నువ్వు, నానమ్మ, అత్తమ్మ కూడా ఒక నాటి ఆడపిల్లలే కదమ్మా.
అమ్మా నువ్వు నాకు ఆయుష్షు పోసి,
నొప్పులు భరించి, మరో జన్మ ఎత్తి
నాకు జన్మనిచ్చావే..
మరి ఎందుకమ్మా?సమస్యలకు
భయపడి కనడం మానేస్తే,
ఈ సృష్టియే అంతమౌతుంది కదమ్మా..
ఆనాటి నుంచి నేటి వరకు ఆడవాళ్లు
రాజ్యాలేలుతున్నారు, రాకెట్లు తోలుతున్నారు.
మరో గ్రహం పైకి వెళ్లి వస్తున్నారు..
మదర్ థెరిసా,ఝాన్సీలక్ష్మి రుద్రమదేవి,
సావిత్రిభాయి వీళ్లంతా ఆడవాళ్లు కాదా..
ఆడపిల్ల ఇంటికి దీపం లక్ష్మి రూపం,
త్యాగానికి ప్రతిరూపం.
ఆడపిల్లంటే అమ్మోరింటి తులసి కొమ్మ..
ఆనందాలకు ఆప్యాయతలకు పూరెమ్మ..
ఈ జన్మలో దేవుడిచ్చిన
మరో అమ్మ అంటారు కదా.
ఆడపిల్ల లేనిదే
ప్రగతి రథ చక్రాలెట్లా కదులుతాయి.
ఆడపిల్లని బతక నిద్దాం,
చదవనిద్దాం, ఎదగనిద్దాం.
అమ్మతనాన్ని కాపాడుకుందాం...

**– రజియా బేగమ్,**
**94400 17886**

## "కోరిక"

అలసిసొలసిన వేళ
ఒక్కోసారి అనిపిస్తుంది....
కాలం వెనక్కొస్తే బాగుండునని,
గడచిన అనుభూతులను
తిరిగి పొందడానికి.
శిశువునైతే బాగుండుననుకుంటుంటా
అమ్మ ఒడిలో మళ్లీ ఆడుకోడానికి.
బాలుడనై స్కూలుకెళ్లాలనుకుంటున్నా,
చిన్ననాటి స్నేహితులతో
సంతోషంగా గడపడానికి.
కాలేజీకి వెళ్లే
విద్యార్థినైతే ఎంతబావుంటుందో!
నా స్థాయి తెలుసుకోడానికి.
అనుకుంటున్నాను నాటి
నూతనోద్యోగిగా మారాలని,
తొలి జీతం తీసుకున్న ఆనందక్షణాలు
తిరిగి పొందడానికి.
నాటి...వరుడ్నైతే బాగుంటుంది
యవ్వనానుభూతులను తిరిగి
ఆస్వాదించడానికి.
నా బిడ్డ ఇంకా చిన్నవాడిగా ఉంటే
ఎంత బాగుండునో!
ఇంకా ఎక్కువ కాలం వాడితో గడపొచ్చుగా!
మరణానికి నే భయపడను,
కవిగా నే చిరకాలం బతికేవుంటానుగా!
కానీ...
మరింతకాలం బతకాలనిపిస్తోంది,
సమాజానికి ఇంకా ఏమివ్వగలనో
తెలుసుకోడానికి.
మిత్రులారా!
ప్రవహించే నదిలో నీళ్లు వెనక్కిరానట్లే
గడచిన కాలమూ తిరిగిరాదని గుర్తెరిగి,
ప్రతి క్షణాన్నీ మధురానుభూతులను
మిగిల్చేదిగా మలచుకుందామా మరి!

**వేమూరి శ్రీనివాస్**
**9912128967**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# శ్రీకృష్ణుడి కాళీయ మర్దనం

## శ్రీ మహాభాగవత కథ-56





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

ఒకరోజున బలరాముడు లేకుండా, మిగతా గోపకుమారులంతా తన వెంట రాగా కృష్ణుడు ఆవులను తోలుకుని అడవిలోకి వెళ్లాడు. ఎండకు దప్పిక వుతుంటే ఆవులకు పెట్టి గోపకులు కూడా యమునానది మడుగులో నీరు తాగారు. ఆ నీటిలో విషం వున్నందున తాగిన వారంతా ప్రాణాలు కోల్పోయారు. కృష్ణుడు వారందరినీ బతికించాడు. నీరు విషం కావడానికి కారణం కాళీయుడనే సర్పం.

యమునానదిలో ఒక గొప్ప మడుగు వున్నది. అందులో కాళీయుడనే పాము చేరి తన విషాగ్ని జ్వాలల ద్వారా నీటిని విషపూరితం చేశాడు. ఆ మడుగును నిర్మ లమైన జలాలు గలదానిగా మారుద్దామని కృష్ణుడు సంకల్పించుకున్నాడు. ఆ మడుగు ఒడ్డున వున్న కడిమి చెట్టు మీదికి ఎక్కాడు కృష్ణుడు. చెట్టుమీది నుండి మడుగులోకి కృష్ణుడు దూకగానే మడుగు నుండి పెద్ద ధ్వని వచ్చింది. నీరు పైకి పొంగింది. కుత-కుతమంటూ నీటి బుడగలు బయల్దేరాయి. కాళీయ సర్పానికి రోషం కలిగేట్లు తన చేతులతో నీటిని అల్లకల్లోలం చేయసాగాడు. ఇలా చేయడం వల్ల కాళీయుడి హృదయంలో జ్వాలలు పుట్టాయి. తన విషంతో బాలుడైన కృష్ణుడిని భస్మం చేద్దామనుకున్నాడు. తక్షణమే చెలరేగిపోయాడు. గోపాలకృష్ణుడిని కాటువేశాడు. అతడి దేహాన్ని చుట్టేశాడు.

పాము దేహంతో చుట్టుకోబడిన వాడైన కృష్ణుడు కలవరపడ్డవాడిగా కనిపించడంతో గోపబాలకులు కంగారు పడ్డారు. ఆవులు, దూడలు కూతా మేతమేయ డం ఆపాయి. ఇది తెలిసన వ్రేపల్లె వాసులంతా చిన్నా-పెద్దా తేడా లేకుండా అక్కడికి కదలి వచ్చారు. ఇదంతా చూసి, కృష్ణుడిని గురించి తెలిసిన బల రాముడు, తనలో నవ్వుకున్నా, వచ్చేవారిని ఆపలేదు. యశోద, నందుడు కూడా అక్కడికి వచ్చారు. అంతా యమునానది గట్టుకు చేరారు. కృష్ణుడిని ఆ పరిస్థితిలో చూసి వారికి అధికమైన దుఃఖం కలిగింది. కృష్ణుడితో మనం కూడా మడుగులో పడి చనిపోదాం అనుకున్నారు. పడబోతున్న సమయంలో శ్రీకృష్ణుడి అంశ అయిన బలరాముడు వారిని నివారించి కాసేపు ఓపికపట్టి కృష్ణుడి చర్యలను చూడమని చెప్పాడు. తనను ఉద్దేశించి ఏడుస్తున్న వారిని చూసి న శ్రీకృష్ణుడు సామాన్య మానవుడిలాగా ఒక్క ముహూర్త కాలం వినోదంగా గడిపాడు.

ఆ తరువాత కృష్ణుడు తన దేహాన్ని పెంచాడు. దాంతో కాళీయుడి పటుత్వం తగ్గింది. ముక్కుల నుండి రక్తం కారడం మొదలైంది. శ్రీకృష్ణుడిని వదిలి నిస్సహాయంగా దూరంగా వెళ్లి నిలబడ్డాడు. అప్పుడు కృష్ణుడు కాళీయుడి పడగలమీద చరచి, దౌడలను పట్టి, ఆ విషసర్పాన్ని గిరగిరా తిప్పి విసిరివేశాడు. దాని గర్వం పూర్తిగా నశించి పోయింది. అంతటితో ఆగకుండా ఆ సర్పం పడగ మీద, ఒక నాట్యమండపంలో చేసినట్లు, శ్రీకృష్ణుడు ఒక ప్రఖ్యాత నర్తకుడిలాగా నాట్యం చేయసాగాడు. ఆడుతూ, పాడుతూ లయ తప్పకుండా నాట్యం చేశాడు. అలా నాట్యం చేస్తున్న బాలకృష్ణుడి మీద సిద్ధులు, చారణులు, గంధర్వులు,దేవతలు, మునులు, వారి భార్యలు పూలవానలు కురిపించారు. కాళీయుడు దేహం తేలిపోతుంటే, రక్తమాంసాలను కక్కడం మొదలు పెట్టాడు. కన్నుల నుండి విషం వస్తుంటే, నీరసంతో దిక్కులు చూస్తూ, ప్రాణాలు గొంతు లోకి వచ్చాయి కాళీయుడికి. ఆ బాలుడు శ్రీమన్నారాయణుడు కాని, పసివాడు కాదని నిశ్చయించుకుని, 'స్వామీ! నన్ను రక్షించు' అని వేడుకున్నాడు.

అప్పుడతడి భార్యలు భర్తకు కలిగిన బాధను చూసి సహించ లేక తల్లడిల్లి పోయారు. భక్తితో సకల కళ్యాణగుణ పరిపూర్ణుడైన గోపాలకృష్ణమూర్తిని దర్శించి, ఆయనకు సాష్టాంగ నమస్కారం చేసి, భర్తను కాపాడమని వేడుకున్నారు. దుష్టుడైన తమ భర్తను శిక్షించాడని, అలా దండించడం అనుగ్రహమే కాని నిగ్రహించడం కాదని, ఈ దండనం వల్ల తమకు విషాన్ని కలవారనే చెడ్డపేరు తొలగిపోయిందని అన్నారు. సర్పరాజు పడగల మీద నాట్యం చేయడం తమ అదృష్టమని కూడా అన్నారు. అలా చేయడం అంటే అతడు పూర్వ జన్మలో ఎంతో తపస్సు చేసి ఉండవచ్చని అన్నారు. ఇలా ఎన్నో విధాలుగా శ్రీకృష్ణుడిని స్తోత్రం చేశారు ఆయన భార్యలు.

తమ భర్త కాళీయుడు మూరు డు, క్రూరుడు, చెడ్డ నడవడి కలవాడు కాబట్టి అతడు అమాయకుడని, మంచివాడని తాము చెప్పమని, కాకపోతే ఆయన చేతుల్లో భర్త మరణిస్తే తమ ఐదవ తనం పోతుందని, వైధవ్యం వస్తుందని, అందుకే తమకు పతి బిక్ష పెట్టమని, కాపాడమని వేడుకున్నారు కాళీయుడి భార్యలు. అలా చేస్తే తమకు మళ్లీ కల్యాణం జరిగినట్లవుతుందని అన్నారు.

ఇలా ప్రార్థిస్తున్న కాళీయుడి భార్యలైన నాగకాంతలను కరునిమ్నాడు శ్రీకృష్ణుడు. పడగల మీద నాట్యం చేయడం మాని బయటకు వచ్చాడు. అప్పుడు కాళీయుడు తన పడగలను స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు. శ్రీకృష్ణుడికి చేతులు జోడించి మొక్కాడు. తన విషయంలో కృష్ణుడు చేసింది మంచి పనే అని అన్నాడు. అన్నీ తెలిసిన సర్వజ్ఞుడైన ఆయన తనను క్షమించినా, శిక్షించినా దానికి తాను బద్ధుడనై వుంటానన్నాడు. జవాబుగా శ్రీకృష్ణుడు, ఆ మడుగులో నీటిని గోవులు, మనుష్యులు తాగుతారు కాబట్టి, కాళీయుడు అక్కడ వుండవద్దనీ, తక్షణమే భార్యాబిడ్డలతో సహా, పరిజనాలను వెంటబెట్టుకుని సముద్రానికి పోయి అక్కడ నివసించమని ఆజ్ఞాపించాడు. కాళీయుడు గరుత్మంతుడి వల్ల కలిగిన భయంతో రమణక ద్వీపాన్ని వదిలి యమునానది మడుగులో వుంటున్నాడని, ఇక అతడికి భయం లేదని, తన పాదాల గుర్తులు ఆయన పడగల మీద చూస్తే గరుత్మంతుడు ఆయన్నేమీ అనడని చెప్పాడు. అలా చెప్పేసరికి, కాళీయుడు రమణక ద్వీపానికి వెళ్లడానికి సమ్మతించి, ప్రయాణమై వెళ్లిపోయాడు. యశోద, నందులు, బలరాముడు కృష్ణుడిని చూసి ఆలింగనం చేసుకున్నారు. ఆవులు, లేగదూడలు గంతులు వేశాయి. గోపబాలకులు సంతోషించారు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# "అనంతసాగర అక్షర కెరటాలు" బడి పిల్లల కథలు




బాల సాహిత్య కవులు పిల్లల కోసం కథలు రాస్తున్నారు. ఇవి కథలు మాత్రమే కాదు, విజ్ఞానాన్ని, నీతిని, సంస్కృతిని నేర్పే సాధనాలు. ఈ కథలు సాధారణంగా సరళమైన భాషలో, చిన్న వాక్యాలతో ఉంటాయి. కథలోని పాత్రలు జంతువులు, పక్షులు, దేవతలు, రాకుమారులు, రాకుమార్తెలు లేదా పిల్లల వంటివి ఉంటాయి.పిల్లల కథల్లో ఊహాశక్తికి, సృజనాత్మకతకు పెద్ద పీట వేస్తారు. విభిన్న ప్రపంచాలను, అద్భుతమైన సంఘటనలను పరిచయం చేస్తూ పిల్లల మనసులో ఉత్సుకతను పెంచుతాయి. అంతేకాక, కథల ద్వారా స్నేహం, ధైర్యం, నిజాయితీ, దయ వంటి మంచి విలువలను పిల్లలకు సులభంగా నేర్పించవచ్చు.

ఈ కథలు పిల్లలకు ఆనందాన్ని ఇవ్వడమే కాకుండా, వారిలో చదివే అలవాటును పెంపొందించడానికి సహాయపడతాయి. ఇది వారి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుంది. నేటి బాల సాహిత్య కవులు పిల్లల మనస్తత్వాలకు అనుగుణంగా, ఆధునిక సమాజానికి తగ్గట్టుగా సరికొత్త కథలను సృష్టించి, వారిని విద్యావంతులను చేస్తున్నారు.సరస్వతి మాత వెలిసినటువంటి అనంతసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరూ రాసినటువంటి కథల సమాహారమే అనంతసాగర్ కెరటాలు ఈ కథల సంపుటికి హిందీ ఉపాధ్యాయులు బైతి దుర్గయ్య సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు చిన్నారులు 25 కథలు చాలా చక్కటి నీతితో సమకాలిన సమాజానికి ఉపయోగపడే విధంగా రాయడం నిజంగా అభినందనీయం

"బుద్ధి బలం" కథలో ఆరవ తరగతి చదువుతున్న విశ్వతేజ మంచి సందేశాన్ని అందించాడు.ఎవరో ఏదో చెప్పారని ఆ మాటలు నమ్మి ఎంత కండ బలం ఉన్న బుద్ధి బలం లేకుండా మనల్ని మనం నిరూపించుకోవడానికి తొందరపాటు నిర్ణయాలు ఎంత మాత్రం పనికిరావని, అందుకే మూడో వ్యక్తి చెప్పిన మాటలు నమ్మి ప్రాణ స్నేహితులు విడిపోకూడదననే నీతిని ఏనుగు మృగరాజులకు చెప్పడం చాలా బాగుంది చిన్నారి విశ్వతేజకు ఆశీస్సులు.

మనకు తినడానికి తిండిని అందించేది రైతన్న. రైతు లేకపోతే దేశమే లేదు. ఎక్కువ కష్టపడేది రైతన్న ."రైతే రాజు" అనే మంచి సందేశాన్ని అవినాష్. ఏడవ తరగతి విద్యార్థి "రైతే రాజు "కథలో సంక్షిప్తంగా వివరించిన తీరు చాలా బాగుంది. తాగడం ద్వారా సంసారం అంతా గుల్ల అయిపోతుంది. అన్ని కష్టాలకు మూలం మద్యపానం .తన తండ్రి తాగి ఇంటికి వస్తే నేను ఇంట్లో నుండి వెళ్లిపోతానని కుమార్తె రమ కోపంగా తండ్రితో చెప్పడంతో రామయ్య,భయపడి పోయి తన కుమార్తె కోసం తాగకూడదని నిశ్చయించుకోవడం, కుమార్తెకిచ్చిన మాట ప్రకారం అతడిలో శాశ్వతమైన మార్పు రావడం." మార్పు కోసం "అనే కథలో రవి శ్రేయని ఆరవ తరగతి చిన్నారి చక్కగా కథను నడిచిన తీరు ఆద్యంతం పాఠకులను ఆకట్టుకుంటుంది. చెప్పుడు మాటలు విని మోసపోవద్దు అనే చక్కటి సందేశాన్ని హిమబిందు "చెప్పుడు మాటలు" కథలో చక్కగా వివరించింది.

మనం గొప్ప వాళ్ళం కావాలన్న చెడ్డవాళ్లం కావాలన్న మన ప్రవర్తన మీదనే ఆధారపడి ఉంటుంది. అందుకే మనం సత్ప్రవర్తనతో మసలుకోవాలి అనే నీతి విషయాన్ని నితీష తొమ్మిదవ తరగతి చిన్నారి "ప్రవర్తన" కథలో వివరించింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనంతసాగర అక్షర కెరటాలు కథల సంపుటిలో ప్రతి ఒక్క కథ వాస్తవిక జీవితానికి దగ్గరగా ఉన్నట్టే అనిపిస్తుంది ఎంతో అనుభవంతో ఉన్నటువంటి కథకులుగా చిన్నారి విద్యార్థులు కథలు రాయడం గొప్ప విషయం వారిని తీర్చిదిద్దుతున్న భాష ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు ఈ పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 64. పుస్తకం ధర 80 రూపాయలు. పుస్తకం ముఖచిత్రం అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇలాంటి కథల సంపుటాలు మరెన్నో అనంతసాగర్ విద్యార్థుల కలం నుండి జాలువారాలని కోరుకుంటు విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం

**పుస్తక ప్రతులకు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతసాగర్ , చరవాణి: 9959007914**

**పుస్తక సమీక్షకులు : యాడవరం చంద్రకాంత్ గౌడ్ , 9441762105**

# జాను ఈ కాలానికి తగ్గ ఆడపిల్ల

**(జాను అనే నేను, నా స్నేహితురాళ్ళు పుస్తక సమీక్ష)**

'తానా-మంచి పుస్తకం' బాలల నవలల పోటీ-2025 లో ఎంపికైన ఐదు ఉత్తమ నవలలలో 'పేట యుగంధర్' రాసిన "జాను అనే నేను.. నా స్నేహితురాళ్ళు" స్థానం సంపాదించింది. (ఈ నవలిక 88 పేజీలు. వెల 60 రూపాయలు. ప్రతులకు 9490746614) ఈ నవలికను రచయిత పాఠకుడి చేత మొదటి పేజీ నుండి చివరి పేజీ వరకూ హుషారుగా చదివిస్తాడు. ఇందులో సందర్భోచితంగా చెప్పిన సుద్దులు, ఇప్పటి తరం వారి జీవితంలో ఆచరణలో పెట్టవలసినవి. బాలల సాహిత్యమే అరుదైన రోజుల్లో కథనానికి పఠనీయత పెంచేందుకు, జానును ఒక బాల డిటెక్టివ్ గా మలచిన తీరు హృద్యంగా ఉంది. ఆ విధంగా దీనికి ఒక విలక్షణత ఏర్పడింది. పేట యుగంధర్ కంప్యూటర్ అప్లికేషన్స్ లో మాస్టర్స్ చేసి కంప్యూటర్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. వారు ఇప్పటికే సుమారు 100కు పైగా కథలు రచించారు. సామాజిక, హాస్య, క్రైమ్ ఇలా వారు అన్ని రకాల కథలు రాస్తున్నప్పటికీ బాలసాహిత్యం పట్ల ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ రచనలు చేస్తున్నందువల్ల, వీరి రచనలలో అధిక భాగం బాలల కథలే కావం విశేషం. నవలలోని కథ గురించి మూడు ముక్కల్లో చెప్పుకోవాలంటే, పదవ తరగతికి వచ్చిన జానుకి అందరి విద్యార్థులు లాగానే ఎన్నో కలలు. అన్నయ్య కిషోర్ కంటే బాగా చదివినా, ఇంటి పనుల్లో సహాయం చేసినా, ఏనాడూ జానుని నాన్నమ్మ మెచ్చుకోలేదు. వారి ఊరి తోటలో ఏదో అనుమానాస్పద పనులు జరుగుతున్నట్టు గమనించిన జాను, ఆమె స్నేహితురాళ్ళు అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలని ప్రయత్నిస్తారు. ఆ క్రమంలో, ఆ బృందం సాహసించి తలపెట్టిన పని పూర్తయిందో లేదో నవల చివరకు మనకు తెలుస్తుంది.

సాధారణంగా ఇంట్లో పెద్దవాళ్లు ఆడపిల్లను మగ పిల్లవాడి కంటే తక్కువగా చూస్తారు. అన్ని విషయాలలోనూ వారికి ద్వితీయ ప్రాధాన్యతను ఇస్తారు. ఇది పరోక్షంగా వారిలో ఆత్మ న్యూనత పెరగడానికి దోహదపడుతూ ఉంటుంది. చదువు విషయంలో గానీ, పౌష్టిక ఆహారమివ్వడంలో గానీ, ఇంటా బయట నడుచుకునే తీరు, ధరించే దుస్తులు, మాట్లాడే పద్ధతిపై అనేక రకాలుగా ఆంక్షలు విధిస్తారు. అలాకాకుండా, తల్లిదండ్రులు ఆధునిక భావాలతో ఆడ, మగ పిల్లలను సమానంగా చూస్తూ పెంపకం సాగిస్తే తప్పకుండా ఈ తరం ఆడపిల్లలు, మగ పిల్లల కంటే అన్ని రంగాలలోనూ ముందంజ వేస్తారు. అందుకోసం చేయాల్సింది, వాళ్ళ చుట్టూ అందుకు అనువైన వాతావరణం కల్పించడం, కుటుంబ సభ్యులు బంధు మిత్ర వర్గం వాళ్ళ తెలివితేటలను గౌరవిస్తూ, వాళ్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపు చేయడమే. ఇందుకు విరుద్ధమైన వాతావరణం లో పెరిగిన పిల్లలు, ఆడైనా మగైనా సాటి వారిలో తమను తాము పోల్చుకుని కించపడి వెనుకంజ వేస్తుంటారు. రచయిత కథనాన్ని ఎంచుకున్న మార్గంలో మనకు ప్రస్ఫుటంగా ఆ తారతమ్యాలు కనిపించి పరోక్షంగా మనల్ని ఎడ్యుకేట్ చేస్తారు.

జాను వాళ్ళ నానమ్మ జాను పై ఇలాంటి ఆంక్షలు, పరీక్షలు, పరిమితులు పెట్టడానికి ప్రయత్నించినా, తల్లిదండ్రుల పరోక్ష సహకారంతో ఆ విషయాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకుండానే చదువు, తత్సంబంధ విషయాలలో తన ప్రతిభను మసకబారి పోనివ్వకుండా కాపాడుకుంటుంది జాను. నాన్నమ్మ, జాను ఇద్దరూ టామ్ అండ్ జెర్రీ తో తమను పోల్చుకొని ఒకరినొకరు ఆటపట్టించుకుంటూ,ఉడుక్కుంటూ సాగడం పాఠకులకు వినోదాన్ని కలిగిస్తుంది. ఇది ఇలా ఉంటే, జాను వాళ్ళ ఊరి పరిసర గ్రామాల్లో బాల్యవివాహాలు, బాలల అపహరణ వంటి వార్తలు జాను చెవిన పడుతాయి. చక్కగా చదివి, పదవ తరగతిలో మంచి మార్కులతో పాసైన శ్రావణికి ఆమె తల్లిదండ్రులు బాల్యవివాహం చేయబోతున్నారని మిత్ర బృందం ద్వారా తెలుసుకుంటుంది జాను. స్నేహితుల సహాయంతో, తనకున్న ఇంటర్నెట్ మొబైల్ పరిజ్ఞానంతో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫిర్యాదు చేసి, ఆ బాల్యవివాహన్ని ఆపు చేయించి, మొదటి విజయం సాధిస్తుంది జాను.

ఇటీవలి కాలంలో వ్యవసాయం లాభసాటిగా లేదని, పండ్ల తోటలపై నష్టాలు వస్తున్నాయని రైతులు భావిస్తుండగా,పట్టణాల్లో ఉండే అధిక ఆదాయ వర్గాల వాళ్ళు పల్లెల్లోని భూముల్ని,తోటలని కొనుగోలు చేస్తూ,భూమిపై పెట్టుబడి వల్ల ఎన్నటికీ నష్టం రాదని భావించి కొనుగోలు చేస్తుండడం, వాటి పనులు, కాపలా నిమిత్తం పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన యువకుల్ని కాపలాకు సంరక్షకులుగా ఉంచుకోవడం పరిపాటయింది. అలా జాను స్నేహితురాళ్ళు స్కూలుకు వెళ్లే మార్గంలో ఉన్న ఆ తోట, అక్కడ జరగబోయే సంఘటనలు కథాగమనానికి కేంద్ర బిందువు అవుతుంది. కొత్తగా వచ్చిన పిఇటి టీచర్ ఆ స్కూల్లో మగ పిల్లలు మాత్రమే ఆటస్థలానికి వెళ్తారని, ఆ సమయంలో ఆడపిల్లలు కుట్లు, అల్లికలు నేర్చుకుంటారని తెలిసి ఆ పద్ధతిలో మార్పు తెస్తుంది. జాతర హడావిడిలో తప్పిపోయిన అమృత కోసం వెతుకులాట మొదలవడం, కానిస్టేబుల్ కనకరాజు తోటలోని పని వాళ్ళతో తరచూ మాట్లాడుతూ ఉండడం, ఒక అంబులెన్స్ ఆ తోట లోపలకి వెళ్లి వస్తుండడం.. జానుకి అదో అనుమానాస్పద విషయంగా తోస్తుంది. ఏదో నేరం జరుగుతున్న వాసన పసిగడుతుంది. ఇక్కడి నుంచే కథలో వేగం పుంజుకుంటుంది. తన స్నేహితురాళ్ళను తోట బయట అప్రమత్తంగా ఉండమని చెప్పి, ధైర్యంగా మొబైల్ వెంట తీసుకొని, తోటలోకి రహస్య ఛేదన కొరకు నిశ్శబ్దంగా గోడదూకి లోపలికి ప్రవేశిస్తుంది జాను.

ఆమె అనుమానించినట్లే అక్కడివాళ్లు అంబులెన్స్ లో అపహరణకు గురైన అమృతను తరలించడానికి ప్లాన్ చేస్తున్నట్లు గ్రహించి ఈ విషయాన్ని తన స్నేహితురాళ్లకు మెసేజ్ ద్వారా తెలియజేస్తుంది. ఎవరికీ అనుమానం రాకుండా అంబులెన్స్ పై భాగంలో దాక్కుంటుంది జాను. తమ టీచర్ కి ఆ విషయాలు




మెసేజ్ ద్వారా పంపి, ఎస్పీ గారి సహాయం పొందడం కోసం తన మొబైల్ నుంచి లొకేషన్ షేర్ చేస్తుంది. తల్లిదండ్రులు తను కనపడకపోవడం వల్ల ఆందోళన చెందుతుంటారని మేడం ద్వారా వారికి ధైర్యం చెప్పి, ఎస్పీ గారితో మాట్లాడించమని చెబుతుంది. మొత్తానికి నేరగాళ్లు 10 మంది, అపహరణకు గురైన పిల్లలను ఎస్పీ బృందం పట్టుకునే వరకూ అత్యంత ఉత్కంఠతతో సాగే సన్నివేశాలు.. పాఠకుల చదివే వేగాన్ని పెంచుతాయి. నవలికలోని చివరి ఘట్టం.. ఎస్పీ గారు ప్రెస్ మీట్ లో జాను సమక్షంలో విలేకరులకు ఆమె ధైర్యహసాలతో ముంబై కేంద్రంగా నడుస్తున్న కిడ్నాపర్ల ముఠా ఆచూకీ తెలియడం, మరో 50 మంది పిల్లలను వారి చెర నుండి విడిపించటం మొదలైన వివరాలు చెప్పి, డిజిపి జానుకు రెండు లక్షలు, ఆమె స్నేహితురాళ్ళు అయిన అఖిల, కీర్తి, హరితలకు తలో 50వేల రూపాయలు బహుమతిగా ఇస్తున్నట్లు తెలియజేస్తూ.. జాను పేరును సాహస బాలల అవార్డుకు సిఫారసు చేస్తారని కూడా చెబుతారు. "తోటలోకి ఒంటరిగా ప్రవేశించ్చినప్పుడు, అంబులెన్స్ పైభాగంలో ప్రయాణించినప్పుడు నీకు భయం వేయలేదా?" అని పత్రికా విలేకరులు జాను ను ప్రశ్నిస్తారు. "భయపడ్డాను, కానీ సాధించాలన్న పట్టుదలతో భయాన్ని అధిగమించాను" అని చెబుతుంది జాను. "ఆడపిల్లలు కూడా మగ పిల్లలకు సమానమేనని, ధైర్య సాహసాలలో స్త్రీలు కూడా పురుషులకు తీసిపోరని నేను ఈ సమాజం మొత్తానికి చెప్పాలనుకుంటున్నాను" అని జాను అనడంతో హాల్ మొత్తం చప్పట్లతో మారు మోగిపోతుంది. విలేకరులు కోరిన మీదట జానూ తల్లిదండ్రులు, వారితోపాటు వాళ్ళ నాన్నమ్మ వేదిక మీదకు వచ్చి "ఈరోజు నుండి నేను జానుకు నానమ్మనని గర్వంగా చెప్పుకుంటాను. మీ ఇంట్లో కూడా ఆడపిల్లలు ఉంటారు కదా! వారిని మగ పిల్లలతో పాటు సమానంగా పెంచండి." అని చెప్పడం- నవల కంతటికి హైలైట్. చివరగా జాను "ఇది నా ఒక్కరి విజయం కాదు, జాను అనే నేను, నా స్నేహితురాళ్ళు సాధించిన విజయం" అని ప్రకటిస్తుంది. కొసమెరుపుగా జాను ఆమె స్నేహితురాళ్ళు పదవ తరగతిలో స్కూల్ ఫస్ట్ మార్కులు, జిల్లాలో రెండవ అత్యధిక మార్కులు సాధించి నట్లు వాళ్ళ హెడ్ మిస్ట్రెస్ ప్రకటించడం, ట్రిబుల్ ఐటీలో ఆ మిత్ర బృందం సీట్లు సంపాదించడానికి మార్గం ఏర్పడినట్లు ప్రకటిస్తారు. ఈ మొత్తం కథనాన్ని రచయిత పేట యుగంధర్ చాకచక్యంగా నడిపిన తీరు.. బాలసాహిత్యంపై ఎవరికి ఎటువంటి అనుమానాలు ఉన్నా అవి పటాపంచలు చేస్తుంది. స్త్రీస్వాతంత్రం సాధికారతకు మూలం- బాలికా విద్య. వివక్ష లేకుండా ఆడపిల్లల్ని పెంచితే, వాళ్లు ఆత్మవిశ్వాసంతో తమ భవిష్యత్తును తామే తీర్చిదిద్దుకునే విధంగా, స్వావలంబనపరులు కాగలరన్న సందేశంతో నవల ముగుస్తుంది.

**మల్లేశ్వరరావు ఆకుల 7981872655**

# తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయి

చలం రచించిన 'మైదానం' నవల తెలుగు సాహిత్య చరిత్రలో ఒక సంచలనం. ఈ నవల 1927లో ప్రచురి తమై, ఆనాటి సామాజిక కట్టుబాట్లపైన, స్త్రీల అణచివేతపైన తీవ్రమైన విమర్శలను సంధించింది. ఈ నవల ప్రధానాంశం సుందరం అనే యువకుడు, రాజేశ్వరి అనే వితంతువు మధ్య ఏర్పడిన ప్రేమ, వారి సంప్రదాయే తర జీవనం చుట్టూనే తిరుగుతుంది.మైదానం కేవలం ఒక ప్రేమకథ మాత్రమే కాదు, అది స్త్రీ స్వేచ్ఛకు ఒక ప్రతీక. రాజేశ్వరి తన భర్త మరణం తర్వాత విధవా జీవితం గడపలేక, తన మనసుకు నచ్చిన సుందరంతో కలిసి వెళ్ళిపోతుంది. ఇక్కడ ఆమె తన వ్యక్తిగత ఆకాంక్షలను, లైంగిక స్వేచ్ఛను బహిరంగంగా ప్రకటించు కుంటుంది. ఈ ధైర్యం అప్పటి సమాజానికి నచ్చనిది, అందుకే ఈ నవలపై ఎన్నో విమర్శలు వచ్చాయి. నేటికీ వస్తూనే ఉన్నాయి.

ఈ నవలలో మానవ సంబంధాలలోని సూక్ష్మమైన కోణాలను, శారీరక, మానసిక ఆకర్షణల మధ్య ఉన్న వైరుధ్యాలను స్పష్టంగా చిత్రించారు. సుందరం పాత్ర ఒక సంప్రదాయవాదిగా మొదలై, రాజేశ్వరి ప్రభావంతో ఆదర్శ వాదిగా మారతాడు. అయితే, వారి జీవన విధానం వల్ల వారు సమాజం నుంచి దూరంగా వెళ్ళిపోవాల్సి వస్తుంది. ఇక్కడ చలం సమాజం యొక్క ద్వంద్వ ప్రమాణాలను ఎత్తి చూపాడు.అది స్వీకరించే విధానం మన వ్యక్తిత్వం పైన ఆధారపడి ఉంటుంది.

ఈ నవలలో భాష సూటిగా, స్పష్టంగా ఉంటుంది. పాత్రల అంతర్మథనాన్ని, వారి ఆలోచనలను అద్భుతంగా చిత్రీకరించారు. మైదానం నవల కేవలం ఒక కథ కాదు, అది ఒక తాత్విక చర్చ. ప్రేమ, వివాహం, స్వేచ్ఛ, ఆత్మగౌరవం వంటి అంశాలపై చలం తన విలక్షణమైన అభిప్రాయాలను వెల్లడించారు.

చివరికి, సుందరం, రాజేశ్వరి తమ స్వేచ్ఛాయుత జీవితంలో సంతోషంగా ఉన్నప్పటికీ, సమాజం వారిని అంగీకరించకపోవడం వల్ల ఒంటరితనం అనుభవిస్తారు. ఇది సమాజంలో వ్యక్తివాదానికి, సామాజిక కట్టుబాట్లకు మధ్య ఉన్న ఘర్షణను చూపిస్తుంది.

రాజేశ్వరి, సుందరం ఇద్దరూ సంప్రదాయక కట్టుబాట్లను ధిక్కరించినా, వారి మనసులు సంఘర్షణకు లోనవుతాయి. రాజేశ్వరి స్వేచ్ఛను కోరుకున్నా, సమాజం నుండి వేరుపడటం వల్ల ఒంటరితనాన్ని, తన చర్యల పట్ల పశ్చాత్తాపాన్ని అనుభవిస్తుంది. సుందరం ఆదర్శాలను నమ్మి, ఆమెను ఆదరించినా, ఆమెలోని నిత్య నూతనమైన స్వేచ్ఛాకాం క్షకు, తన సంప్రదాయ భావాలకు మధ్య నలిగిపోతాడు. వారి ప్రేమ ఎంత గాఢమైనదైనా, సమాజ తిరస్కరణ వల్ల కలిగే ఒంటరితనం, భవిష్యత్తుపై అభద్రతా భావం వారి అంతరంగాలను నిరంతరం వేధిస్తాయి. వారిద్దరూ కోరుకున్న స్వేచ్ఛాయుత ప్రపంచం వారికి లభించినా, మానసిక ప్రశాంతత మాత్రం దక్కదు.

ఆనాటి సమాజంలో సాంఘిక ఆచారాలు, సంప్రదాయాలు చాలా కఠినంగా ఉండేవి. ముఖ్యంగా, స్త్రీల జీవితం ఈ కట్టుబాట్ల చుట్టూనే తిరిగేది. బాల్య వివాహాలు సర్వసాధారణం. పెళ్లి అనేది రెండు కుటుంబాల మధ్య జరిగే




ఒప్పందం, కానీ యువతీ యువకుల మనసులకు ప్రాధాన్యత ఉండేది కాదు. వితంతువుల జీవితం అత్యంత దుర్భరంగా ఉండేది. భర్త చనిపోయిన స్త్రీకి తెల్ల చీరలు, నిరాడంబర జీవితం తప్ప వేరే మార్గం ఉండేది కాదు. వారికి తిరిగి పెళ్లి చేసుకునే అవకాశం ఉండేది కాదు. సమాజం వారిని అపశకునంగా చూసేది.అంతేకాక, కులవ్యవస్థ చాలా బలంగా ఉండేది. కులాంతర వివాహాలు తీవ్రంగా వ్యతిరేకించబడేవి. ఒక కులంవారు మరో కులం వారితో సంబంధాలు పెట్టుకోవడం అరుదు. వ్యక్తిగత స్వేచ్ఛకు, ఆత్మగౌరవానికి అంతగా విలువ ఉండేది కాదు.స్త్రీలు ఇంటికే పరిమితమై, పురుషుల అదుపులో ఉండేవారు. వారి విద్యకు, ఉపాధికి ప్రాధాన్యత ఉండేది కాదు. ఈ కట్టుబాట్లన్నింటినీ ధిక్కరించి జీవించడం ఆ రోజుల్లో అసాధ్యం.

ఈ నవల తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది. స్త్రీ స్వేచ్ఛ, వ్యక్తిగత ఆకాంక్షల గురించి ఆలోచించే వారికి మైదానం ఇప్పటికీ ఒక ప్రేరణ.

**రాము కోలా. 9849001201.**

# పుస్తకాల తోటలో (60)

**డా:అమ్మిన @ 77298 83223**




ప్రముఖ కవి ఎన్. సిహెచ్, చక్రవర్తి పద్య సాహిత్యంలో ప్రసిద్ధి పొం దినా.. బాల సాహిత్య పై మక్కువతో తానునిత్యం బోధించే గిరిబిడ్డల ప్రేరణతో రాసిన తొలి బాలసాహితీ సృజన "బాలల కొలువు" దీర్ఘ కవిత, భద్రాచలం డివిజన్లోని గిరిజన గురుకుల పాఠశాలల్లో సుదీర్ఘ బోధనా అనుభవం గల చక్రవర్తి మాష్టారు కు ఇష్టమైన కవి శ్రీశ్రీ , ఆయన వ్రా సిన శైశవగీతి స్ఫూర్తితో నేను సైతం అంటూ అక్షరాల వేయి పంక్తులతో ఈ "బాలల కొలువు" దీర్ఘ కవిత వ్రాసి బాల్యం పై భావి పౌరులపై తన కు గల ఆశయాన్ని ఆవిష్కరించారు,

అందమైన బాల్యాన్ని అంతే అందమైన ప్రకృతి వలువలైన అడవుల అందాలతో పోల్చి ఎంతో అందంగా ప్రారంభించారు చక్రవర్తి కవి, చెట్టు పుట్టా గుట్టా పిట్టల/ పట్టున చెట్టా పట్టా లేసే/ ఊరే తలపుల ఊటల్లారా/ పారే గిరిజల పాతాల్లారా... అంటూ అమాయకపు బాలలను ఆలోచనలు ఊరే జల నిధులతో సరిపోలుస్తూ ప్రకృతితో మమేకం చేస్తూ పర్యావరణ అవసరాన్ని బాలల ఆవశ్యకతతో అన్వయం చేయడంలో కవి ముందరి చూపు ఏమిటో అర్థం అవుతుంది.

ఈ సమాజమైన సలక్షణంగా అభివృద్ధి సాధించేది అక్షరాలతోనే అని నిండుగా నమ్మిన ఈ కవి చక్రవర్తి బాలలకు అదే చెబుతూ ప్రస్తుత అర్థరహిత మార్కుల చదువులు వద్దు, విజ్ఞానం నింపే నిజమైన చదువులు చదవండి, బానిసలుగా తయారు చేసే చదువులు చాందసవాదం వైపు నడిచే విద్యలు మనకు వద్దు, సత్యమార్గపు చదువులు చదవండి మేలైన భవితకు పునాదులు వేయండి, అని పిల్లలందరికీ హితవు చేస్తారు.

నేటి కాలపు విభేదాల కాలాన్ని ఎద్దేవా చేస్తూ శాంతియుత సమాజ స్థాపన నేటి బాలలైన రేపటి పౌరుల ద్వారా అయినా మన సమాజంలో ఏర్పాటు కావాలని ఆశిస్తూ.... మీ చేతుల్లో జాతులు భద్రం/ మీ చేతల్లో జీవిక భద్రం/ మీ పలుకుల్లో భాషలు భద్రం/ మీ తలపుల్లో సంస్కృతి భద్రం ....అంటూ మీతో అందరికీ అన్ని సిద్ధం కావాలని కోరుకుంటారు,

ప్రస్తుత చదువుల తీరును తీవ్రంగా విమర్శిస్తూ.... బతుకుల్లో ఉత్తీర్ణులు కాలేని ఈ చదువులు పెత్తందారుల పర్యవేక్షణలో అంగడి సరుకైన విద్యా వ్యవస్థను, పేదలకు అందని సైన్స్ చదువులను, రాబోయే మీ తరంలో అయినా మార్చాలి... అంటూ నేటి విద్యా వ్యవస్థ పై గల తన తీవ్ర అసంతృప్తి చెబుతూనే భావి విద్యా వ్యవస్థపై తన ఆశాభావాన్ని అమలు చేయమని నేటి పిల్లలను కోరుకుంటారు ఈ కవి. ఆధునీకరణ పేరుతో అంతమైపోతున్న మన పైన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను సైతం కాపాడాల్సిన బాధ్యత రేపటి పౌరులైన నేటి పిల్లలకి అప్పగిస్తూ నాటికాలపు ఆటలు పాటలు పండుగలు పబ్బాలు గురించి కళ్లకు కట్టినట్టు చెబుతారు, మీ తలపై పెను భారం ఉన్నది/ మీకై పుణ్యం పొంచి ఉన్నది/ పల్లె పల్లెకు తిరుగుదాం రండి/ మెల్లగా తెరతీస్తా చూడండి.... అంటూ నేటి గ్రామ సీమల దయనీయస్థితిని చెబుతూ తిరిగి వాటికి పూర్వవైభం తీసుకురమ్మని కోరతారు.

చివరికి తన స్వప్న లోకంలో విహరిస్తూ తాను ఆశించిన నవీన లోకం కొత్తదనాలకు పరవశిస్తూ మైమరిచిపోతాడు తనువంతా బాల్యాన్ని పులుముకున్న కవన చక్రవర్తి,.... సందడి సందడి ఒకటే సందడి/ సందెన సందుల మారని సందడి/ పిల్లల రాజ్యం ఒకటే సందడి/ స్వేచ్ఛ వినాద ఘోషల సందడి....అంటూ... ఈ సమతా స్వేచ్ఛ కేవలం ఊరడానికి పరిమితం కాదని ఎల్ల లోకములో ఈ సందడి నెలకొనాలని ఆశిస్తూ ఈ సమతా సందడిని యుగ సంధితో పోల్చి ఆ విజయాలకు బాలలనే కారణం చేస్తూ ఈ దీర్ఘ కవితకు భరత వాక్యం పలుకుతారు చక్రవర్తి, బీర శ్రీనివాస్ ముఖచిత్రంతో కొలువైన ఈ "బాలల కొలువు" ను పద్య రుచులు సవి చూడాలనే ఆబాల గోపాలమంతా విధిగా అక్షరాల అక్షువులతో విహంగ వీక్షణం చేయాల్సిందే..!!

**బాలల కొలువు (దీర్ఘ కవిత), పేజీలు:41,ధర:20/- రూ, ప్రతులకు: చక్రవర్తి, సెల్: 91822 76862.**

బిజినెస్

సూర్య
హైదరాబాద్
సోమవారం
13 అక్టోబర్ 2025



# కేవలం రూ.500లకే ఇయర్ బడ్స్!

**దీపావళికి తక్కువ బడ్జెట్‌లో అమెజాన్ ఆఫర్..**

దీపావళి పండుగ సందర్భంగా అమెజాన్‌లో ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్‌పై పిచ్చెక్కించే ఆఫర్స్ వస్తున్నాయి. తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ డీల్స్ కావాలని కొందరు చూస్తుంటారు. అలాంటి వారికి ఈ సేల్ బెస్ట్ అని చెప్పవచ్చు. అయితే చాలా మంది పాటలు వినడం కోసం మంచి ఇయర్ బడ్స్ తీసుకోవాలని చూస్తుంటారు. అది కూడా తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ ఫీచర్లు ఉన్న ఇయర్ బడ్స్ ఎంటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీపై ఓ లుక్కేయండి.

ఫాస్ట్రాక్ ఎఫ్‌పాడ్స్ ఎఫ్ఎక్స్101

ఈ ఫాస్ట్రాక్ ఇయర్ బడ్స్ ప్రస్తుతం అమెజాన్ సేల్ నుంచి భారీ డిస్కౌంట్ తో లభిస్తున్నాయి. ఏకంగా 86% తగ్గింపుతో కేవలం రూ. 499 కే కొనుగోలు చేయవచ్చు. తక్కువ ధరలో బ్లూటూత్ 5.4 కనెక్టివిటీ వీటికి ఉంది. ఇందులో 10 ఎంఎం డీప్ బాస్ స్పీకర్లు ఉంటాయి. అలాగే దీనికి క్వాడ్ మైక్ సపోర్ట్ కూడా ఉంది. ఈ బడ్స్ 40 గంటల ప్లే టైమ్ అందిస్తాయి. అంతేకాక వీటిని చాలా వేగంగా ఛార్జ్ చేసే నైట్రో ఫాస్ట్ ఛార్జ్ సపోర్ట్ కూడా ఉంది. ఈ బడ్స్ ఐపీఎక్స్6 రేటింగ్‌తో వస్తాయి. వాటర్, చెమటకు కూడా ఇవి తట్టుకుంటాయి.

**మివి డ్యుయోపాడ్స్ మ్యాక్స్ టీడబ్ల్యూఎస్**

అమెజాన్ సేల్‌లో ఇవి 80% భారీ తగ్గింపుతో లభిస్తున్నాయి. మీరు క్రెడిట్ కార్డు ఆఫర్లు పెడితే మీకు కేవలం రూ.498కే లభిస్తాయి. ఈ బడ్స్ 13 ఎంఎం స్పీకర్లు ఉన్నాయి. అలాగే హెవీ బాస్ సౌండ్ కూడా ఉంది. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎన్విరాన్‌మెంటల్ నాయిస్ క్యాన్సిలేషన్ ఫీచర్ కూడా ఉంది. దీనివల్ల వాయిస్ మంచిగా వస్తుంది. అయితే ఈ బడ్స్ మొత్తం 45 గంటల ప్లే టైమ్ అందిస్తాయి. దీనికి ఐపీ ఎక్స్ 4 రేటింగ్ ఉండటంతో పాటు డ్యూయల్ టోన్ డిజైన్ వల్ల చూడటానికి లుక్ కూడా బాగుంటుంది.




వివి డ్యుయోపాడ్స్ ఐ2

మివి బడ్స్ అమెజాన్‌లో 78 శాతం తగ్గింపుతో కేవలం రూ. 399కు లభిస్తున్నాయి. వీటిలో ఫీచర్లు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వీటికి 13 ఎంఎం స్పీకర్లు ఉన్నాయి. అలాగే మంచి డీప్ బాస్ సౌండ్ కూడా ఉంది. ఇందులో ఏఐ ఈఎన్ సి ఫీచర్ ఉండటం వల్ల కాలింగ్ సమయంలో బయట నుంచి ఎలాంటి అవసరం శబ్దం కూడా రాదు. ఇందులో లో లాటెన్సీ మోడ్ కూడా ఉంది. గేమింగ్ వంటి వాటికి ఇది బాగా ఉపయోగపడుతుంది. మివి బడ్స్ అమెజాన్‌లో కేవలం రూ.399కు లభిస్తున్నాయి. వీటిలో ఫీచర్లు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వీటికి 13 ఎంఎం స్పీకర్లు ఉన్నాయి. అలాగే

## ఎంజి సైబర్‌స్టర్ విజయంతో జెఎస్‌డబ్ల్యు ఎమ్‌జీ ప్రాభవం



జెఎస్‌డబ్ల్యు ఎమ్‌జీ మోటార్ ఇండియా, ఎమ్‌జీ సైబర్‌స్టర్ మరియు ఎమ్‌జీ ఎం9 లిమోజిన్ విజయంతో భారతదేశంలో విలాసవంతమైన విద్యుత్ వాహన విభాగంలో రెండవ స్థానానికి చేరుకుంది. జూలై 2025లో ప్రారంభమైన ఎమ్‌జీ సైబర్‌స్టర్ కేవలం రెండు నెలల్లో 256 యూనిట్లు విక్రయించబడుతూ, దేశంలో అత్యధికంగా అమ్ముడైన స్పోర్ట్స్ కారుగా మారింది. వినియోగదారుల నుండి అద్భుత స్పందన రావడంతో 3–4 నెలల ప్రతీక్ష వ్యవధి ఏర్పడింది.

ఎమ్‌జీ సైబర్‌స్టర్ అత్యాధునిక డిజైన్, స్విజ్జర్ డోర్ ఆకృతి, ఎలక్ట్రిక్ సిసర్ డోర్లు, సాఫ్ట్‌టాప్ రూఫ్, మరియు 510పి.ఎస్. శక్తి కలిగిన డ్యూయల్ మోటార్ వ్యవస్థతో 0 నుండి 100 కి.మీ వేగాన్ని కేవలం 3.2 సెకన్లలో చేరుతుంది. దీని 20 అంగుళాల అల్లాయ్ వీల్స్, బ్రెంబో బ్రేకింగ్ వ్యవస్థ, స్పైరల్ ట్రిపుల్ స్క్రీన్ నియంత్రణను అందిస్తాయి. దేశ వ్యాప్తంగా 14 ఎమ్‌జీ సెలెక్ట్ అనుభవ కేంద్రాలు ప్రారంభించబడి, వినియోగదారులకు ఆధునిక విలాసవంతమైన వాహన అనుభవాన్ని అందిస్తున్నాయి.

## సెప్టెంబర్‌లో మ్యూచువల్ ఫండ్స్ దూసుకెళ్లిన ప్రగతి



2025 సెప్టెంబర్ నెలలో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నికర ఆస్తులు ₹75.61 లక్షల కోట్లకు చేరాయి. ఈ నెలలో సగటు ఆస్తుల విలువ ₹77.78 లక్షల కోట్లు. మొత్తం ఫోలియో సంఖ్య 25.19 కోట్లకు పెరిగింది. రిటైల్ ఫోలియోలు 19.80 కోట్లకు చేరాయి. సెప్టెంబర్‌లో ₹30,421 కోట్ల ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్‌తో ఇది వరుసగా 55వ నెలగా ఈక్విటీ ఫండ్లలో నికరపెట్టుబడులు పెట్టారు.సిప్ (సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ఆస్తుల విలువ ₹15.52 లక్షల కోట్లకు చేరగా, నెలవారీ సిప్ పెట్టుబడులు ₹29,360 కోట్లుగా నమోదయ్యాయి. మొత్తం 9.25 కోట్ల సిప్ ఖాతాలు క్రియాశీలంగా ఉన్నాయి. కొత్తగా 30 లక్షల ఫోలియోలను జోడించడంతో మ్యూచువల్ ఫండ్లపై ప్రజల్లో నమ్మకం మరింత పెరిగింది. సెప్టెంబర్ నెలలో 9 కొత్త ఓపెన్ ఎండెడ్ పథకాలు ప్రారంభమయ్యాయి. పరిశ్రమ అభివృద్ధి పట్ల విశ్వాసాన్ని ప్రజలు కొనసాగిస్తున్నారు.

# బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్

**5 ఏళ్లలో రూ.36 లక్షలు..**



డబ్బు సంపాదించడం గొప్ప కాదు.. సంపాదించిన డబ్బును ఎలా రెట్టింపు చేసామన్నదే గొప్ప. అయితే భవిష్యత్తులో ఎలాంటి ఆర్థిక సమస్యలు రాకుండా ఉండేందుకు కొందరు స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్ ఇలా ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే నెలకు తక్కువ డబ్బును ఇన్వెస్ట్ చేసి కేవలం 5 ఏళ్లలో రూ.36 లక్షలు సంపాదించడం ఎలాగో ఈ స్టోరీలో చూద్దాం.

**నెలకు రూ.100 ఇన్వెస్ట్ చేసిన చాలు..**

మనకి తెలియకుండా ఎన్నో పథకాలు పోస్టాఫీసులో ఉంటాయి. వీటిలో ముఖ్యమైనది రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) పథకం. ఇందులో ఎవరైనా పొదుపు చేస్తే లాభాలు బాగా వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే పోస్టాఫీస్ ఆర్డీలో నెలకు కనీసం రూ.100 ఇన్వెస్ట్ చేసినా చాలు. భవిష్యత్తులో మీకు ఆర్థిక సమస్యలు తగ్గినట్లే. అయితే ఇందులో ఇంతే కట్టాలని గరిష్ఠ పరిమితి అంటూ లేదు. మీరు ప్రతీ నెల కట్టే డబ్బు మీకు వడ్డీతో తిరిగి వస్తుంది. ఉదాహరణకు మీరు నెలకు ఒక రూ.50 వేలు డిపాజిట్ చేశారనుకోండి. వడ్డీతో మొత్తం పెట్టుబడి రూ.30 లక్షలు అవుతుంది. దీనిపై మీకు 6.7 శాతం వడ్డీతో లభిస్తుంది. అయితే మీకు రూ.5.68 లక్షల లాభం వస్తుంది. మీరు కట్టిన డబ్బుతో కలిపి మెచ్యూరిటీ రూ.35.68 లక్షలు వస్తాయి. ఇలా మీరు ఆర్థిక పరిస్థితిని బట్టి నెలకు కొంత డబ్బులు కట్టుకోవచ్చు. ఈ పథకం అనేది పదేళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి పిల్లలు కూడా తీసుకోవచ్చు. అయితే తల్లిదండ్రుల సహాయంతో తీసుకోవాలి. వారికి 18 ఏళ్లు వచ్చిన తర్వాత కేవైసీ వివరాలు సమర్పించాలి. పిల్లల భవిష్యత్తు, విద్య, వివాహం కోసం ఉపయోగపడతాయి. అయితే ఖాతాను ఏ తేదీన ఆ తేదీ సమయానికి వాయిదాలు చెల్లించాలి. ఎప్పుడైనా ఒక నెల కట్టకపోతే పెనాల్టీ పడుతుంది. అయితే మీరు కనీసం ఏదాది పాటు డిపాజిట్ చేస్తే ఒక 50 శాతం వరకు వడ్డీ పొందవచ్చు. ఈ రుణంపై ఆర్‌డీ వడ్డీ రేటుతో పాటు 2 శాతం అదనంగా వసూలు చేస్తారు. రుణాన్ని వాయిదాలు లేదా ఒకేసారి అయినా తిరిగి చెల్లించవచ్చు. అలాగే ఖాతా ఓపెన్ చేసే మూడేళ్ల అయినా కూడా ముందుగానే మీరు క్లోజ్ చేయవచ్చు. ఈ ఖాతాను ఓపెన్ చేసేందుకు మీరు పోస్టాఫీసుకు వెళ్లాలి. ఆ తర్వాత ప్రతీ నెల పోస్టాఫీస్ మొబైల్ యాప్ ద్వారా పేమెంట్స్ చేసుకోవచ్చు.

## నెల్లూరు ప్రాధాన్య ఎస్యూవీ గా మారిన టాటా పంచ్




నెల్లూరు: టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ 2025 సెప్టెంబర్‌లో దేశీయ అమ్మకాలలో రెండవ స్థానంలో నిలిచింది, దీని విజయానికి బలమైన మరియు విభిన్నమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కారణం. ఈ వృద్ధిలో టాటా పంచ్ ముందంజలో ఉంది. అదే కాలంలో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఐదు కార్లలో ఒకటిగా నిలిచింది. పెట్రోల్, సిఎన్‌జి మరియు ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభించే పంచ్, తన కాంపాక్ట్ మార్కెట్, నో కాంప్రమైజ్ ఎస్యువి ఫీచర్లు మరియు క్లాస్ లీడింగ్ సౌకర్యాలతో కస్టమర్లకు ఇష్టమైన ఎంపికగా మారింది. దేశవ్యాప్తంగా మొదటిసారి కారు కొనుగోలుదారుల్లో 69 శాతం మంది పంచ్‌ను ప్రాధాన్య ఎంపికగా ఎంచుకున్నారు.ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2025 వరకు ఆంధ్రప్రదేశ్ లో టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ మొత్తం అమ్మకాలలో పంచ్ 25 శాతం వాటాను సాధించి, రాష్ట్రంలోని అత్యంత ప్రియమైన కార్లలో ఒకటిగా నిలిచింది. ప్రత్యేకంగా నెల్లూరు లో, ఈ ఎస్ యు వి అమ్మకాల్లో 2 రెట్లు గణనీయమైన వృద్ధి సాధించింది. దాని బోల్డ్, స్పోర్టీ మరియు యూత్‌ఫుల్ డిజైన్, టెక్-ఫార్వర్డ్ ఫీచర్లు, మరియు సెగ్మెంట్‌లో అత్యుత్తమ భద్రత స్టార్ జీవీ వెర్షన్ కోసం 5 స్టార్ పంచ్‌కు అద్భుతమైన విలువను అందిస్తాయి, ఇంకా ఐటీఐలకి జిల్లా సంస్థలు ద్వారా ఈ విలువ మరింత పెరిగింది. నవరాత్రి 2025 సమయంలో, టి యం పి వి యొక్క జాతీయ అమ్మకాలలో పంచ్ 33 శాతం వాటాను కలిగి ఉండడం ద్వారా,దేశంలో అత్యంత విశ్వసనీయ మరియు ప్రాధాన్యమున్న వాహనాల్లో ఒకటిగా తన స్థానాన్ని మరింత స్థిరపరుచుకుంది.

# భారత్‌లో వేతనాలు 9% పెరగొచ్చు

ముంబయి: అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పటికీ.. వచ్చే ఏడాది (2026) భారత్‌లో వేతనాలు 9% పెరిగే అవకాశం ఉందని ఎయాన్ సర్వే వెల్లడించింది. దేశీయంగా వినియోగం, పెట్టుబడులు పుంజుకుంటుండటం, ప్రభుత్వ విధాన నిర్ణయాలు ఇందుకు దోహదం చేస్తాయని తెలిపింది. ఈ ఏడాది వేతనాల్లో 8.9% వృద్ధి కనిపిస్తోందని.. దీంతో పోలిస్తే వచ్చే ఏడాది వేతనాల్లో పెరుగుదల ఎక్కువగానే ఉండనుందని అంచనా వేసింది. 45 రంగాల్లోని 1,060 సంస్థల ప్రతినిధుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను వృత్తి నిపుణుల సేవల సంస్థ అయిన ఎయాన్ విడుదలచేసింది. ఈ నివేదిక ప్రకారం... రంగాల వారీగా వేతనాల వృద్ధిలో వ్యత్యాసం ఉండొచ్చు. వచ్చే ఏడాది అత్యధికంగా స్థిరాస్తి/మౌలిక సదుపాయాల రంగంలో 10.9%, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల విభాగంలో 10% చొప్పున వేతనాల్లో పెరుగుదల చూడొచ్చు.వాహన తయారీ రంగంలో 9.6%, ఇంజినీరింగ్ డిజైన్ సేవల్లో 9.7%, రిటైల్ రంగంలో 9.6%, లైఫ్ సైన్సెస్‌లో 9.6% చొప్పున వేతనాల వృద్ధి నమోదయ్యే అవకాశం ఉంది.

# బంగారం ధరలకు రెక్కలు

**రూ.1.30 లక్షలు దాటిన 10 గ్రాముల పసిడి ధర**



దేశంలో బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. ఇవాళ (సోమవారం) ఒక్కరోజే 10 గ్రాముల బంగారం ధర రూ.9,700కు పైగా పెరిగింది. దీనితో ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1.30 లక్షలు దాటింది. మరోవైపు వెండి ధరలు కూడా ఆల్‌టైమ్ రికార్డు స్థాయిలో పెరిగాయి. ఇవాళ కిలో వెండి ధర ఏకంగా రూ.7,400 పెరిగి రూ.1,57,400కు చేరింది.అమెరికా ఫెడరల్ కావడం సహా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉండటే అంచనాలే ఇందుకు కారణం.

వీటికి తోడు అంతర్జాతీయ రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, ట్రంప్ టారిఫ్‌లు, కేంద్రీయ బ్యాంకుల బంగారం కొనుగోళ్లు కలగలిసి బంగారం ధరలు ఆకాశమే హద్దుగా పెరుగుతున్నాయి.

నగరాల వారీగా నేటి బంగారం ధరలు

హైదరాబాద్‌లో 10 గ్రాముల (24 క్యారెట్స్) స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,26,674గా ఉంది. 10 గ్రాముల (22 క్యారెట్స్) బంగారం ధర రూ.1,16,117గా ఉంది.విజయవాడలో 10 గ్రాముల (24 క్యారెట్స్) స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,26,674గా ఉంది.

10 గ్రాముల (22 క్యారెట్స్) బంగారం ధర రూ.1,16,117గా ఉంది.విశాఖపట్నంలో 10 గ్రాముల (24 క్యారెట్స్) స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,26,674గా ఉంది. 10 గ్రాముల (22 క్యారెట్స్) బంగారం ధర రూ.1,16,117గా ఉంది.ముంబయిలో 10 గ్రాముల (24 క్యారెట్స్) స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,20,770గా ఉంది. 10 గ్రాముల (22 క్యారెట్స్) బంగారం ధర రూ.1,10,770గా ఉంది. వీటికి తోడు కొనుగోలుదారులు జీఎస్టీ, మేకింగ్ ఛార్జెస్ అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు

ఇంటర్నేషనల్ మార్కెట్‌లో సోమవారం ఔన్స్ బంగారం ధర 3,900 డాలర్లు దాటింది. యూఎస్‌లో స్పాట్ గోల్డ్ ధర ఆల్‌టైమ్ రికార్డ్ స్థాయిలో 3,924.39 డాలర్లకు పెరిగి, తరువాత 3,922 డాలర్ల వద్ద స్థిరపడింది.

మొత్తంగా చూసుకుంటే, గత కొన్ని నెలలో బంగారం ధర 50 శాతం మేర పెరిగింది. అంతేకాదు ఇకపై కూడా పసిడి ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఔన్స్ బంగారం ధర ప్రస్తుత స్థాయి నుంచి ఏకంగా 4,800 డాలర్లకు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అంటే బంగారం ధర 26 శాతానికిపైగా పెరిగే ఛాన్స్ ఉందని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

తగ్గుతున్న గోల్డ్ బిజినెస్

బంగారం ధరలు ప్రతిరోజు రికార్డు స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనుకాడుతున్నారని, ఫలితంగా క్రయవిక్రయాలు బాగా తగ్గుతున్నాయని వ్యాపారులు వాపోతున్నారు.

పసిడి రేట్లు పెరుగుతుండడంతో మహిళలు ఇతర ఆభరణాల వైపు మళ్లుతున్నారని వారు చెబుతున్నారు.

రిస్క్ ఉంది– జర జాగ్రత్త!

ప్రస్తుతం బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. చాలా మంది వివాహాది శుభకార్యాల కోసం షాపింగ్ చేస్తున్నారు. అయితే బులియన్ మార్కెట్లో ఒడిదొడుకులు చాలా సహజం. అందుకే పెరుగుతున్న ధరలు మార్కెట్లో భయాన్ని కూడా సృష్టిస్తున్నాయి.

ఇప్పుడు అధిక ధరకు బంగారం కొన్నవారు, రేట్లు తగ్గిన తర్వాత ఇబ్బందిపడే అవకాశం ఉందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు.

# క్రిప్టో మార్కెట్ ను కుదిపేసిన ట్రంప్ నిర్ణయం..

**2 ట్రిలియన్ల డాలర్లు ఆవిరి**



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం క్రిప్టో మార్కెట్‌ను కుదిపేసింది. ట్రంప్ దెబ్బతో క్రిప్టో మార్కెట్‌లో ఏకంగా 2 ట్రిలియన్ల డాలర్లు ఆవిరి అయ్యాయి. అగ్రరాజ్యాధినేత తాజాగా చైనాపై 100% సుంకాలను ప్రకటించారు. ఈ నిర్ణయం క్రిప్టో మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేసింది. బిట్‌కాయిన్ నుంచి ఎథెరియం, డాగ్‌కాయిన్ వరకు క్రిప్టో ఆస్తులన్నీ దీని దెబ్బతో క్షీణించాయి. ఇవే కాకుండా యుఎస్ స్టా క్ మార్కెట్ కూడా గణనీయమైన నష్టాలను చవిచూసింది. టెస్లా, అమెజాన్ వంటి స్టాక్‌లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి..

బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ట్రంప్ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా 1.6 మిలియన్లకు పైగా క్రిప్టో పెట్టుబడిదారులను ప్రభావితం చేసిందని పేర్కొంది. ఆయన నిర్ణయం 19 బిలియన్ల డాలర్లకు పైగా క్రిప్టో వాటాలను తుడిచిపెట్టింది. కేవలం ఒక గంటలోనే 7 బిలియన్లకు పైగా వాటాలు తుడిచిపెట్టుకుపోయాయి. ఇది డిజిటల్ ఆస్తుల చరిత్రలో అతిపెద్ద అమ్మకాన్ని సూచిస్తుందని నివేదికలు వెల్లడించాయి. ఈరోజు క్రిప్టో మార్కెట్ క్యాప్ 560 బిలియన్లు లేదా 0.56 ట్రిలియన్ డాలర్లు తగ్గిందని పేర్కొన్నాయి. అదేవిధంగా స్టాక్ మార్కెట్ 1.75 ట్రిలియన్ల నష్టాలను లేనైన్సర్లు తెలిపింది. క్రిప్టో, స్టాక్ మార్కెట్లను కలిపితే పెట్టుబడిదారులు ఒకరోజులో సుమారు 2 ట్రిలియన్లు లేదా ₹177.44 లక్షల కోట్లు కోల్పోయారని వెల్లడించాయి.

బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. క్రిప్టో మార్కెట్‌లో ఇన్వెస్టర్లకు ఇదిగిని అతిపెద్ద లిక్విడేషన్‌ను ట్రంప్ ప్రకటన దారితీసిందని వెల్లడించింది. వ్యాపారులు లివరేజ్ పొజిషన్‌లను లిక్విడేట్ చేయడానికి తొందరపడటంతో 19 బిలియన్లకు పైగా ఆస్తులు తుడిచిపెట్టుకుపోయాయని పేర్కొంది. దీంతో 1.6 మిలియన్ల పెట్టుబడిదారులు లిక్విడేషన్‌ను ఎదుర్కోవలసి వచ్చింది. ఇందులో అక్టోబర్ 10వ తేదీ ట్రేడింగ్ మొదటి గంటలోనే 7 బిలియన్లకు పైగా పొజిషన్లు స్వేర్ చేశారు. మల్టీకాయిన్ క్యాపిటల్‌లో ప్రధాన వ్యాపారి అయిన బ్రియాన్ స్ట్రుగాట్స్, ఎక్స్చేంజ్‌లు, డీఫై ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా భయం వ్యాపించడంతో మొత్తం మార్కెట్ నష్టాలు 30 బిలియన్లకు మించి ఉండవచ్చని అంచనా వేశారు.

ట్రూత్‌లో.. ట్రంప్ సుంకాల షాక్

ట్రూత్ సోషల్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. నవంబర్ 1, 2025 నుంచి అమెరికాలోకి వచ్చే విధంగా అన్ని "క్లిష్టమైన సాఫ్ట్‌వేర్", చైనా వస్తువులపై 100% సుంకాలు విధించే తన ప్రణాళికను ట్రూత్ సోషల్ వేదికగా ఆయన ప్రకటించారు. అరుదైన భూమి ఖనిజాలపై చైనా కొత్త ఆంక్షల తర్వాత ఈ నిర్ణయం వచ్చిందని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# మరోసారి అపర కుబేరుడిగా ముకేశ్ అంబానీ



దేశంలోనే అత్యంత సంపన్నుడిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ మరోసారి అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. తాజాగా విడుదలైన ఫోర్బ్స్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం, అంబానీ $105 బిలియన్ల (సుమారు రూ. 8.75 లక్షల కోట్లు) నికర సంపదతో భారతదేశంలోనే ధనవంతుల జాబితాలో మొదటి స్థానంలో నిలిచారు. పెట్రోకెమికల్స్, రిటైల్, టెలికాం, డిజిటల్ సేవలతో సహా పలు రంగాలలో రిలయన్స్ ఇండస్ట్రీస్ సాధించిన అద్భుతమైన వృద్ధి కారణంగా అంబానీ సంపద భారీగా పెరిగింది. ఆయన సంపద ఈ ఏడాది $100 బిలియన్ల మైలురాయిని దాటి, భారతీయ వ్యాపార సామ్రాజ్యాల బలాన్ని మరోసారి నిరూపించింది.

జాబితాలో అదానీ స్థానం:

ముకేశ్ అంబానీ తర్వాత, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ రెండవ స్థానంలో నిలిచారు. ఆయన సంపద $92 బిలియన్లు (సుమారు రూ.7.67 లక్షల కోట్లు) ఉంది. అదానీ గ్రూప్ పోర్ట్‌లు, పవర్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ఆయన బిజినెస్ పెద్ద ఎత్తున డెవలప్ అయ్యింది.

1.ముఖేష్ అంబానీ $105 బిలియన్లురిలయన్స్ ఇండస్ట్రీస్
2. గౌతమ్ అదానీ $92 బిలియన్లుఅదానీ గ్రూప్
3. సావిత్రి జిందాల్ & ఫ్యామిలీ $40.2 బిలియన్లుఓ.పి. జిందాల్ గ్రూప్
4. సునీల్ మిట్టల్ $34.2 బిలియన్లుభారతి ఎంటర్‌ప్రైజెస్
5. శివ్ నాడార్ $33.2 బిలియన్లుహెచ్‌సీఎల్ టెక్నాలజీస్
6. సైరస్ పూనావాలా $25.1 బిలియన్లుసీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా
7.దిలీప్ సంఘ్వి $24.5 బిలియన్లు (అంచనా)సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్
8. కుమార్ మంగళం బిర్లా $20.7 బిలియన్లుఆదిత్య బిర్లా గ్రూప్
9.రాధాకిషన్ దమానీ $18.3 బిలియన్లు (అంచనా)డీమార్ట్ (అవెన్యూ సూపర్‌మార్ట్స్)
10.లక్ష్మీ మిట్టల్ $18.7 బిలియన్లు (అంచనా)ఆర్సెలార్ మిట్టల్

భారతీయ ధనవంతుల మొత్తం సంపద రికార్డు:

ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, భారతదేశంలోని టాప్ 100 ధనవంతుల మొత్తం సంపద మొదటిసారిగా $1 ట్రిలియన్ (సుమారు రూ. 83 లక్షల కోట్లు) మైలురాయిని అధిగమించింది. ఇది భారతీయ ఆర్థిక వ్యవస్థ బలపడుతున్న తీరుకు, ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలోని పెట్టుబడులకు నిదర్శనంగా నిలిచింది. ముకేశ్ అంబానీ భారతదేశంలో అత్యంత ధనవంతుడిగా కొనసాగడం, దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక రంగంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. దేశంలో పరిశ్రమలు, సాంకేతిక రంగాలలో అంబానీ తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, భవిష్యత్ లోనూ ఆయన స్థానాన్ని మరింత బలోపేతం చేయగలవని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అతిపెద్ద ఆర్థిక సంక్షోభం ప్రపంచాన్ని కుదిపేయనుందా?

**బాంబు పేల్చిన రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత**



ప్రఖ్యాత ఆర్థిక రచయిత, రిచ్ డాడ్ పూర్ డాడ్ బుక్ ఆథర్ రాబర్ట్ కియోసాకి మరోసారి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను హెచ్చరించారు. ఈ సంవత్సరం ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక సంక్షోభం రానుందని, ముఖ్యంగా పదవీ విరమణ చేసిన వారి పొదుపు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని ఆయన పేర్కొన్నారు. బేబీ బూమర్ పదవీ విరమణ మునిసిపోతుందని కియోసాకి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చాలా మంది నిర్లక్ష్యంగా ఉన్నవారు లేదా వారి పిల్లల ఇళ్లలో నివసించాల్సి వస్తుంది. ఈ పెద్ద పతనాన్ని తాను తన పుస్తకం 'రిచ్ డాడ్' ప్రొఫెసీలో ఇప్పటికే ఊహించానని, ఇప్పుడు ఆ సంవత్సరం సంక్షోభం సంభవిస్తుందని ఆయన పేర్కొన్నారు. పొదుపులో కాదు, నిజమైన ఆస్తులలో పెట్టుబడి పెట్టండి

రాబర్ట్ కియోసాకి ఎల్లప్పుడూ ఫియట్ కరెన్సీ అంటే ముద్రించిన డబ్బును వ్యతిరేకిస్తాడు. పొదుపు చేసినవారు ఓడిపోయినవారని ఆయన అంటున్నారు, అంటే డబ్బును ఆదా చేసేవారు వాస్తవానికి ఓడిపోయినవారే, ఎందుకంటే ద్రవ్యోల్బణం క్రమంగా వారి పొదుపు విలువను తగ్గిస్తుంది. బ్యాంకు ఖాతాల్లో లేదా నగదులో డబ్బు ఆదా చేయడానికి బదులుగా, ప్రజలు నిజమైన ఆస్తులలో పెట్టుబడి పెట్టాలని ఆయన అన్నారు. బంగారం, వెండి, బిట్‌కాయిన్, ఎథిరియం దీనికి ఉత్తమ ఎంపికలుగా ఆయన పేర్కొన్నారు.కియోసాకి ప్రకారం వెండి, ఎథిరియం లను అతానుకు పెట్టుబడులుగా ఆ దహరించారు, ఎందుకంటే రెండూ ప్రస్తుతం తక్కువ ధరలో ఉన్నాయని, భవిష్యత్తులో వాటి డిమాండ్ వేగంగా పెరుగుతుందని ఆయన విశ్వసిస్తున్నారు. వెండి, ఎథిరియం విలువను కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలలో కూడా ఉపయోగించబడుతున్నాయని ఆయన అన్నారు.

తెలివిగా పెట్టుబడి పెట్టండి

ఇతరులు చెప్పేది గుడ్డిగా నమ్మవద్దని, వెండి, ఎథిరియం లాభాలు, నష్టాలను స్వయంగా అర్థం చేసుకోవాలని, ఆపై వారి ఆర్థిక మేధస్సు ఆధారంగా పెట్టుబడి పెట్టాలని కియోసాకి ప్రజలకు సూచించారు. ఈ విధంగా మీరు మీ ఆర్థిక మేధస్సును పెంచుకోవచ్చు, ధనవంతులు కావచ్చు అని ఆయన అన్నారు.

# ఇంటర్నెట్ లేకున్నా చెల్లింపులు చేసెయ్యొచ్చు




చేతిలో సామ్మార్ట్‌ఫోనా.. జేబులో పర్సులేకపోయినా దర్జాగా మార్కెట్లోకి వెళ్లి నచ్చిన వస్తువులు కొనుగోలు చేసి చెల్లింపులు చేయడం పెరుగుతున్నాయి. అయితే, ఇందుకోసం పర్సులేకపోయినా ఫర్లేదు కాని, ఫోన్ మాత్రం ఉండాల్సిందే. అంతేకాదు, ఫోన్లో ఇంటర్నెట్ కూడా ఉండాలి. అప్పుడే మన ట్రాన్సాక్షన్ సక్సెస్ అవుతుంది. లేదంటే, నో ఇంటర్నెట్ అని చూపించి నిస్సహాయంగా కనిపిస్తుంది. అయితే, ఇప్పుడిక ఇంటర్నెట్ చెల్లింపులకు సైతం కాలం తీరిపోతోంది. మీ ఫోన్లో ఇంటర్నెట్ లేకపోయినా దర్జాగా ఆన్ లైన్ ద్వారా నచ్చిన వస్తువులు కొనుక్కొని పేమెంట్ చేయొచ్చు. దీని కోసం భారత రిజర్వ్ బ్యాంక్ ఒక అద్భుతమైన సిస్టమ్ తీసుకొచ్చింది.

భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక ముందడుగుగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారులు కోసం ఇంటర్నెట్ లేదా టెలికాం కనెక్టివిటీ లేకుండా లావాదేవీలు చేయడానికి వీలుగా ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయిని అమలుచేయనుంది. ఈ సరికొత్త ఫీచర్ కేవలం ఒక ట్యాప్‌తో లేదా క్యూఆర్ (ఎటిఎం)డేయడంద్వారా ఇంటర్నెట్ పునరుద్ధరించుతో చెల్లింపులు చేయడానికి అనుమతిస్తుంది. ఈ డిజిటల్ డబ్బు.. భౌతిక నగదు వలె సజావుగా పని చేస్తుంది.దీనికి యుపిఐలా కాకుండా నియర్-ఫీల్డ్ కమ్యూనికేషన్ లేదా ఇతర సురక్షిత సామీప్య సాంకేతికతలను ఉపయోగించి రెండు డిజిటల్ వాలెట్ల మధ్య నేరుగా ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయి లావాదేవీలు జరుగుతాయి. వినియోగదారులు వారి ఫోన్ లేదా పరికరాన్ని రిసీవర్లకు నొక్కిన వెంటనే నెట్‌వర్క్ లేకపోయినా ఒక వాలెట్ నుంచి మరొక వాలెట్‌కు సొమ్ము బదిలీ అవుతుంది. దీనికి కేంద్ర బ్యాంకు ద్వారా నేరుగా మద్దతు ఇవ్వబడుతుంది. ప్రతి లావాదేవీ డిజిటల్ రూపాయి విలువలలో పూర్తి చేయబడుతుంది.ముంబైలో మునిసిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఈ సరికొత్త వ్యవస్థను ప్రారంభించారు. ఇది ఆర్‌బీఐ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సిబిడిసి ) ప్రయాణంలో ఒక కీలక మైలురాయిని సూచిస్తోంది.

# బంగారం కేవలం రూ.10 వేలే..

**వెంటనే ఆ ఆభరణాలు చేయించుకోండి!**



బంగారం అంటే మహిళలకు ప్రాణం. అందంగా కనిపించడానికి బంగారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే ఏదైనా ఫంక్షన్, పెళ్లి ఏదైనా ఉంటే తప్పకుండా బంగారం ధరిస్తారు. కానీ ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని తాకడంతో కొనుగోలు చేయడానికి ప్రజలు భయపడుతున్నారు. ప్రస్తుతం తులం బంగారం ధర రూ. 1.40 లక్షల వరకు ఉంది. ఇంకా తులం బంగారం రూ. 2 లక్షల వరకు వెళ్తుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే బంగారంలో 24 క్యారెట్లు, 22 క్యారెట్లు ఉన్నాయని చాలా మందికి తెలుసు. కానీ ఇవే కాకుండా 18, 20, 9 క్యారెట్ల బంగారం కూడా ఉందనే విషయం చాలా తక్కువ మందికి తెలుసు. అయితే బంగారం క్యారెట్లు తగ్గే కొలది వాటితో మీరు ఐటమ్స్ చేయించుకుంటే మాత్రం తక్కువ బడ్జెట్‌లోనే మీకు ఆభరణాలు వచ్చేస్తాయి. కేవలం రూ.10 వేలతో మీరు బంగారం వస్తువులు తయారు చేయించుకోవచ్చు. ఎలాగో మరి ఈ స్టోరీలో చూద్దాం.

**ఈ క్యారెట్ల బంగారంతో అద్భుతమైన నగలు..**

24 క్యారెట్ల బంగారం అనేది స్వచ్ఛమైన బంగారం. ఇందులో 99.99% శాతం బంగారం ఉంటుంది. అదే 22 క్యారెట్లలో 91.60% శాతం ఉంటుంది. మిగిలినవి ఇతర లోహాలు కలిపి తయారు చేస్తారు. 18 క్యారెట్లలో 75 శాతం బంగారం ఉంటుంది. ఇందులో 25 శాతం లోహాలు కలుపుతారు. అదే 20 క్యారెట్లలో అయితే 83.30% బంగారం, 16.70% ఇతర లోహాలు ఉంటాయి. ఎక్కువగా ఆభరణాలను 18 క్యారెట్లతో తయారు చేస్తారు. అయితే వీటిన్నింటి కంటే 9 క్యారెట్ల బంగారం ధర తక్కువగా ఉంటుంది. ఈ 9 క్యారెట్ల బంగారంతో నగలు చేయించుకుంటే బిల్ కూడా ధరించవచ్చు. అయితే ఇందులో కేవలం 37.5% మాత్రమే స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. మిగిలిన 62.5% ఇతర లోహాలు ఉంటాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1.20 లక్షలు ఉంది. అదే 9 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.40 వేలు ఉంది. అదే మీరు దీంతో నగలు చేయించుకుంటే మీరు చాలా తక్కువ ధరకే చూడటానికి అద్భుతంగా ఉంటాయి.ఉదాహరణకు మీరు 2.5 నుండి 3 గ్రాముల బరువున్న ఉంగరం లేదా చెవిపోగులు చేసుకుంటే రూ.10 వేల నుంచి రూ.12 వేలు ఖర్చు అవుతుంది. 5 గ్రాముల నగలు చేయించుకుంటే దాదాపుగా రూ.20వేలు అవుతాయి. ఇలా మీరు తక్కువ బడ్జెట్‌లోనే ఎక్కువగా బంగారం నగలు చేయించుకోవచ్చు. అయితే ఈ 9 క్యారెట్ల బంగారానికి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా ఉండాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) తెలిపింది. ఈ ఏడాది జూలై నుంచి 9 క్యారెట్ల బంగారు ఆభరణాలను హాల్‌మార్క్ లేకుండా ఎవరూ అమ్మకూడదని నిర్ణీదని తెలిపింది. అయితే ఈ హాల్‌మార్కింగ్ అనేది స్వచ్ఛతను తెలియజేస్తుంది. దీనివల్ల కస్టమర్లు మోసం చేసే అవకాశం పెద్దగా ఉండదు. అయితే బంగారం మీద అమితమైన ప్రేమ ఉన్నవారు ఎక్కువగా ఈ 9 క్యారెట్ల బంగారంతో నగలు చేయించుకుంటే.. బంగారం ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. అలాగే బంగారంలా మెరుస్తుందని నిపుణులు అంటున్నారు.

# క్రెడిట్ కార్డ్ పై చవకగా ఫ్లైట్ టికెట్స్!



మరికొద్ది రోజుల్లో దీపావళి పండుగ వచ్చేస్తోంది. ఈ క్రమంలో దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. ఇంకొందరు టూర్ ప్లాన్ చేస్తున్నారు. అయితే కొందరు తక్కువ సమయంలో గమ్యస్థానానికి చేరుకునేందుకు విమానంలో ప్రయాణించేకు ఆసక్తి చూపిస్తారు. అయితే పండగ సీజన్‌లో విమాన టికెట్ ధరలు భారీగా ఉంటాయి. కానీ ఈ 6 రకాల క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తే మీరు విమాన టికెట్లపై డిస్కౌంట్లు పొందొచ్చు. తద్వారా తక్కువ డబ్బులతో ఫ్లైట్ జర్నీ చేయొచ్చు. మరెందుకు ఆలస్యం, ఫ్లైట్ టికెట్లపై ఆఫర్లను ఇస్తున్న ఆ ఆరు క్రెడిట్ కార్డులు ఏవో ఈ స్టోరీలో తెలుసుకుందాం.ప్రస్తుత కాలంలో క్రెడిట్ కార్డుల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. తక్షణ అవసరాల కోసం అందరూ క్రెడిట్ కార్డులను వాడుతున్నారు. అయితే ఒకవేళ మీరు ఎక్కువ విమాన ప్రయాణాలు చేసేవాళ్లు అయితే, కొన్ని బ్యాంకులు తమ క్రెడిట్ కార్డులపై బంపర్ ఆఫర్లను అందిస్తున్నాయి. అవి ఇచ్చే రివార్డు పాయింట్లతో మీరు ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకుని డిస్కౌంట్ పొందొచ్చు.

**1. యాక్సిస్ అండ్ అట్లాస్ క్రెడిట్ కార్డు**

ఎక్కువగా విమాన ప్రయాణాలు చేసేవారికి ఈ క్రెడిట్ కార్డు ఉపయోగకరంగా ఉంటుంది. విమానయాన సంస్థతో సంబంధం లేకుండా మీరు చేసే ప్రతి ప్రయాణానికి ఇది రివార్డ్ పాయింట్లను అందిస్తుంది. ప్రతి ప్రయాణానికి 5 ఎడ్జ్ మైల్స్‌ను ఇస్తుంది. ఇక్కడ 1 ఎడ్జ్ మైల్ ఒక రూపాయికి సమానం. అదనంగా, మీరు కార్డ్ జారీ చేసిన 37 రోజుల్లోపు మొదటి లావాదేవీని నిర్వహిస్తే ఈ కార్డు వినియోగదారులు 2,500 ఎడ్జ్ మైళ్లను పొందొచ్చు.

**2. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ ప్లాటినం ట్రావెల్ క్రెడిట్ కార్డ్**

ఈ కార్డుతో కొంత ఖర్చు చేసిన తర్వాత రివార్డ్ పాయింట్లు లభిస్తాయి. ఉదాహరణకు, మీరు ఒక ఏడాదిలో రూ.1.90 లక్షలు ఖర్చు చేసినప్పుడు, మీరు ప్లాటినం ట్రావెల్ కలెక్షన్‌లో రీడీమ్ చేసుకోగల 15,000 సభ్యత్వ రివార్డ్ పాయింట్లను పొందే అర్హత పొందుతారు. అలాగే మీరు ఒక ఏడాదిలో రూ.4 లక్షలు ఖర్చు చేస్తే, అదనంగా 25,000 రివార్డ్ పాయింట్లను దక్కించుకుంటారు.

**3. ఎస్‌బీఐ కార్డు మైల్స్ ఎలైట్**

ఈ కార్డు వెల్కమ్ గిఫ్ట్‌గా 5000 ట్రావెల్ క్రెడిట్‌లను అందిస్తుంది. మీరు ప్రయాణంలో ఖర్చు చేసే ప్రతి రూ.200కి 6 ట్రావెల్ క్రెడిట్‌లను పొందుతారు. ఈ ట్రావెల్ క్రెడిట్‌లను ఎయిర్ మైల్స్/హోటల్ పాయింట్లు లేదా ట్రావెల్ బుకింగ్‌లుగా మార్చవచ్చు.

**4. హెచ్‌డీఎఫ్‌సీ 6ఈ రివార్డ్స్ ఇండిగో క్రెడిట్ కార్డ్**

ఈ కార్డ్ ఇండిగో యాప్/వెబ్ సైట్‌లో విమాన బుకింగ్‌లపై ప్రతి రూ.100 ఖర్చుకు 2.5 రివార్డ్‌లను అందిస్తుంది. అలాగే రూ.1,500 విలువైన ఒక కాంప్లిమెంటరీ ఫ్లైట్ టికెట్ వోచర్ కూడా లభిస్తుంది. రివార్డ్‌లు ప్రతి నెల చివరిలో ఇండిగో ఖాతాకు బదిలీ అవుతాయి.

**5. యాక్సిస్ బ్యాంక్ హారిజన్ క్రెడిట్ కార్డ్**

యాక్సిస్ బ్యాంక్ ట్రావెల్ ఎడ్జ్ పోర్టల్, డైరెక్ట్ ఎయిర్‌లైన్ వెబ్‌సైట్‌లలో ఖర్చు చేసే ప్రతి రూ.100 పై 5 ఎడ్జ్ మైళ్లను అందిస్తుంది. అదనంగా, కార్డ్ జారీ చేసిన తేదీ నుంచి 30 రోజుల్లోపు రూ.1,000 లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో మొదటి చేసిన ట్రాన్సాక్షన్ పై 5000 ఎడ్జ్ మైళ్ల క్రెడిట్ అవుతాయి.

**6. ఐసీఐసీఐ బ్యాంక్ ఎమిరేట్స్ స్కైవార్డ్స్ క్రెడిట్ కార్డ్**

ఈ క్రెడిట్ కార్డ్ విమాన టికెట్లతో రీడీమ్ చేసుకోగల ఖర్చులపై స్కైవార్డ్స్ మైళ్లను అందిస్తుంది. అంతేకాకుండా కార్డ్ హోల్డర్లు విమానాశ్రయ లాంజ్ యాక్సెస్‌ను అర్హులు.

## టైమ్స్ ఉన్నత విద్య ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ 2026



భువనేశ్వర్ : టైమ్స్ ఉన్నత విద్య ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ 2026లో కైట్ డీమ్డ్ యూనివర్సిటీ దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో 5వ స్థానాన్ని దక్కించుకుంది. ముఖ్యంగా, జాతీయ టాప్ 10 జాబితాలో చోటు దక్కించుకున్న ఒడిశా నుండి కైట్ ఏకైక సంస్థ – ఇది రాష్ట్రానికి ఎంతో గర్వకారణం మరియు దాని పెరుగుతున్న విద్యా నైపుణ్యానికి ప్రతిబింబం.ప్రపంచవ్యాప్తంగా, కైట్ 2,191 విశ్వవిద్యాలయాలలో 501వ–600 బ్యాండ్‌లో మరియు 128 భారతీయ సంస్థలలో జాతీయంగా 5వ స్థానంలో ఉంది, ఇది 601వ–800 బ్యాండ్‌లో దాని మునుపటి సంవత్సరం స్థానం నుండి గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది. ఈ పైకి కదలిక ప్రపంచ పోటీతత్వంలో విశ్వవిద్యాలయం యొక్క స్థిరమైన పురోగతిని మరియు భారతదేశంలో అత్యంత డైనమిక్ మరియు ప్రపంచవ్యాప్తంగా కనిపించే సంస్థలలో ఒకటిగా దాని అభివృద్ధిని హైలైట్ చేస్తుంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ భారతీయ విశ్వవిద్యాలయాలలో అగ్రస్థానంలో ఉండగా,కైట్ భారతదేశంలో 5వ ఉత్తమ విశ్వవిద్యాలయం. ఈ విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, కైట్ మరియు కిస్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ అచ్యుత సమంత మాట్లాడుతూ, "ప్రతి రాష్ట్రం ప్రపంచవ్యాప్తంగా టాప్ 500 విశ్వవిద్యాలయాలలో ఒక విశ్వవిద్యాలయం ఉండాలని కోరుకుంటుంది. కైట్ ప్రారంభమైనప్పటి నుండి కేవలం 28 సంవత్సరాలు మరియు డీమ్డ్ టు బి యూనివర్సిటీగా 22 సంవత్సరాలు గడిచిన తర్వాత, 501 కోహార్ట్‌లో ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలిచినందుకు నేను సంతోషంగా ఉన్నాను. ఈ విజయం ఒడిశాకు ప్రత్యేకంగా మరియు మొత్తం భారతదేశానికి గర్వకారణం." అని అన్నారు.



మీ రక్తం ఇంకా ఉప్పొంగకపోతే,
అది మీ సిరల్లో ప్రవహించే నీరు.
మాతృభూమికి సేవ చేయకపోతే,
యువత ఎంత గొప్పది."
౨ చంద్ర శేఖర్ ఆజాద్



"ప్రతి భారతీయుడు తాను రాజపుత్రుడనని,
సిక్కుడనని లేదా జాట్ అని ఇప్పుడు మర్చిపోవాలి.
తాను భారతీయుడనని, తన దేశంలో తనకు
అన్ని హక్కులు ఉన్నాయని, కానీ కొన్ని విధులతో
పాటు అని గుర్తుంచుకోవాలి."
సర్దార్ వల్లభాయ్ పటేల్



"మన ఆదర్శాలను
సాధించడంలో, మన సాధనాలు
లక్ష్యం వలె స్వచ్ఛంగా ఉండాలి."౨
డాక్టర్ రాజేంద్ర ప్రసాద్

# బిహార్ ఎన్నికల్లో 'యూపీ ఫ్యాక్టర్'

- 'పూర్వాంచల్'లో ఎన్డీఏ, ఇండియా టఫ్ ఫైట్ ● ఉత్తర్ప్రదేశ్ లోని రాజకీయ, సామాజిక అంశాల ప్రభావం
- సీఎం యోగి ని ప్రచార బరిలోకి దింపనున్న బీజేపీ



పట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి కూడా 'యూపీ ఫ్యాక్టర్' పని చేసే అవకాశాలు ఉన్నాయి. బిహార్లోని పూర్వాంచల్ ప్రాంతపు 7 జిల్లాల్లో ఉన్న 19 అసెంబ్లీ స్థానాలు ఉత్తర్ప్రదేశ్ సరిహద్దుల్లో ఉన్నాయి. అందుకే యూపీ రాజకీయ, సామాజిక సమీకరణాలు, అక్కడి దిగ్గజ నేతల ప్రభావం ఈ సీట్ల ఫలితాలపై పడొచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. 2020 అసెంబ్లీ పోల్స్లో బిహార్లోని పూర్వాంచల్ ప్రాంతంలో ఇండియా (మహాగఠ్ బంధన్) కూటమి హవా వీచింది. అది అత్యధికంగా 10 సీట్లను కైవసం చేసుకుంది. ఎన్డీఏ కూటమికి 8 సీట్లు, బీఎస్పీకి 1 సీటు వచ్చాయి. ఈసారి ఎలాంటి ఫలితం రాబోతోంది? 2020 ఎన్నికల ఫలితాలు చెబుతున్నది ఏమిటి? యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం ఎన్డీఏ కూటమికి కలిసొస్తుందా? పూర్వాంచల్పై పట్టును నిలుపుకునేందుకు ఇండియా కూటమి ఏం చేయనుంది? ఈ కథనంలో చూద్దాం.

**బిహార్తో యూపీకి లింక్ ఏమిటి ?**

ఔనన్నా, కాదన్నా బిహార్ రాజకీయాలపై ఉత్తర్ప్రదేశ్ ప్రభావం ఉంటుందనేది అక్షరాలా నిజం. దీనిపై క్లారిటీకి వచ్చేందుకు మనం బిహార్ రాష్ట్ర భౌగోళిక స్వరూపాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. బిహార్లోని పశ్చిమ ప్రాంతాన్ని 'పూర్వాంచల్' అంటారు. ఉత్తర్ప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు ప్రాంతాన్ని కూడా 'పూర్వాంచల్' అని పిలుస్తారు. బిహార్లోని పశ్చిమ ప్రాంతం, ఉత్తర్ప్రదేశ్లోని తూర్పు ప్రాంతం భౌగోళికంగా పక్కపక్కనే ఉంటాయి. ఈ రెండుప్రాంతాల్లోనూ సారవంతమైన నేలలు ఉన్నాయి. ప్రజలు భోజ్పురి భాషను ఎక్కువగా మాట్లాడుతారు. సాంస్కృతిక, సంప్రదాయపరమైన అంశాల్లోనూ సారూప్యత ఉంటుంది. బిహార్లోని పూర్వాంచల్ ప్రాంతంలో మొత్తం 7 జిల్లాలు ఉన్నాయి. వీటి పరిధిలోని 19 అసెంబ్లీ స్థానాలు ఉత్తర్ప్రదేశ్ బార్డర్లో ఉండటం గమనార్హం.

**బిహార్ పూర్వాంచల్లోని 7 జిల్లాలు, 19 అసెంబ్లీ స్థానాలివీ!**

పశ్చిమ చంపారన్ జిల్లా : వాల్మీకీ నగర్, నౌతన్
గోపాల్ గంజ్ జిల్లా : కుచాయ్ కోట్, భోరే, హథువా
సివాన్ జిల్లా : జిరాదేయి, దరౌలీ, రఘునాథ్పుర్, దరౌందా
సారన్ జిల్లా : ఏక్మా, మాంఝీ, ఛాప్రా
భోజ్పుర్ జిల్లా : బర్హారా, ఆరా
బక్సర్ జిల్లా : బ్రహ్మపుర్, బక్సర్, రాజ్పుర్
కైమూర్ జిల్లా : రాంఘర్, చైన్పుర్

రంగంలోకి యూపీ సీఎం, డిప్యూటీ సీఎం

ఈసారి బిహార్లోని పూర్వాంచల్లో ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ జరగొచ్చని రాజకీయ విశ్లేషకుడు డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లోనూ అలాగే జరిగిందని, అప్పట్లో ఇండియా కూటమికి 10 సీట్లు, ఎన్డీఏకు 8 సీట్లు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. 'యూపీ ఫ్యాక్టర్'ను వాడుకొని పూర్వాంచల్పై పూర్తి పట్టును సాధించాలనే లక్ష్యంతో బీజేపీ ఉందన్నారు. ఈ క్రమంలోనే ఉత్తర్ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యకు బిహార్లోని పూర్వాంచల్ ప్రాంత బాధ్యతను బీజేపీ అప్పగించిందని డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఉత్తర్ప్రదేశ్లోని అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన కేశవ్ ప్రసాద్ మౌర్యను బిహార్ ఎన్నికల సహ ఇంఛార్జిగా నియమించిందని తెలిపారు. గత అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో పూర్వాంచల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యటించడం వల్ల అగ్రవర్ణ ఓటుబ్యాంకు బీజేపీ వైపు మళ్లిందన్నారు. ఈసారి కూడా కేశవ్ ప్రసాద్ మౌర్య, యోగి ఆదిత్యనాథ్ల ప్రచారంపై బీజేపీ గంపెడాశలు పెట్టుకుందని సంజయ్ కుమార్ చెప్పారు. ప్రస్తుతం బిహార్, యూపీ రాష్ట్రాలతో పాటు కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటం బీజేపీకి కలిసి రావచ్చన్నారు.

**బీఎస్పీ ప్రభావం కలిగిన సీట్లు ఇవీ!**

మాయావతికి చెందిన బీఎస్పీ ప్రధానంగా ఉత్తర్ప్రదేశ్ రాష్ట్రంలో యాక్టివ్గా ఉంది. దీంతోపాటు బిహార్లోని పూర్వాంచల్ ప్రాంతంలో ఉన్న కొన్ని అసెంబ్లీ స్థానాలపైనా బీఎస్పీకి బలమైన పట్టు ఉంది. ప్రత్యేకించి దళిత, బహుజనుల్లో ఈ పార్టీకి మంచి ఫాలోయింగ్ ఉంది. గత ఎన్నికల్లో చైన్పూర్ అసెంబ్లీ స్థానంలో బీజేపీకి చెందిన బ్రజ్కిషోర్ బినాను బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ)కి చెందిన జామా ఖాన్ 24,294 ఓట్ల తేడాతో ఓడించారు. ఎన్నికల తర్వాత జామా ఖాన్ జేడీయూలో చేరారు. ఈయనకు సీఎం నీతీశ్ కుమార్ మంత్రి పదవిని కేటాయించారు.

లాలూ కంచుకోటలో హోరాహోరీ!

మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) పార్టీ బిహార్లోని పూర్వాంచల్ ప్రాంతంలో స్ట్రాంగ్గా ఉంది. ఆర్జేడీ వల్లే 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి పూర్వాంచల్లో అత్యధికంగా 10 సీట్లు వచ్చాయి. ఈ ప్రాంతంలోని సారన్ జిల్లా ఆర్జేడీకి కంచుకోట లాంటిది. ఈ జిల్లాలోని మాంఝీ, ఛాప్రా, ఏక్మా అసెంబ్లీ స్థానాలు ఉత్తర్ప్రదేశ్ సరిహద్దుల్లో ఉన్నాయి. ఏక్మా స్థానంలో ఆర్జేడీకి చెందిన శ్రీకాంత్ యాదవ్, జేడీయూకు చెందిన సీతా దేవిని 13,927 ఓట్ల తేడాతో ఓడించారు. శ్రీకాంత్ యాదవ్కు 53,875 ఓట్లు రాగా, సీతా దేవికి 39,948 ఓట్లు వచ్చాయి. మాంఝీ అసెంబ్లీ స్థానంలో ఆర్జేడీ మద్దతుతో పోటీ చేసిన సీపీఐ అభ్యర్థి సత్యేంద్ర యాదవ్ 25,154 ఓట్ల తేడాతో గెలిచారు. లాలూ చరిష్మాకు కేంద్రబిందువుగా పేరొందిన ఛాప్రా అసెంబ్లీ స్థానంలో గత ఎన్నికల్లో ఆర్జేడీకి చుక్కెదురైంది. బీజేపీ అభ్యర్థి సీఎన్ గుప్తా కేవలం 6,771 ఓట్ల తేడాతో ఆర్జేడీ అభ్యర్థి రణధీర్ కుమార్ను ఓడించారు. ఈసారి లాలూ కంచుకోటపై ప్రధాని మోదీ, సీఎం నీతీశ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. అక్కడ వీలైనన్ని ఎక్కువ సీట్లను ఎన్డీఏకు వచ్చేలా చేయాలనే సంకల్పంతో వారు వ్యూహరచన చేస్తున్నారు. ఇలాంటి కీలకమైన చోట్లలో బలమైన అభ్యర్థులను బరిలోకి దింపేందుకు ఎన్డీఏ కూటమి ముమ్మర కసరత్తు చేస్తోంది.

**2020లో బీజేపీ గెలుపు ఓటములివీ!**

2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిహార్లోని పూర్వాంచల్ ప్రాంతంలో బీజేపీ సాధించిన ఫలితాలు ఈ కింది విధంగా ఉన్నాయి. దరౌండా అసెంబ్లీ స్థానంలో బీజేపీకి చెందిన కరణ్జిత్ సింగ్ 11,320 ఓట్ల తేడాతో భారత కమ్యూనిస్ట్ పార్టీ(సీపీఐ)కు చెందిన అమర్నాథ్ యాదవ్పై గెలిచారు. డ్రెహ్రీ అసెంబ్లీ స్థానంలో రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ)కు చెందిన ఫతే బహదూర్, బీజేపీకి చెందిన సత్యనారాయణ సింగ్ను 464 ఓట్ల తేడాతో ఓడించారు. కరకట్ అసెంబ్లీ స్థానంలో సీపీఐఎంఎల్కు చెందిన అరుణ్ సింగ్, బీజేపీకి చెందిన రాజేశ్వర్ రాజ్ను 18,189 ఓట్ల తేడాతో ఓడించారు. దరౌలి అసెంబ్లీ స్థానంలో సీపీఐఎంఎల్కు చెందిన సత్యదేవ్ రామ్ 12,119 ఓట్ల తేడాతో బీజేపీకి చెందిన రామాయణ్ మాంఝీపై గెలిచారు.

**2020లో జేడీయూ గెలుపు ఓటములివీ :** 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిహార్లోని పూర్వాంచల్ ప్రాంతంలో బీజేపీ మిత్రపక్షం జేడీయూ సాధించిన ఫలితాలు ఈకింది విధంగా ఉన్నాయి. వాల్మీకినగర్ అసెంబ్లీ స్థానంలో జేడీయూకు చెందిన ధీరేంద్ర ప్రతాప్ సింగ్ లేదా రింకు సింగ్ గెలిచారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజేష్ సింగ్ను 21,500 ఓట్ల తేడాతో ఓడించారు. ఈ స్థానంలో జరిగే ఎన్నికల్లో థారూ అనే ఎస్సీ తెగ ఓటర్లు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తారు. గోపాల్గంజ్ జిల్లాలోని కుచయ్కోట్ అసెంబ్లీ స్థానంలో ఆర్జేడీకి చెందిన కాళీ ప్రసాద్ పాండేపై జేడీయూకు చెందిన అమరేంద్ర కుమార్ పాండే గెలిచారు. భోరే అసెంబ్లీ స్థానంలో సీపీఐఎంఎల్ అభ్యర్థి జితేంద్ర పాస్వాన్పై జేడీయూ అభ్యర్థి సునీల్ కుమార్ విజయం సాధించారు. సునీల్ కుమార్కు 74,067 ఓట్లు రాగా, జితేంద్ర పాస్వాన్కు 73,605 ఓట్లు వచ్చాయి. చెనారి అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్కు చెందిన మురారి గౌతమ్, జేడీయూకు చెందిన లల్లన్ పాశ్వాన్ను 18,000 ఓట్ల తేడాతో ఓడించారు. ఎన్నికల్లో గెలిచాక మురారి గౌతమ్ ఎన్డీఏ కూటమిలో చేరారు. రాజ్పూర్ అసెంబ్లీ స్థానంలో జేడీయూకు చెందిన సంతోష్ కుమార్ నిరాలాను 21,204 ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీకి చెందిన విశ్వనాథ్ రామ్ ఓడించారు.

**పూర్వాంచల్లో మేం మెరుగ్గా రాణిస్తాం:** బిహార్ రాష్ట్ర బీజేపీ "ఈసారి బిహార్లోని పూర్వాంచల్లో మేం మెరుగ్గా ప్రదర్శన ఇస్తాం. మునుపటి కంటే ఎక్కువ అసెంబ్లీ సీట్లనే సాధిస్తాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిహార్ సీఎం నీతీశ్ కుమార్ పూర్వాంచల్ ప్రాంతం అభివృద్ధికి ఎంతో చేశారు. అనేక పథకాలను ఈప్రాంతానికి కేటాయించారు. పూర్వాంచల్ ప్రాంతం పక్కనే ఉన్న యూపీలోనూ బీజేపీయే అధికారంలో ఉంది. యూపీ సీఎం యోగి సైతం ఈ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేస్తారు. అది మాకు కచ్చితంగా కలిసొస్తుంది" అని బీజేపీ బిహార్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ పాఠక్ తెలిపారు.

**2020 కంటే ఈసారి ఎక్కువ సీట్లు గెలుస్తాం: ఆర్జేడీ :** "మేం తేజస్వి యాదవ్ నాయకత్వంలో పని చేస్తున్నాం. గత 17 నెలల్లో పూర్వాంచల్లో మా ఎమ్మెల్యేలు చేసిన పని తప్పకుండా మంచి ఫలితాలను సాధించి పెడుతుంది. మాకు అఖండమైన ప్రజా మద్దతు లభిస్తోంది. మేం మరోసారి పూర్వాంచల్లో మంచి ప్రదర్శన ఇస్తాం. మా మిత్రపక్షాలను కలుపుకొని ముందుకు సాగుతాం. 2020 కంటే ఈసారి ఎక్కువ సీట్లను గెలుస్తాం" అని ఆర్జేడీ అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ తెలిపారు.

# ఆపరేషన్ బ్లూ స్టార్ తప్పే

- దాని వల్లే ఇందిరా గాంధీ ప్రాణాలు కోల్పోయారు ● కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : 1984లో అమృత్ సర్లోని స్వర్ణ దేవాలయం నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టడానికి మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సూచనల మేరకు నిర్వహించిన 'ఆపరేషన్ బ్లూ స్టార్' తప్పుడు మార్గమని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరం అభిప్రాయపడ్డారు. ఆ తప్పునకు ఇందిగా గాంధీ తన ప్రాణాలను కోల్పోయారన్నారు. అయితే, ఈ ఆపరేషన్ సైన్యం, పోలీసులు, నిఘా వ్యవస్థ, అధికారుల సమష్టి నిర్ణయమని తెలిపారు. ఆపరేషన్ బ్లూ సార్కు ఇందిరా గాంధీని మాత్రమే నిందించలేమని అన్నారు. జర్నలిస్ట్ హరీందర్ బవేజా రాసిన 'దే విల్ షూట్ యు, మేడమ్' అనే పుస్తకంపై చర్చ సందర్భంగా చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు.

**'ఈ ఆపరేషన్కు ఇందిరా గాంధీని మాత్రమే నిందించలేం' :** "స్వర్ణ దేవాలయాన్ని తిరిగి పొందడానికి ఎంచుకున్నది తప్పుడు మార్గం. మూడు నాలుగేళ్ల తరువాత సైన్యాన్ని దూరంగా ఉంచడం ద్వారా స్వర్ణ దేవాలయాన్ని తిరిగి పొందడానికి మేము సరైన మార్గాన్ని చూపించాం. ఉగ్రవాదులను స్వర్ణ దేవాలయం నుంచి తరిమికొట్టడానికి ఆపరేషన్ బ్లూ స్టార్ చేపట్టడం తప్పుడు పద్ధతి. ఆ తప్పునకు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తన ప్రాణాలను బలిగొన్నారు. కానీ ఆ తప్పు సైన్యం, పోలీసులు, నిఘా, పౌర సేవల అధికారుల సమష్టి నిర్ణయం. ఇందిరమ్మను మాత్రమే నిందించలేం." అని పి. చిదంబరం తెలిపారు.

**అసలేంటి 'ఆపరేషన్ బ్లూ స్టార్' :** పంజాబ్లోని స్వర్ణదేవాలయంలో దాక్కున్న మిలిటెంట్లను పట్టుకునేందుకు భారత సైన్యం చేపట్టిన చర్యే 'ఆపరేషన్ బ్లూ స్టార్'. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ సైనిక చర్యలో 83 మంది భారత సైనికులు ప్రాణాలు విడిచారు. అలాగే జర్నయిల్ సింగ్ భింద్రన్ వాలే సహా మరికొందరు వేర్పాటువాద నేతలు చనిపోయారు.

**గోల్డెన్ టెంపుల్ స్థావరంగా ఉద్యమ కార్యక్రమాలు**

పంజాబ్లో కొందరు స్వతంత్ర దేశం కావాలంటూ చేపట్టిన ఆందోళన ఖలిస్థాన్ ఉద్యమానికి కారణమైంది. 1980లో ఈ ఉద్యమం వివాదాస్పద నేత జర్నయిల్ సింగ్ భింద్రన్ వాలే ఆధ్వర్యంలో కొనసాగింది. ఇదే సమయంలో సిక్కుల పవిత్ర స్థలమైన అమృత్ సర్ లోని స్వర్ణ దేవాలయాన్ని భింద్రన్ వాలే స్థావరంగా మార్చుకుని ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాడు. తన అనుచరులతో గోల్డెన్ టెంపుల్ నుంచే పోలీసులపై దాడులు చేయించాడు. దీంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దీంతో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత సైన్యంతో సంప్రదింపులు జరిపి స్వర్ణ దేవాలయంలో దాక్కున్న ఖలిస్థాన్ వేర్పాటువాదులను నిర్బంధించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఇండియన్ ఆర్మీ 1984 జూన్ 1న సైనిక చర్య ప్రారంభించింది. భారత సైన్యం వేర్పాటువాది భింద్రన్ వాలేతోపాటు స్వర్ణ దేవాలయంలో దాక్కున్న వారిని అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నించింది. అయితే అక్కడి నుంచి భారీ ఆయుధాలు, రాకెట్ లాంచర్లతో సైన్యంపై దాడులు జరిగాయి. ఊహించని పరిణామంతో ఆర్మీ ఎదురుదాడులకు దిగింది. ఇలా జూన్ 1న మొదలైన ఆపరేషన్ బ్లూ సార్ జున్ 8వరకు కొనసాగింది. ఈ క్రమంలో భింద్రన్ వాలేతో పాటు ఇతర ఉగ్రవాదులను సైన్యం హతమార్చింది. ఈ ఆపరేషన్లో 83 మంది భారత సైనికులు అమరులయ్యారు. మరో 236 మంది క్షతగాత్రులయ్యారు.

**సిక్కు బాడీ గార్డుల చేతిలో ఇందిరా గాంధీ హత్య**

అయితే, ఈ ఆపరేషన్ జరిగిన నాలుగు నెలలకే (1984 అక్టోబర్ 31న) ఇద్దరు సిక్కు బాడీగార్డులు ప్రధాని ఇందిరా గాంధీని హత్య చేశారు. అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు సిక్కుల ఊచకోతకు దారితీశాయి. ఇందులో ఆ వర్గానికి చెందిన వేలాది మంది ప్రాణాలు విడిచారు. అయితే సిక్కుల ఊచకోతపై కాంగ్రెస్ పార్టీపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుంది. తాజాగా ఆపరేషన్ బ్లూ స్టార్ తప్పుడు మార్గమని కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత పి. చిదంబరం వ్యాఖ్యానించడం గమనార్హం.

# భారత్‌ది తప్పుడు ప్రచారం

- మాదేశంలో హిందువులపై దాడులు జరగలేదు
- బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్



డాకా : బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనుస్ భారత్పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తమ దేశంలో హిందువులపై ఏమాత్రం హింస జరగడం లేదన్నారు. కానీ, భారత్ దీనికి భిన్నంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. గత ఏడాది షేక్ హసీనా సర్కార్ పతనం తర్వాత హిందువులపై మతపరమైన హింస జరిగిందని వచ్చిన పలు అంతర్జాతీయ నివేదికలను అతడు తోసిపుచ్చారు. ఇవి భారతదేశం ప్రచురించిన అబద్ధపు వార్తలని వెల్లడించారు. అయితే, ఇటీవల అమెరికా జర్నలిస్ట్ మెహదీ హసన్తో జరిగిన ఇంటర్వ్యూలో పాల్గొన్న బంగ్లా తాత్కాలిక సలహాదారు యూనస్.. భూ విభజన, ఇతర స్థానిక సమస్యలపై పొరుగు దేశంతో ఘర్షణలు ఉన్నాయి.. వాటిని మతపరంగా చిత్రీకరించకూడదని తెలిపారు. భారత్ ఎప్పుడూ ఫేక్ వార్తలలో తమపై ఒత్తిడి తెస్తుంది.. అందుకే వీటిపై తాము చాలా అప్రమత్తంగా ఉన్నామని పేర్కొన్నారు. షేక్ హసీనా పదవీ నుంచి దిగిపోయిన వెంటనే తమ దేశంలో మతపరమైన సంఘటనలకు సంబంధించిన నివేదికలు ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందినట్లు తెలిపాడు. హిందువుల విషయంలో యూనస్ సర్కార్ వ్యవహరించిన తీరు అనాగరికమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఇక, గత నవంబర్లో దాదాపు 30 వేల మంది హిందువులు ఢాకాలో ర్యాలీ చేపట్టి, తమపై జరుగుతున్న దాడుల నుంచి యూనస్ ప్రభుత్వం రక్షించాలని కోరింది. అలాగే, హిందూ నాయకులపై ఉన్న దేశద్రోహం కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆఫ్ఘాన్ దాడిలో 50 మంది పాక్ సైనికులు హతం



న్యూఢిల్లీ : ఆఫ్ఘన్ భూభాగంలో పాకిస్థాన్ వైమానిక దాడులకు తాము ప్రతీకారం తీర్చుకున్నట్లు తాలిబన్ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ వెల్లడించారు. ఈ ప్రతీకార దాడుల్లో కనీసం 58 మంది పాకిస్థాన్ సైనికులు మరణించారని, 30 మంది గాయపడ్డారని స్పష్టం చేశారు. పాకిస్థాన్కి చెందిన 25 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఇటీవల పాకిస్థాన్ తమ దేశ రాజధాని కాబుల్తోపాటు ఓ మార్కెట్పై బాంబు దాడులు చేసిందని ఇందుకు ప్రతీకారంగా ఈ దాడులు జరిపినట్లు తెలిపారు. అలాగే ఉగ్రవాద సంస్థ ఐసిస్ను పాకిస్థాన్ నుంచి బహిష్కరించాలని జబీహుల్లా ముజాహిద్ డిమాండ్ చేశారు. "పాకిస్థాన్ లో దాక్కున్న ముఖ్యమైన %ూూ% సభ్యులను బహిష్కరించాలి లేదా వారిని ఇస్లామిక్ ఎమిరేట్కు అప్పగించాలి. %ూూ% గ్రూప్ ఆఫ్ఘనిస్తాన్తో సహా ప్రపంచంలోని అనేక దేశాలకు ముప్పు కలిగిస్తుంది. ఇస్లామిక్ ఎమిరేట్ తమ భూభాగంలో అశాంతి కలిగించే వాళ్లను బహిస్కరించింది. కానీ వారి కోసం పాకిస్థాన్లోని పష్తుంఖ్వాలో కొత్త కేంద్రాలను స్థాపించారు. శిక్షణ కోసం కేంద్రాలు సైతం ఏర్పాటు చేశారు." అని ముజాహిద్ అన్నారు. ఇరాన్, రష్యాలో దాడులకు కూడా పాకిస్థాన్ కేంద్రాల నుంచే ప్రణాళికలు వేశారని పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్లో దాడులకు సైతం ఈ కేంద్రాల నుంచే ప్రణాళికలు రచిస్తున్నారని.. దీనికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. కాగా.. పాకిస్థాన్ %-% ఆఫ్ఘనిస్థన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థన్లోని తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (%ూ%) పై దాడి ప్రారంభించింది. ఈ దాడి ఇప్పుడు రెండు దేశాలలో అశాంతిని రేకెత్తించింది. ఖైబర్ పఖ్తునా?్వ, బలూచిస్థాన్లోని అనేక ప్రాంతాలలో ఆఫ్ఘన్ దళాలు కాల్పులు జరిపాయి. రెండు వైపుల నుంచి ఫిరంగి దాడులు జరిగాయి. ఆఫ్ఘనిస్థాన్లోని టోలో న్యూస్.. పెద్ద ఎత్తున పాకిస్థాన్ సైనికులు మరణించారని చెబుతోంది. కాందహార్లోని మైవాండ్ జిల్లాలో ఐదుగురు పాకిస్థాన్ సైనికులు ఇస్లామిక్ ఎమిరేట్ దళాలకు లొంగిపోయినట్లు నివేదిస్తోంది. ఇంతలో, పాకిస్థాన్ మీడియా సంస్థలు మరోసారి అబద్ధాలను వ్యాప్తి చేస్తున్నాయి. పాకిస్థాన్ ఘోర పరాజయాన్ని ఎదుర్కొంటుండగా.. దాయాది దేశానికి చెందిన దున్యా న్యూస్ అనేక ఆఫ్ఘన్ పోస్టులను నాశనం చేసి, డజన్ల కొద్దీ ఆఫ్ఘన్ సైనికులు మరణించారని పేర్కొంది. అనేక ఆఫ్ఘన్ పోస్టులు పూర్తిగా ధ్వంసమైనట్లు సమాచారం. అనేక ఆఫ్ఘన్ పోస్టులను ఫిరంగి, ట్యాంకులు, వైమానిక దాడులతో లక్ష్యంగా చేసుకున్నట్లు పాకిస్థాన్ మీడియా పేర్కొంది. పాకిస్థాన్ ట్యాంక్ను స్వాధీనం చేసుకున్నట్లు ఆఫ్ఘన్ వర్గాలు చెబుతున్నాయి.

## లాలూ కుటుంబంలో ముదిరిన వివాదం

- తేజస్వీ, మీసా భారతిలను అన్ఫాలో చేసిన తేజ్ ప్రతాప్ యాదవ్
- ఎన్నికల ముందు కుటుంబకలహాలతో ఆర్జేడీలో ఆందోళన



పట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులు మాత్రమే సమయం ఉంది. ఇప్పటికే ఎన్డీయే, మహాఘటబంధన్ కూటములు సీట్ల షేరింగ్పై చర్చోపచర్చలు నిర్వహిస్తున్నాయి. ఇదిలా ఉంటే, మరోవైపు రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో వివాదం మరింత ముదురుతోంది. లాలూ కుటుంబంలో తీవ్ర విభేదాలు ముసురుకున్నాయి. తాజాగా, లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్, తన తమ్ముడు తేజస్వీ యాదవ్ , తన అక్క మీసా భారతిలను ఎక్స్లో అన్ఫాలో చేశారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు కారణమైంది. ఈ చర్య కుటుంబంలో చీలిక గురించి కొత్త ఊహాగానాలకు దారి తీసింది. ఆర్జేడీ నుంచి సస్పెన్షన్కు గురైన తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా జనశక్తి జనతాదళ్ (జెజెడి) పార్టీని ప్రారంభించారు. అక్టోబర్ 13న తన అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తానని ప్రకటించారు. ప్రస్తుతం, తేజ్ ప్రతాప్ తండ్రి లాలూ, తల్లి రబ్రీదేవీ, చెల్లెలు రాజ్ లక్ష్మీ యాదవ్లను మాత్రమే సోషల్ మీడియాలో ఫాలో అవుతున్నారు. మరో సోదరి హేమా యాదవ్ను అంతకుముందు అన్ఫాలో చేశారు. కుటుంబ విభేదాలు ఇప్పుడు లాలూ కుటుంబంలో రాజకీయ వివాదాలుగా మారాయి. కొడుకు కొత్త పార్టీ పెట్టడం ఆర్జేడీలో చాలా మందికి నచ్చడం లేదు. తేజ్ ప్రతాప్ వచ్చే ఎన్నికల్లో మహువా నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6 మరియు 11 తేదీలలో రెండు దశల్లో జరుగుతాయి, నవంబర్ 14న లెక్కింపు జరుగుతుంది. ఇటీవల ఫేస్ బుక్ వేదికగా తను ఓ అమ్మాయితో ఎప్పటి నుంచో ప్రేమలో ఉన్నానని ప్రకటించడం మొత్తం వివాదానికి కారణమైంది. ఇదే కుటుంబంలో చిచ్చుపెట్టింది. క్రమశిక్షణా చర్యల కింద లాలూ, తేజ్ ప్రతాప్ను పార్టీ నుంచి బహిష్కరించారు. తేజ్ ప్రతాప్కు గతంలో మాజీ సీఎం వీరిద్దరి విడాకుల కేసు కోర్టులో పెండింగ్లో ఉంది.

## ఐసిఎస్ అధికారి బలవన్మరణంపై పంజాబ్ గవర్నర్ సీరియస్

చండీగర్ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హరియాణాకు చెందిన సీనియర్ ఐపీఎస్ పూరన్ కుమార్ ఆత్మహత్య తీవ్రమైన అంశమని పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా అన్నారు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ గమనిస్తే ఈ అంశం తీవ్రత అర్థమవుతుందని తెలిపారు. ప్రజల్లో నెలకొన్న అగ్రహాన్ని తగ్గించేలా పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం చాలా తీవ్రమైన అంశం. దాదాపు 14-15 మంది పోలీసు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు కావడం చూస్తేనే కేసు తీవ్రత అర్థమవుతోంది. హరియాణా ప్రభుత్వం ఎస్పీని ఇప్పటికే బదిలీ చేసింది. ఇంకా డీజీపీని అరెస్ట్ చేయాలని డిమాండ్ వస్తోంది. అయితే, డీజీపీ స్థాయి అధికారిని అరెస్ట్ చేసే ముందు అన్ని రకాలుగా నిజాలు తెలుసుకుని ముందుకు వెళ్లాలి. అని పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా అన్నారు. అంత్యక్రియలు చేసేందుకుకుటుంబ అంగీకరిస్తుందని ఆశాభావం ఐపీఎస్ అధికారి పురాన్ కుమార్ అంత్యక్రియలు చేసేందుకు కుటుంబ అంగీకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు హరియాణా మంత్రి కృష్ణన్ కుమార్ బేడీ. ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఆదివారం కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన కుటుంబం కోరికి మేరకు ఇప్పటికే రోహ్తక్ ఎస్పీని బదిలీ చేశామని, కనీసం పోస్టింగ్ కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కాగా, ఇప్పటికే పూరన్ కుమార్ ఆత్మహత్య కేసుపై సత్వర, నిష్పాక్షిక, సమగ్ర దర్యాప్తు కోసం ఆరుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు చండీగఢ్ పోలీసులు. సిట్కు చండీగఢ్ ఐజీ పుష్పేంద్ర కుమార్ నేతృత్వం వహిస్తుండగా, చండీగఢ్ ఎస్పీ కన్వర్దీప్ కౌర్, ఎస్పి సిటీ కేఎం ప్రియాంక, డీఎస్పీ చరణ్జిత్ సింగ్ విర్క్, ఇతర అధికారులు సభ్యులుగా ఉన్నారు. ఎఫ్ఐఆర్లో పేర్కొన్న రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. దోషులు ఏ స్థాయివారైనా వదిలిపెట్టేది లేదని ముఖ్యమంత్రి నాయబ్సింగ్ సైనీ స్పష్టంచేశారు. ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దని విపక్షానికి హితవుపలికారు.

**సీనియర్ అధికారులకూ న్యాయం జరగలేదు:** సోనియాసీనియర్ ఐపీఎస్ పురాన్ కుమార్ ఆత్మహత్య కేసు హరియాణాలో రాజకీయ దుమారం రేపుతోంది. ముఖ్యంగా హరియాణా ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు విమర్శల దాడి చేస్తున్నాయి. ఆయన భార్య అమ్నీత్ కుమార్కు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ లేఖ రాశారు. న్యాయపోరాటానికి కోట్ల మంది భారతీయులు అండగా ఉన్నారని హామీ ఇచ్చారు. అత్యంత సీనియర్ అధికారులకు సైతం సామాజిక న్యాయం జరగడంలేదని, వారూ వివక్షను ఎదుర్కొంటున్నారని పూరన్ ఉదంతం చాటుతోందని తెలిపారు.

**ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం :** 2001 బ్యాచ్ హరియాణా క్యాడర్కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ చండీగఢ్లోని తన నివాసంలో అక్టోబర్ 7న బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ బలవన్మరణానికి సీనియర్ల వేధింపులే కారణమని పేర్కొంటూ సూసైడ్ నోట్లో పేర్కొనడం సంచలనం రేపింది. తన వేతన చెల్లింపుల కోసం ప్రశ్నించగా, ఉన్నతాధికారులు వేధించడంతో పాటు వాటిని నిలిపివేశారు. ఏడీజీపీ సంజ్ కుమార్, ఐజీపీ పంకజ్ నైన్, కళా రామచంద్రన్, సందీప్ కిర్వార్, సిబాష్ కవిరాజ్, మనోజ్ యాదవ్, పీకే అగర్వాల్ సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులపై కేసు నమోదు చేశారు. వీరితో పాటు మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులైన టీవీఎస్ ప్రసాద్, రాజీవ్ ఆరోరా పేర్లు ఎఫ్ఐఆర్లో చేర్చారు. పూరన్ కుమార్ తన తండ్రి అంతిమ సంస్కారాలకు సెలవులు అడిగినా ఇవ్వకుండా



వీరంతా అడ్డుకున్నారని అందులో పేర్కొన్నారు. మరోవైపు సీనియర్ ఐపీఎస్ పూరన్ కుమార్ బలవన్మరణంపై ఆయన భార్య, ఐఏఎస్ అధికారిణి అమ్నీత్ పీ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. ఆయన ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఆదివారం కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన కుటుంబం కోరికి మేరకు ఇప్పటికే రోహ్తక్ ఎస్పీని బదిలీ చేశామని, కనీసం పోస్టింగ్ కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. బలవన్మరణానికి ఉన్నతాధికారుల వేధింపులే కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీకి అమ్నీత్ లేఖ రాశారు. 8 పేజీల సూసైడ్ నోట్ లభించినా, ఫిర్యాదు చేసినా ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని పేర్కొన్నారు. పూరన్ సూసైడ్ నోట్లో ఉన్నతాధికారుల వేధింపులు, అవమానాల గురించి పేర్కొన్నప్పటికీ వాటిని చండీగఢ్ పోలీసులు విస్మరించారని ఆరోపించారు. తన భర్త మరణానికి కారణమైన వారి నుంచి తనకు బెదిరింపులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. తన కుటుంబానికి రక్షణ కల్పించాలని సీఎంను కోరారు.

## గ్రీన్ క్రాకర్స్‌కు సుప్రీం గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ వాసులు పండుగ చేసుకునే అవకాశం



ఢిల్లీః ఢిల్లీ వాసులు అన్ని పండుగలు బాగానే చేసుకుంటారు. కానీ దీపావళి మాత్రం వాళ్ళకు ఉండదు. దీనికి కారణం అక్కడ కాలుష్యం. ఢిల్లీ చుట్టుపక్కల ఉండే రాష్ట్రాల్లో ఇదే టైమ్ లో నూర్పిడులు చేస్తారు. దాంతో ఢిల్లీకి విపరీతంగా దుమ్ము వస్తుంది. దానికి తోడు రాజధానిలో వాహన కాలుష్యం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. వీటికి తోడు బాణా సంచా కాలిస్తే పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతుందని అక్కడి ప్రభుత్వం, సుప్రీంకోర్టు కూడా క్రాకర్స్ పై నిషేధం విధించింది. చాలా ఏళ్ళుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అయితే ఈ సారి మాత్రం ఇబ్బంది లేదని చెబుతున్నారు.

**గ్రీన్ క్రాకర్స్ అండ్ రూల్స్ :** ఢిల్లీలో గ్రీన్ కాకర్స్ ను కాల్చుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పింది. ఆకుపచ్చ బాణసంచా కాల్చడంపై నిషేధాన్ని ఎత్తివేయడంపై కోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. దీంతో సుప్రీం ఆదేశాలకు అనుగుణంగా చర్యలను చేపట్టింది. దీనికి సంబంధించి సూచనలను జారీ చేసింది. దీనిపై ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా ప్రత్యేకంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యకు సహకరించ వలసిందిగా కోరారు.

1. పండుగ కాలంలో ఉల్లంఘనలు,ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనుంది.
2. మాములు బాణా సంచా అమ్మడంపై నిషేధం. దీన్ని పర్యవేక్షించడానికి అన్ని చోట్లా ఢిల్లీ కాలుష్య నియంత్ర కమిటీ, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఎన్ ఫోర్స్ మెంట్ బృందాలను నియమించింది.
3. గ్రీన్ కాకర్స్ అమలును బలోపేతం చేయడానికి సమీర్ యాప్, ఢిల్లీ యాప్, ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ ల ఏర్పాటు
4. గ్రీన్ క్రాకర్స్ పై ప్రచారం
5 కేవలం వారం రోజుల ముందు నుంచే గ్రీన్ క్రాకర్స్ అమ్మకాలు
6. దీపావళి ,గురుపురబ్ రోజులలో ఉదయం,సాయంత్రం కనీసం ఒక గంట పాటు మాత్రమే క్రాకర్స్ కాల్చుకునేందుకు అనుమతి.



"మీరు సామాజిక స్వేచ్ఛను సాధించనంత కాలం, చట్టం ద్వారా అందించబడిన ఏ స్వేచ్ఛ అయినా మీకు ప్రయోజనం చేకూరుస్తుంది."
- బి. ఆర్. అంబేద్కర్



"కొన్నిసార్లు మంచి పని పెద్ద మాటలతో కప్పబడి ఉంటుంది."
- మన్మోహన్ సింగ్



"కలలు కనండి, కలలు కనండి, కలలు కనండి. కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి."
- అటల్ బిహారీ వాజ్‌పేయి

# ఆధార్ కేంద్రాల్లో కీలక మార్పులకు నిర్ణయం..!

● అన్ని సేవలను ఒకే చోటికి తెచ్చేలా ప్రణాళిక ● బయోమెట్రిక్ అథెంటిఫికేషన్‌లో కీలక మార్పులు
● మరింత వేగంగా ఫింగర్ ప్రింట్స్, ఐరిష్ స్కాన్ ● వ్యక్తిగత వివరాలకు మరింత గోప్యత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆధార్ సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఇప్పటికే ఆధార్ నిర్వహణలో పలు మార్పులు వచ్చాయి. తాజాగా మిరిన్ని మార్పుల దిశగా యూఐడీఏఐ కసరత్తు చేస్తోంది. ఆన్ లైన్ లోనే ఇక ఆధార్ లో కావాల్సిన మార్పులు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించారు. ఇక నుంచి ఆధారం కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా బయోమెట్రిక్ అథెంటికేషన్లో కూడా కీలక మార్పులు తీసుకువచ్చారు. ఆధార్ లో కావాల్సిన మార్పులు చేసుకునే విధానంలో కీలక మార్పులు వచ్చాయి. మొబైల్ నంబర్, ఈ మెయిల్ అడ్రస్, చిరునామాను సులభంగా ఆన్ లైన్ లోనే మార్పులు చేసుకునే విధంగా అప్డేట్ జరిగింది. బయోమెట్రిక్ అథెంటికేషన్లో కూడా కీలక మార్పులు తీసుకువచ్చారు. ఇప్పటి వరకు ఉన్న ఫింగర్‌ప్రింట్, కంటి ఐరిస్స్కాన్ను ఇప్పుడు మరింత ప్రతిభావంతంగా పనిచేసేలా మార్పులు చేశారు. ఫలితంగా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ తో పాటు కావాల్సిన విధంగా సేవలు ఉపయోగించే సమయంలో సులభంగా, వేగంగా పనులు పూర్తిచేసుకొనే వెసులుబాటు కలుగుతుంది. ఆధార్ కార్డు దారుల గోప్యత దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకుంది. గోప్యతను కాపాడే క్రమంలో భాగంగా కార్డులోని 12 అంకెల పూర్తి ఆధార్నంబర్ కాకుండా చివరి నాలుగు నంబర్లు మాత్రమే కనిపిస్తాయి. దీని వల్ల యూజర్ల ప్రైవసీ భద్రంగా ఉంటుంది. అదే విధంగా బ్యాకింగ్రంగంలో ముఖ్యమైన ఈ కేవైసీ ప్రక్రియను మరింత సులభంగా మార్చారు. ఫలితంగా కొత్త బ్యాంక్ ఖాతా, మొబైల్కనెక్షన్, లేదా ఏదైనా ఆన్లైన్సేవలను సులభంగా పొందే అవకాశం కలుగుతుంది. పాన్, బ్యాంక్ ఖాతాలకు ఆధార్కార్డును లింక్చేసినప్పటి నుంచి ట్యాక్స్, ఆర్థిక సేవలకు సంబంధించిన మోసాలు నియంత్రణలోకి వచ్చాయి. ఇక నుంచి బయోమెట్రిక్వెరిఫికేషన్లో భాగంగా ఫేస్అథెంటికేషన్ఫీచర్ను తీసుకురానుంది. ఇకపై ఆధార్వెరిఫికేషన్ను ఆఫ్ లైన్ లోనూ చేసుకునేలా యూఐడీఏఐ కొత్త ఫీచర్ను అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని వల్ల ఇంటర్నెట్సదుపాయం లేకుండానే ఆధార్వెరిఫికేషన్సులభంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా డిజిటల్ఆధార్వాలెట్లా ఉపయోగపడేలా కొత్తగా ఒక యాప్ను తీసుకురానుంది యూఐడీఏఐ. ఫలితంగా ఆన్లైన్, ఆఫ్లైన్వెరిఫికేషన్సులభంగా కావడంతో పాటు యూజర్వివరాలు భద్రంగా ఉంటాయి. వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచేలా కొత్త ఎన్క్రిప్షన్, మల్టీ ఫ్యాక్టర్అథెంటికేషన్ను యూఐడీఏఐ ప్రవేశపెట్టనుంది. వీటిని త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేలా కసరత్తు వేగవంతం చేసింది.



# అమ్మాయిల్లో ఎదిగే శక్తి బాధ్యత తల్లిదండ్రులదే...

● అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను ప్రోత్సహించాలి ● ఆర్థిక స్వేచ్ఛ కలిగిన అమ్మాయిల్లో ఆత్మవిశ్వాసం ఉంటుంది
● రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమ్మాయిల్లో ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ, ఎదిగే శక్తిని నూరిపోసే బాధ్యత తల్లిదండ్రులదేనని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. కమ్మజన సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులో జరిగిన 23వ తల్లిదండ్రుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిల చదువు, ఉద్యోగ అవకాశాలను ప్రోత్సహించాలన్నారు. ఆర్థిక అవగాహన ఉండాలని, ఆర్థిక స్వేచ్ఛ కలిగిన అమ్మాయిలు తమ జీవితాన్ని స్వయంగా నిర్ణయించుకునే శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పొందుతారని రాయపాటి శైలజ చెప్పారు. తల్లిదండ్రుల ఆదర్శాలు, ఆశయాలు నిలబెట్టే ఆడపిల్లనూ వారసురాలిగా సమాజం గుర్తించాలని ఆమె కోరారు. బాలికలకు చదువు అవసరంతో పాటు వారు ఎదిగిన తర్వాత ఆర్థిక స్వేచ్ఛ ఉండాలన్నారు. ఇంటిలో ఆడపిల్లలతో తల్లిదండ్రులు కేటాయించే సమయం పెరగాలని, వారి ఆలోచనలను ఎప్పటికప్పుడు పంచుకున్నప్పుడే మూడో వ్యక్తుల ప్రమేయం తగ్గుతుందనేది అందరూ తెలుసుకోవాలన్నారు. శారీరక, మానసికంగా ధృఢంగా ఉన్నప్పుడే మహిళ అన్నిరంగాలలో ఎదగగలదని చెప్పారు. అమ్మాయిలు ఇళ్లల్లో చిన్నచిన్న విషయాలకు కాకుండా తమ రక్షణకు, ఎదుగుదలకు మొండితనం చూపడంలో తప్పేమీలేదన్నారు. నేటి సమాజంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆన్లైన్ పరిచయాల పట్ల బాలికలు స్వయం నియంత్రణతో మెలగాలన్నారు. సోషల్ మీడియా ఎంత అవసరమో అంతే వాడుకోవాలని, శృతిమించితే సమస్యలు వస్తాయని రాయపాటి శైలజ హెచ్చరించారు. బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడే వారి చర్యలకు భయపడి మానసిక వత్తిడికి గురికాకుండా తల్లిదండ్రుల సహకారం కోరాలని ఆమె పిలుపునిచ్చారు. కమ్మజన సేవాసమితి పాలకవర్గం తరపున రాయపాటి శైలజకు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ క్రిష్ణ, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, పారిశ్రామికవేత్తలు నూతక్కి రామకృష్ణ ప్రసాద్, చల్లా రాజేంద్రప్రసాద్, చుక్కపల్లి రమేష్, బౌద్ధ తత్త్వవేత్త డాక్టర్ మల్లెంపాటి సాంబశివరావు, కమ్మజన సేవాసమితి పాలకవర్గ సభ్యులు, వసతి గృహ విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యమాల బాట పట్టక తప్పదా ?

● ఉద్యోగులకు ఇచ్చిన హామిలను సరత్వరం అమలు చేయాలి ● చట్టబద్ధంగా నియమించాల్సిన పీఆర్సీ కమిటీ ఎప్పుడు?
● సకాలంలో విడుదల చేయాల్సిన డిఏలు, వేల కోట్ల బకాయిలు ● అన్ని కార్యాలయాల్లో క్లాస్ - 4ఉద్యోగుల ఖాళీలను భర్తీచేయాలి : ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్

అమరావతిః ఉద్యోగ సంఘాల జేఏసీకి ఏపి ప్రభుత్వ నాల్గోవ తరగతి ఉద్యోగుల ఎంప్లాయిస్ అసోషియేషన్ చాలా కీలమైనదనీ, అలాంటి క్లాస్ 4 ఎంప్లాయిస్ అసోషియేషన్ ఏపిజేఏసి అమరావతి లో భాగస్వామ్యం గా ఉన్నదని, నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఏపి జేఏసి అమరావతి అండగా ఉంటుందని ఏపి జేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హామిఇచ్చారు. ఆదివారం గుంటూరు లో జరిగిన ఏపి క్లాస్ 4 ఉద్యోగుల అసోషియేషన్ రాష్ట్ర కార్యవర్గసమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్.మల్లేశ్వరరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శితోట శ్రీ చెన్నప్ప ఆధ్వర్యంలో జరిగింది. ఈసమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గోన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు ఉద్యోగులంతా కోరుకున్న కోరుకున్న కూటమి ప్రభుత్వం అధికారం లోకివచ్చింది గాని, కూటమి ప్రభుత్వం ర్పడ్డాక ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా సరే ఇచ్చిన హామీలు నేటికి అమలు చేయని కారణంగా ఉద్యోగులంతా నిరుత్సాహంగా ఉన్నారు. అంతే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగుల గ్రాడ్యూటీ, లీవ్ ఎన్ క్యాష్ మెంటు డబ్బులు బకాయిలు తీసుకోకుండానే చనిపోతుండడం చాలా బాదాకరంగా ఉందని, ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సబ్యులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా చెల్లించడింలేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలలో ప్రధానంగా ఐఆర్ ప్రకటించి, తక్షణమే 12 వ పీఆర్సీ కమీషనర్ ను నియమించాలనీ, గత రెండు సంవత్సరాలుగా రావాల్సిన నాలుగు డి ఏ లు విడుదల చేయాలని, అలాగే ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లింపుల విషయంలో ప్రభుత్వం ఒక రోడ్ మ్యాప్ ప్రకటించాలని, ఇ.హెచ్.యస్ ద్వారా క్యాష్ లెష్ ట్రీట్ మెంటు ఇప్పిస్తారని ప్రతి పండగకు ఉద్యోగులు గత సంవత్సరం కాలంగాఎదురుచూస్తూన్నారే గాని ప్రభుత్వం నుండి ఒక్కరూపాయి కూడా రాకపోవడంతో ఉద్యోగులలో ఉన్న ఆందోళనలను, బాధను దృష్టా పెట్టుకొని తదుపరి నిర్వహించబోయే ఏపి జేఏసి అమరావతి రాష్ట్రకార్యవర్గంలో ఒక నిర్ణయం తీసుకొని భవిష్యత్ కార్యక్రమాలను ప్రకటిస్తామని బొప్పరాజు తెలియజేసారు. క్లాస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మల్లేశ్వర రావు



మాట్లాడుతూ ఇప్పటికీ రాష్ట్రంలో 13 జిల్లాలు ం 1 అదనపు యూనిట్ మొత్తం 14 జిల్లా యూనిట్లకు జిల్లా కార్యవర్గాలు ఉన్నాయని, రానున్న రెండు మాసాల్లో కొత్తగా ఏర్పడ్డ 13 జిల్లాల్లో కూడా జిల్లా కార్యవర్గాలు ఏర్పాటు చేసుకుని, ఉద్యోగుల దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి ఏపీ జేఏసీ అమరావతి రాబోయే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎటువంటి కార్యాచరణ చేపట్టినా రాష్ట్ర క్లాస్ %అజ% అసోసియేషన్ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈసమావేశంలో ఏపిజేఏసి అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, స్టేట్ ఉమెన్ కమిటి చైర్ పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి, సిటీ జేఏసి ప్రధానకార్యదర్శి మందపాటి శంకరరావు, ఏపి ప్రభుత్వ డ్రైవర్ను అసోషియేషన్ యన్టీఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి డి.వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా రెవిన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షులు పి.ఏ.కిరణ్ కుమార్ తోపాటు ఏపి క్లాష్ 4 ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి 13 జిల్లాల జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గోన్నారు.



# ఘనంగా ముదిరాజుల అలయ్ బలయ్..

● పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటెల ● సారంగపాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సికిం ద్రాబాద్, నామాల గుం డు, బిఎన్ఆర్ గార్డెన్స్ లో ఆదివారం నాడు ముదిరాజుల అలైబలై కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు ముఖ్య అతుథులుగా పాల్గొన్నారు. బీజేపీ ఎంఎల్ఏ కంటెస్టెడ్ క్యాండిడేట్ మేకల సారంగపాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ మన సంప్రదాయాలు, విశ్వాసాలు, పండగలను రాబోయే తరాలకు సమున్నతంగా అందించడమే ఈ అలాయి బలాయి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. బొడ్డెమ్మ నుండి మొదలుపెట్టి దసరా వరకు అన్నీ కూడా ప్రకృతితో ముడిపడి ఉన్న పండుగలు అని ప్రపంచంలో ఎక్కడా కూడా ప్రకృతిని పూజించే పండుగలు లేవు అని, అవి తెలంగాణలో మాత్రమే ఉంటాయన్నారు. బొడ్డెమ్మలో వాడే ఆవు పేడ, దాని పైన పెట్టే గరిక పూసలు, చిన్న బతుకమ్మలో పేర్చి తంగేడు పువ్వు, పెద్ద బతుకమ్మలో పెట్టే 101 పువ్వులతో గౌరమ్మను పూజిస్తామన్నారు. లాల్ దర్వాజా, సికింద్రాబాద్ మహంకాళి బోనాల నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బోనాల జాతరకు ఆద్యులు మనమే. స్త్రీలను పూజించే, గౌరవించే దేశం మనది. బోనం ఎత్తుకున్న, గౌరమ్మను కొలుచుకున్న, చివరికి అధర్మం మీద ధర్మం గెలిచిన, అసత్యం మీద సత్యం గెలిచిన, దుర్మార్గం మీద ధర్మం గెలిచిన కూడా మనం ఆదిశక్తి అమ్మవారిని కొలుచుకుంటాం. కొరివి కృష్ణ స్వామి, పండుగ సాయన్న ఎవరిని కొలుచుకున్నా జరుగుతున్న రాజకీయా పరిణామాల మీద సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలి, జనాభా సరిపోదు దానికి కావాల్సిన కార్యచరణ కూడా మీరు సిద్ధం చేసుకున్న నాడే పదవులు వస్తాయి తప్ప వేదికల మీద డిమాండ్ చేస్తే పదవులు రావు. నీ ఐక్యత, చైతన్యం, వ్యూహం నీకు ఫలితాలు తెచ్చిపెడుతుంది. మేధాశక్తి, రాజకీయ పరిజ్ఞానం ఎవరి సొత్తు కాదు. ప్రజలలో ఉండే వారే ప్రజల చేత ఆశీర్వదించబడతారు. నాయకులుగా ఎదగాలనాకున్న వారు ఎవరైతే ఉన్నారో... సర్పంచ్ గా, ఎంపీటీసీగా, ఎంపీపీగా, జిల్లా పరిషత్ చైర్మన్గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా కావాలనుకున్న వారు ప్రజల ప్రేమలు పొందితేనే అవుతారు. ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం రాబోయే కాలంలో మరింత ఐక్యతతో ముందుకు పోవాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలోమేకల సారంగపాణి, యాదగిరి, సంజీవ్, గణేష్, సతీష్, జగన్ మోహన్ రావు, చొప్పరి శంకర్, ఓబిసి అధ్యక్షులు ఆనంద్, శ్రీనివాస్, లత, హరీష్, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాపై కుట్రలు చేస్తున్నారు..

● మంత్రి వివేక్ సంచలన కామెంట్స్
● కష్టపడి పనిచేస్తున్నా విమర్శలు ఆగటంలేదు
● మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను రెచ్చగొట్టి విమర్శలు చేయిస్తున్నారని ఆవేదన



నిజామాబాద్ః నిజామాబాద్ పర్యటనలో మంత్రి వివేక్ వెంకటస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. కష్టపడి పనిచేస్తున్నా తనపై కుట్రల చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను రెచ్చగొట్టి విమర్శలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి లక్ష్మణ్ తనపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థంకావడం లేదన్నారు. మంత్రి లక్ష్మణ్ వస్తే తాను వెళ్లిపోతున్నాననడం పచ్చి అబద్ధమని చెప్పారు.

**లక్ష్మణ్ను ప్రోత్సహించింది కాకానే**

తనది మాల జాతి అని మంత్రి లక్ష్మణ్ విమర్శిస్తున్నారని, రాజకీయాల్లో లక్ష్మణ్ను ప్రోత్సహించింది కాకానే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు మంత్రి వివేక్ . జూబ్లీహిల్స్లో పార్టీ గెలిస్తే తనకు మంచిపేరు వస్తుందని విమర్శలు చేసున్నారా అని వివేక్ ప్రశ్నించారు. తనకు మంత్రి పదవిపై మోజు లేదని, తన మీద ఎందుకు ఇంత ఈర్ష్య.. తాను అందరితో కలిసి కట్టుగా ఉంటానని అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం.. విమర్శలను పట్టించుకోను.. అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు మంత్రి వివేక్. మాలల ఐక్య సదస్సులో మంత్రి వివేక్ ఈ కామెంట్స్ చేశారు. ఈ కామెంట్స్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి.

# మాపై పొంగులేటి పెత్తనమేంటి?

● వరంగల్ కాంగ్రెస్‌లో తారాస్థాయికి చేరుకున్న విభేదాలు ● తాడోపేడో తేల్చండంటూ కొండా సురేఖ అల్టిమేటం
● నా శాఖలో ఆయనపెత్తనం చెలాయిస్తున్నారని ఆగ్రహం



వరంగల్ : వరంగల్ కాంగ్రెస్ లో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఎప్పుడు వివాదాల్లో ఉండే కొండా సురేఖ ఆమె భర్త మరోసారి తమ నిరసన గళం విప్పారు. గతంలో జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల విషయంలో కొండా మురళి చేసిన వ్యాఖ్యలు దుమారం లేపిన విషయం తెలిసిందే. ఈ విషయం పార్టీ క్రమశిక్షణ కమిటీ వరకు వెళ్లింది. ఆ తర్వాత ఇరువర్గాలకు పార్టీ నాయకత్వం సర్దిచెప్పింది. అయితే తాజాగా మరోసారి సురేఖ దంపతులు పార్టీ హైకమాండ్కు అల్టిమేటం ఇచ్చినంత పనిచేశారు. తన శాఖతో పాటు, తమ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపిస్తూ దేవాదాయశాఖమంత్రిగా ఉన్న కొండా సురేఖతోపాటు ఆమె భర్త భర్త కొండా మురళి పార్టీ అధిష్టానికి ఫిర్యాదు చేసినట్లు మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇదివరకే కొండా మురళి పార్టీ కేంద్ర నాయకులకు ఫిర్యాదు చేసినట్లు తెలియగా తాజాగా సురేఖ సైతం ఫిర్యాదు చేసినట్లు పీఆర్ఓ తెలిపారు. వరంగల్ రాజకీయాల్లో పొంగులేటి జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే కార్యాలయానికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ములుగు జిల్లా మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనులకోసం పిలిచిన టెండర్లలో పొంగులేటి జోక్యం చేసుకున్నారని వారు ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. వారితో పాటు పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్కు కూడా పొంగులేటిపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. 'సీనియర్ ఎమ్మెల్యేగా.. రెండుసార్లు మంత్రిగా ఉన్న.. మాకు ఆత్మాభిమానం ఉండొద్దా?' అని మంత్రి కొండా సురేఖ పార్టీ అధిష్ఠానం దగ్గర తన ఆవేదనను వెలిబుచ్చినట్లు ప్రచారం సాగుతోంది. తమపై ఆధిపత్యం చలాయించడమే పొంగులేటి పనిగా పెట్టుకున్నారని ఆమె మరోసారి అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్టు ప్రచారం సాగుతుంది. వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్రెడ్డి మొదటి నుంచి జిల్లా మంత్రిగా ఉన్న కొండా సురేఖ దంపతులకు వ్యతిరేక వర్గాన్ని పెంచిపోషిస్తున్నారని వారు పార్టీ అధిష్ఠానం వద్ద వాపోయారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న శాఖలో ఇన్చార్జి మంత్రి అనే సాకుతో అన్నిట్లో జోక్యం చేసుకుంటున్నారని, మేడారం పనుల టెండర్లను పిలవడంలో తమకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని ఆమె ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. తాను గతంలో. ఇప్పుడూ ఇతర జిల్లాలకు ఇన్చార్జి మంత్రిగా కొనసాగుతున్నానని, తానెప్పుడు ఇతరుల శాఖలపై పెత్తనం చెలాయించలేదని, కానీ, మంత్రి పొంగులేటి మాత్రం అన్ని శాఖలపై పెత్తనం చెలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా పొంగులేటి విషయమై పార్టీ అధిష్ఠానానికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసిన కొండా దంపతులు అవసరమైతే ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్ఠానం వద్ద తమ మొరను వెళ్లబోసుకునేందుకు సిద్ధమయ్యారని ప్రచారం సాగుతోంది.

## దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నరియల్ ఎస్టేట్ సెక్టార్

● ఈ రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కృషి
● మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యత ● హైదరాబాద్ నుండి విజయవాడ ఇప్పుడు అద్భుతమైన నేషనల్ హైవే ● పలు చోట్లకు ప్రయాణం సులభమైంది ● నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షోలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ హైటెక్స్లో నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో 2025 ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వసతులు, ఆధునిక హంగులతో కూడిన అద్భుత హౌసింగ్ సదుపాయాలు ఈరోజు ప్రతి నగరంలో అందుబాటులోకి వస్తున్నాయి. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం రియల్ ఎస్టేట్ సెక్టార్. ఈ రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. హైదరాబాద్ నుండి బాంబే, నాగపూర్, విజయవాడ, బెంగళూరు ం ఎక్కడికి వెళ్లినా ఇప్పుడు అద్భుతమైన నేషనల్ హైవేలతో ప్రయాణం సులభమైంది. నిజంగా చెప్పాలంటే, ఒకప్పుడు నేను అమెరికాకు వెళ్లినప్పుడు "మన దేశంలో ఎప్పుడు ఇలాంటి రహదారులు వస్తాయో?" అనుకునేవాడిని. కానీ ఇప్పుడు మోదీ నాయకత్వంలో రోడ్వేస్, ఎయిర్వేస్, రైల్వేస్, వాటర్వేస్ అన్నీ అత్యాధునిక స్థాయిలో రూపుదిద్దుకుంటున్నాయి. నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో అతి తక్కువ కాలంలోనే జాతీయ రహదారుల అభివృద్ధి అత్యంత వేగవంతంగా సాగుతోంది. గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్వేస్ ద్వారా విజయవాడ, నాగపూర్ వంటి ప్రధాన నగరాలను అనుసంధానించే పనులు భూసేకరణ దశలో ఉన్నాయి. భూసేకరణ త్వరగా పూర్తయితే, ఈ ప్రాజెక్టులు త్వరలోనే వాస్తవ రూపం దాలుస్తాయి. మన లక్ష్యం స్పష్టంగా ఉంది ం 2047 నాటికి భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలి. దేశం స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాలు పూర్తి చేసుకునే సమయానికి, ఎవరు ప్రధానిగా ఉన్నా, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ం అది ముఖ్యం కాదు. ముఖ్యం ఏమిటంటే, భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలవాలి అన్నదే ప్రధాని నరేంద్ర మోదీ గారి లక్ష్యం. ఈ దేశంలోని ప్రతి వృత్తివారు, ప్రతి పౌరుడు ం "2047 లక్ష్యం" గా పెట్టుకుని, అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ నిలవాలనే దిశగా కృషి చేయాలని ప్రధానమంత్రి గారు ఎప్పటికప్పుడు పిలుపునిస్తుంటారు. నరేంద్ర మోదీ పాలనలో దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి వేగవంతంగా జరుగుతోంది. ప్రతి మినిస్ట్రీలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా వివిధ విధాలుగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈరోజు ఆర్థిక కార్యకలాపాలు మెరుగ్గా ఉన్నాయి, దేశంలో ఆర్థిక వృద్ధి పెరిగి ఉద్యోగాలు ఎంప్లాయ్మెంట్ జనరేషన్ కూడా కదలికలో ఉంది. మనదేశం ఇప్పటిదాకా ఫోర్త్-లార్జెస్ట్ ఎకానమీగా ఎదిగింది ం గతంలో బ్రిటన్ పరిపాలించగా భారతీయులను ఎలా నీచంగా చూడడానికి ప్రయత్నించినదాని చరిత్ర మనం గుర్తు పెట్టుకోవాలి. అటువంటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అధిగమించగలిగిన దేశం ఇప్పుడిప్పుడు మన ముందే నిలిచింది. కాబట్టి మనం వెనక్కి తిరగకుండా, ముందుకు సాగుతూనే ఉండాలి. ఇదే నేపథ్యంలోనే నేను ఈ విషయాన్ని చెప్పుతున్నాను. అంతేకాక, త్వరలోనే మనం ఇంకా పెద్ద ఆర్థిక స్థాయికి చేరుకోవాలని ప్రధాని గారు తరచుగా గుర్తు చేస్తుంటారు. ఏ విషయం క్యాబినెట్లో చర్చకు వచ్చినా, అందరిలో ఒకే లక్ష్యం ం డెవలప్మెంట్, డెవలప్మెంట్, డెవలప్మెంట్. అందుకే ప్రధానమంత్రి గారు ఎప్పుడూ అంటారు ం "డెవలప్మెంట్ కావాలంటే రిఫార్మ్స్ తప్పనిసరి. రిఫార్మ్స్ లేకుండా ఏ మంత్రిత్వ కార్యక్రమం జరగకూడదు, ఏ బిల్లు పాస్ కాకూడదు." రిఫార్మ్స్ లేకుండా క్యాబినెట్లో ఏ అంశాన్నైనా అప్రూవ్ చేయరాదన్న విధంగా బడ్జెట్లోనే ప్రత్యేక నిబంధనను ప్రవేశపెట్టారు. బడ్జెట్కు సంబంధించినా, లేదా క్యాబినెట్ ఆమోదం కోరే ఏ అంశమైనా తీసుకువచ్చినా ం అందులో రిఫార్మ్స్ అంశం తప్పనిసరిగా ఉండాలి. అంటే, క్యాబినెట్ ముందుకు వచ్చే ప్రతి అంశంలో ఏ రిఫార్మ్స్ ప్రతిపాదిస్తున్నామో స్పష్టంగా వివరించాలి. రిఫార్మ్స్ లేకుండా ఏ నిర్ణయం తీసుకోవద్దనే స్పష్టమైన దిశానిర్దేశం మనం ఈరోజు పాటిస్తున్నాం. అందుకే ప్రధానమంత్రి గారు చెప్పారు ం "రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్ఫార్మ్" అనే సిద్ధాంతాలతో మన దేశం ముందుకు సాగుతోంది. 2014లో నరేంద్ర మోదీ గారు ప్రధానమంత్రి పదవి స్వీకరించే ముందు మన దేశ జిడిపి సుమారు 106 లక్షల కోట్లు మాత్రమే ఉండేది. కానీ ఈ రోజు, కేవలం పదకొండు సంవత్సరాల్లో, అది 331 లక్షల కోట్లకు పెరిగింది. ఇది దేశ ఆర్థిక శక్తిని ప్రతిబింబించే విశిష్ట సాధన. అంతేకాకుండా, గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సమర్థవంతమైన చర్యల ఫలితంగా, దారిద్రరేఖలో ఉన్న సుమారు 20 కోట్ల మంది ప్రజలు ఇప్పుడు ఆ రేఖను దాటి, మెరుగైన జీవన ప్రమాణాలు సాధించారు. ఇది నరేంద్ర మోదీ గారి సంకల్పానికి ప్రతీక. మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే దేశ ప్రగతి సాధ్యమవుతుందని మన ప్రభుత్వం నమ్ముతోంది. అందుకే అన్ని నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు విస్తరిస్తూ, రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. అదే విధంగా విద్యారంగంలో కూడా మేము విస్తృత సంస్కరణలు చేపట్టాం. కొత్త యూనివర్సిటీలు, ప్రఖ్యాత విద్యాసంస్థలు, నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి, విద్యను మరింత సమగ్రంగా, ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

బీసీ రిజర్వేషన్లపై బీజేపీ , బీఆర్ ఎస్

# ఎందుకు కలిసి రావడం లేదు

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్న
● రాహుల్ గాంధీ మాట్లాడకపోతే కేంద్ర ప్రభుత్వం మాట్లాడదా? అని నిలదీత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఉద్యమం తరహా ' బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల' సాధన కోసం బిజెపి, బిఆర్ ఎస్ ఎందుకు కలిసి రావడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశి వరావు ప్రశ్నిం చారు. రిజర్వేషన్ల అమ లుపైన రాహుల్ గాంధీ మాట్లాడడం లేదని ప్రశ్నిస్తున్న బిజెపి, రాహుల్ గాంధీ మాట్లాడకపోతే కేంద్ర ప్రభుత్వం మాట్లాడదా?, ఆ బిల్లులను ఆమోదించరా? అని నిలదీశారు. 'బిసి హక్కుల సాధన సమితి' రాష్ట్ర కౌన్సిల్ సమావేశం హైదరాబాద్ మఖ్దూం భవన్ ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి కూనంనేని సాంబశివ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'బిసి హక్కుల సాధన సమితి' అధ్యక్షుడు తాటిపాముల వెంటక్రాములు, కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు, గౌరవ అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, నాయకులు పాండురంగాచారి, పల్నాడు యాదయ్య, విజయుడు, ఎల్. శ్రవన్, ప్రమీల, సి.హెచ్ .కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు ప్రసంగిస్తూ శాసనసభ ఆమోదించిన 'బిసి రిజర్వేషన్ల బిల్లుల'ను కేంద్రంలోని అధికార బిజెపి ఆమోదిస్తే, ప్రస్తుతం రిజర్వేషన్ల సమస్య ఉత్పన్నమయ్యేదే కాదు కదా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల విషయంలో బిజెపి తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఒక వైపు అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ల బిల్లుకు బిజెపి మద్దతు పలుకుతూనే, ఆ బిల్లు ఎలా పెండింగ్ ఉండాలని ఆలోచిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వమే దేశ వ్యాప్తంగా కులగనణ చేపట్టి, వాటి ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలి కదా?, మిగతా రాష్ట్రాలలో కూడా బిసిలు ఓట్లు వేస్తేనే బిజెపి అధికారంలోనికి వచ్చిందని అన్నారు. బిపి మండల కమిషన్ వ్యతిరేకంగా అప్పటి బిజెపి సీనియర్ నాయకుడు అద్వాని కమండల్ యాత్రను నిర్వహించారని కూనంనేని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా సాధ్యం కాదని అనేక మంది చెప్పారని, కానీ అందరూ కలిసి ఉద్యమించారని, తద్వారానే రాష్ట్ర ఏర్పాటు జరిగింది, రిజర్వేషన్లు కూడా అలాగే చేస్తే సాధ్యమవుతుందని వివిధ రాజకీయ పార్టీలకు కూనంనేని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఖమ్మంలో ఉద్యమం లేదని చెబుతున్న సమయంలోనే తాను ఎంఎల్ పాదయాత్ర చేపట్టానని గుర్తుచేశారు. ఏ నినాదం వెనకాల ఎవరి ప్రయోజనాలు ఉంటాయో అర్థం చేసుకోవాలని, ఏ రాజకీయ పార్టీ నిర్ణయం ఎలా ఉన్నదోకూడా లోతుగా పరిశీలించాలని ఆయన సూచించారు. బిసి రిజర్వేషన్ల విషయంలో బిజెపి, బిఆర్ ఎస్ కేవలం ఆరోపణలకే పరిమితం కాకుండా చిత్తశుద్ధితో కలిసి ముందుకు రావాలని కూనంనేని సూచించారు. వర్గ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, వెనుకబాటుతనంలో ఉన్న కులాలను బయటికి తీసుకురావాలని 'బిసి హక్కుల సాధనసమితి' నాయకులకు సూచించారు. రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమించాలన్నారు. బిసి రిజర్వేషన్లను సాధించే దిశగా ఉద్యమ కార్యా చరణను రూపొందించాలని పిలుపు నిచ్చారు.



# దూసుకు వస్తున్న డిజిటల్ గోల్డ్




**బంగారం పెట్టుబడి విషయంలోకి ప్రవేశించిన సాంకేతికత**

**డిజిటల్ బంగారంలో లక్షల కోట్ల రూపాయలకు ఎదిగిన పెట్టుబడులు**

**, ఎలక్ట్రానిక్ పెట్టుబడి రూపాల్లో కూడా కొనుగోలు చేసే వెసులుబాటు**

**బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి, రికార్డు స్థాయి ధరలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫిజికల్ గోల్డ్ కంటే, డిజిటల్ గోల్డ్లో పెట్టుబడి చేయమని సూచిస్తున్నారు పలువురు నిపుణులు. తక్కువ డబ్బుతోన సులభంగా డిజిట్ గోల్డ్లో పెట్టుబడి చేయవచ్చు. ఫిజికల్ గోల్డ్ కొనుగోలు విషయంలో స్వచ్ఛత, మేకింగ్ ఛార్జెస్ వంటి పలు సమస్యలు ఉంటాయి. అయితే డిజిటల్ గోల్డ్ విషయంలో సమస్యలేవి లేకుండా సులభంగా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఆన్లైన్ ద్వారా ఈజీగా కొనుగోలు చేయవచ్చు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

*బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రికార్డు స్థాయి ధరలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫిజికల్ గోల్డ్ కంటే డిజిటల్ గోల్డ్లో పెట్టుబడి చేయమని సూచిస్తున్నారు పలువురు నిపుణులు. డిజిటల్ గోల్డ్ వివిధ కారణాల వల్ల ఆకర్షణీయంగా మారుతున్నాయి. తక్కువ డబ్బుతో సులభంగా డిజిట్ గోల్డ్లో పెట్టుబడి చేయవచ్చు. చాలా కాలంగా భారతదేశంలో ఇష్టపడే పెట్టుబడి ఆస్తి బంగారం.గత కొన్ని సంవత్సరాలుగా, డిజిటల్ బంగారం (క్రిప్టోకరెన్సీకి మరో పదం) మరియు డిజిటల్ బంగారం పెట్టుబడి ప్రాముఖ్యతను సంతరించుకుం టున్నాయి. బంగారం ఎల్లప్పుడూ ప్రపంచంలోని అత్యంత విలువైన లోహాలలో ఒకటిగా మరియు ఒకరు చేయగలిగే ఉత్తమ పెట్టుబడులలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇప్పుడు, డిజిటల్ బంగారం లోహానికి డిజిటల్ సమానమైనదిగా పరిగణించబడుతుంది. డిజిటల్ బంగారం అనేది బ్లాక్చెయిన్పై ఆధారపడిన ఆస్తి, ఇది పెట్టుబడిదారులు ఎటువంటి భౌతిక బంగారాన్ని కలిగి ఉండకుండా లోహాన్ని కలిగి ఉండటానికి అనుమతిస్తుంది. ఈ వ్యాసంలో, డిజిటల్ బంగారం అంటే ఏమిటి, దాని ప్రయోజనాలు మరియు ఇది మీకు సరైన పెట్టుబడి కాదా అని ఎలా నిర్ణయించాలో లోతుగా పరిశీలించాలి*

**డిజిటల్ గోల్డ్ అంటే ఏమిటి?:** డిజిటల్ బంగారం అంటే ఏమిటో మీకు తెలుసా? మరోవైపు, డిజిటల్ బంగారం అనేది వర్చువల్ బంగారు ఉత్పత్తి. ఇది కొనుగోలుదారులు అసలు దుకాణాలకు లేదా సేఫ్ హౌస్లకు వెళ్లకుండానే బంగారాన్ని నిల్వ చేసుకోవడానికి అనుమతిస్తుంది. విక్రేత కొనుగోలుదారుల తరపున కొనుగోలుదారులకు విక్రయించిన బంగారం మొత్తాన్ని పక్కన పెడతాడు. డిజిటల్ బంగారంలో పెట్టుబడి పెట్టడానికి గరిష్ట లేదా తక్కువ పరిమితి లేదు. కొనుగోలుదారులు 100 వంటి చిన్న మొత్తాన్ని కూడా కొనుగోలు చేయవచ్చు. ఫిజికల్ గోల్డ్ కొనుగోలు విషయంలో స్వచ్ఛత, మేకింగ్ ఛార్జీలు వంటివి ఉంటాయి. అయితే డిజిటల్ గోల్డ్ విషయంలో అలాంటివేమి ఉండవు. సులభంగా పెట్టుబడి పెట్టవచ్చు. ఆన్లైన్ ద్వారా సులభంగా కొనుగోలు చేయవచ్చు. డిజిటల్ బంగారాన్ని కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి మీకు కావలసిందల్లా ఇంటర్నెట్ కనెక్షన్. %ఎ%- బ్యాంకింగ్తో చెల్లించే సామర్థ్యం. ఎలక్ట్రానిక్ వాలెట్లు కూడా ఇప్పుడు డిజిటల్ బంగారు పెట్టుబడికి ఒక వేదికను అందిస్తున్నాయి.



**ఈ డిజిటల్ గోల్డ్ ఎలా పనిచేస్తుంది? :** పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే లో హెచ్డిఎఫ్ సి సెక్యూరిటీస్, మోతిలాల్ ఆస్వాల్ వంటి బ్రోకర్స్ ద్వారా డిజిల్ గోల్డ్ కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుంది.

**డిజిటల్ గోల్డ్ అమ్మడం లేదా కొనడం ఎలా ?**

↱ ప్రస్తుతం బంగారం రేటును బట్టి మీరు ఎంత డబ్బు లేదా గ్రామ్స్ కొనుగోలు చేయవచ్చు.

↱ కెవైసి పూర్తి చేసిన తర్వాత బ్యాంకు అకౌంట్, కార్డు లేదా వ్యాలెట్ ద్వారా డబ్బులు చెల్లించాలి.

↱ డిజిటల్ బంగారాన్ని ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చు లేదా అమ్ముకోవచ్చు.

↱ ఒక వేళ మీరు డిజిట్ గోల్డ్లో ఇన్వెస్ట్ చేసిన తర్వాత ఫిజికల్గా కావాలంటే పొందవచ్చు. కాయిన్స్ రూపంలో లభిస్తుంది. డెలివరీ ఛార్జీలు వర్తిస్తాయి.

**డిజిటల్ గోల్డ్లో ఇన్వెస్ట్ చేస్తే బెనిఫిట్స్ ఏంటి?**

↱ కేవలం 1 రూపాయితో డిజిటల్ గోల్డ్లో ఇన్వెస్ట్ చేయవచ్చు.

↱ డిజిటల్ గోల్డ్ కొన్న తర్వాత కావాలంటే ఫిజికల్ గోల్డ్ను మీ ఇంటి వద్దే పొందవచ్చు.

↱ ఆన్లైన్ రుణాలకు డిజిటల్ గోల్డ్ను పూచీకత్తుగా ఉపయోగించవచ్చు.

↱ ఇది స్వచ్ఛమైనది (24%గోల్డ్), 100 శాతం బీమా సదుపాయం ఉంటుంది.

↱ డిజిటల్ గోల్డ్ను బంగారు ఆభరణాలు లేదా నాణేల కోసం మార్పిడి చేసుకోవచ్చు.

**ఎలాంటి నష్టాలు ఉంటాయి?**

↱ డిజిటల్ గోల్డ్ కొనుగోలు విషయంలో చాలా ప్లాట్ఫారమ్స్ గరిష్టంగా రూ.2 లక్షల వరకే ఇన్వెస్ట్ చేసే అవకాశం.

↱ ఇది రిజర్వ్ బ్యాంక్ లేదా సెబీ ద్వారా రెగ్యులేట్ చేసింది కాదు.

↱ డెలివరీ ఛార్జీలు, మేకింగ్ ఛార్జెస్ అధికంగా ఉండవచ్చు.

↱ కొన్నిరకాల కంపెనీలు నిర్ణీత సమయం వరకే డిజిటల్ గోల్డ్ను స్టోర్ చేసుకునే అవకాశం అందిస్తాయి.

↱ డిజిటల్ గోల్డ్ కొనుగోలు విషయంలో ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుంది. డిజిటల్ గోల్డ్ కొనుగోలు లేదా అమ్మకం, ఇతర ఛార్జీలకు సంబంధించిన వివరాల కోసం డిజిటల్ గోల్డ్ బ్రోకర్ వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

**డిజిటల్ బంగారంలో పెట్టుబడి పెట్టడం మంచి ఎంపికనా?**

సంక్షిప్తంగా, అవును. నిజానికి, మీరు బంగారంలో పెట్టుబడి పెట్టాలను కుంటే, ఇది బహుశా ఉత్తమ ఎంపిక. డిజిటల్ బంగారం 99.9% స్వచ్ఛమైన 24 కె బంగారం, ఇది నిల్వ భారంతో రాదు. మీరు యుపిఐ లావాదేవీ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్లైన్లో ఈ బంగారు ఎంపికలో పెట్టుబడి పెట్టవచ్చు. అయితే, మీ పేరు మీద సమానమైన భౌతిక బంగారం రిజర్వ్ చేయబడదని దీని అర్థం కాదు. మీరు డిజిటల్ రూపంలో బంగారాన్ని కొనుగోలు చేసినప్పుడు, విక్రేత దానిని వారి సురక్షిత ఖజానాలలో నిల్వ చేస్తారు, దొంగతనం లేదా ప్రమాదవశాత్తు నష్టం ప్రమాదం నుండి మిమ్మల్ని ఉపశమనం చేస్తారు.

**డిజిటల్ బంగారం ప్రయోజనాలు**

డిజిటల్ బంగారంలో పెట్టుబడి పెట్టడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి, వీటిలో

**భద్రత మరియు భద్రత :** ఇది బహుశా అత్యంత ముఖ్యమైన ప్రయోజనం. డిజిటల్ బంగారంలో పెట్టుబడి పెట్టడం వల్ల ఇంట్లో లాకర్లో భౌతిక బంగారాన్ని నిల్వ చేయడం వల్ల వచ్చే దొంగతనం లేదా ప్రమాదవశాత్తు నష్టం భయం నుండి మిమ్మల్ని ఉపశమనం పొందవచ్చు.

**హామీ ఇవ్వబడిన లోహ స్వచ్ఛత :** భౌతిక బంగారం విషయంలో, మీరు హాల్మార్క్ చేసిన బంగారాన్ని కొనుగోలు చేయడం చాలా ముఖ్యం, లేదా మీరు నకిలీ లోహాన్ని కొనుగోలు చేయడంలో మోసపోవచ్చు. కానీ డిజిటల్ బంగారం విషయంలో ఇది ఎప్పుడూ జరగదు, ఎందుకంటే అవి ప్రభుత్వ సంస్థలచే ధృవీకరించబడ్డాయి.

**ఇది మీ నిల్వ ఖర్చులను ఆదా చేస్తుంది :** మీరు భౌతిక బంగారాన్ని నిల్వ చేయడానికి బ్యాంక్ లాకర్ను ఎంచుకుంటే, మీరు లాకర్ను ఉపయోగించేంత కాలం నెలవారీ అద్దె చెల్లించాల్సి ఉంటుంది. కృతజ్ఞతగా, మీ డిజిటల్ బంగారు పెట్టుబడులు అదనపు నిల్వ ఖర్చులు లేకుండా సురక్షితంగా ఉంటాయి. చాలా మంది విక్రేతలు తమ నిల్వ సౌకర్యాలపై నిర్దిష్ట సమయ పరిమితిని కలిగి ఉంటారని గుర్తుంచుకోండి, కాబట్టి పెట్టుబడి పెట్టే ముందు మీ విక్రేతతో తనిఖీ చేయండి.

**అదనపు పఠనం:** మొదటిసారి పెట్టుబడి పెట్టేవారికి మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి యొక్క 5 బంగారు నియమాలు

**సులభమైన ద్రవ్యత :** బంగారం ఇప్పటికే అధిక ద్రవ ఆస్తి తరగతిగా పరిగణించబడుతుంది. అయితే, డిజిటల్ బంగారం ఇంకా మంచిది. మీరు చేయాల్సిందల్లా మీ కస్టమర్ పోర్టల్లోకి లాగిన్ అవ్వడం, మీ ఆన్లైన్ ఖాతాలో అందుబాటులో ఉన్న డిజిటల్ బంగారాన్ని అమ్మడం, చెల్లింపు నేరుగా మీ బ్యాంక్ ఖాతాకు జమ అవుతుంది.

**డిజిటల్ బంగారం – భౌతిక బంగారంపై పన్ను**

డిజిటల్ మరియు భౌతిక బంగారంపై పన్ను వివిధ అంశాల ఆధారంగా భిన్నంగా ఉంటుంది–

**1. డిజిటల్ బంగారం:** డిజిటల్ బంగారం అమ్మకంపై మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటుంది. 3 సంవత్సరాల వరకు ఉంచిన పెట్టుబడులు స్వల్పకాలికంగా పరిగణించబడతాయి మరియు పెట్టుబడిదారుడి విమోచనపై పన్ను స్లాబ్ ప్రకారం పన్ను విధించబడతాయి. పెట్టుబడిని 3 సంవత్సరాలకు పైగా ఉంచినట్లయితే, దీర్ఘకాలిక మూలధన లాభాలను పరిగణించి 12.5% పన్ను విధించబడుతుంది. అదనంగా, డిజిటల్ బంగారం కొనుగోలుకు 3% జిఎస్టి ఉంటుంది.

**2. భౌతిక బంగారం** భౌతిక బంగారం కూడా మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటుంది మరియు డిజిటల్ బంగారం మాదిరిగానే పన్ను విధించబడుతుంది. అయితే, దిగుమతి చేసుకున్న బంగా రంపై కస్టమ్ సుంకంతో పాటు, బ ం గ ా రు ఆభరణాల తయారీ ఛార్జీ లపై 3% జిఎస్టి విధించబడుతుంది.

డిజిటల్ బంగా రంలో పెట్టుబడి పెట్ట డాన్ని ఆకర్ష ణీయం గా చేయడం ఏమిటి? డిజిటల్ బంగారంలో పెట్టుబడి పెట్టడం అనే క కారణాల వల్ల పెట్టుబడి దారులకు ఆకర్షణీయ మైన ఎంపిక. ప్రారం భంలో, చౌకైన లావాదేవీ ఖర్చుల కారణంగా డిజిటల్ బంగారం భౌతిక బంగారు లోహం కంటే తక్కువ ఖరీదైన ది . ఇది అధిక ద్రవ్యతను కూడా కలిగి ఉంటుంది మరియు ఆన్లైన్లో సులభం గా అందుబాటులో ఉంటుంది. దీని వలన కొనుగోలుదారులు మరియు విక్రేతలు తమ సొంత ఇళ్లలో సౌకర్యవంతంగా ఒకరితో ఒకరు సంభాషిం చుకోవచ్చు. డిజిటల్ బంగారాన్ని తక్కువ, సరసమైన పరిమాణంలో కొనుగోలు చేయవచ్చు కాబట్టి, విస్తృత శ్రేణి పెట్టుబడిదారులకు కూడా డిజిటల్ బంగారం అందుబాటులో ఉంటుంది.



**భారతదేశంలో మీరు డిజిటల్ బంగారాన్ని ఎక్కడ కొనుగోలు చేయవచ్చు?**

భారతదేశంలో, అనేక ప్లాట్ఫారమ్లు పెట్టుబడిదారులు డిజిటల్ బంగారాన్ని కొనుగోలు చేయడానికి అనుమతిస్తాయి. వీటిలో ఫోన్ పే, ఫేటిఎం, గూగుల్ పే మరియు మరిన్ని ఉన్నాయి. లెక్కలేనన్ని ఆన్లైన్ స్టాక్ బ్రోకర్లు, వెబ్సైట్లు మరియు ట్రేడింగ్ ప్లాట్ఫారమ్లు డిజిటల్ బంగారాన్ని కొనుగోలు చేయడంలో పెట్టుబడిదారులకు కూడా సహాయపడతాయి. డిజిటల్ బంగారంలో పెట్టుబడి పెట్టే ముందు క్షుణ్ణంగా ఆన్లైన్ పరిశోధన చేయడం ముఖ్యం.

**ముగింపు :** క్రిప్టోకరెన్సీలు ఇప్పుడు వాటి పరిమిత సరఫరా, అధిక విలువ మరియు వికేంద్రీకృత నిర్మాణంతో సహా మెటల్తో సారూప్యతలను కలిగి ఉన్నందున వాటిని డిజిటల్ బంగారంగా సూచిస్తారు. వారి పోర్ట్ఫోలియోలను వైవిధ్యపరచాలనుకునే పెట్టుబడిదారులకు అవి అద్భుతమైన ఎంపిక అయినప్పటికీ, అవి ప్రత్యేకమైన నష్టాలతో వస్తాయి. అందుకే మీ సమయాన్ని వెచ్చించడం, పరిశోధన చేయడం మరియు పెట్టుబడి పెట్టే ముందు వాటి లాభాలు మరియు నష్టాలను మీరు అర్థం చే స ు క ు న్నా ర ని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం.

## తక్కువ మొత్తాలకు లభిస్తుంది



భౌతిక బంగారం చౌకైనది కాదు. అయితే, మీరు డిజిటల్ బంగారాన్ని రూ. 1 కంటే తక్కువ మొత్తానికి కొనుగోలు చేయవచ్చు! ఇంత విలువైన లోహానికి ఇది అసంభవమైన మొత్తం అని మీరు అనుకుంటే, ఒక కారణం ఉంది – డిజిటల్ బంగారాన్ని కొనుగోలు చేయడం వలన మీరు పాక్షిక బంగారంలో పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుందిబీ అంతేకాకుండా, దాని ధర భౌగోళికం లేదా మహమ్మారి వంటి ఇతర అంశాల ద్వారా కాకుండా టోకు మార్కెట్ రేటు ద్వారా నిర్ణయించబడుతుంది, ఇది చాలా సరసమైనదిగా చేస్తుంది.

## డిజిటల్ గోల్డ్ పెట్టుబడి పెట్టడానికి వివిధ మార్గాలు

డిజిటల్ గోల్డ్ వివిధ ప్లాట్ఫారమ్ల ద్వారా పెట్టుబడికి గొప్ప సౌలభ్యాన్ని మరియు సౌలభ్యాన్ని అందిస్తుంది, అవి–

1. డిజిటల్ గోల్డ్ ప్లాట్ఫారమ్లు: వివిధ ఆన్లైన్ ప్లాట్ఫారమ్లు వినియోగదారు–స్నేహపూర్వక ఇంటర్ఫేస్ ద్వారా డిజిటల్ బంగారాన్ని కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి మరియు కలిగి ఉండటానికి మిమ్మల్ని అనుమతిస్తాయి.
2. గోల్డ్ ఇటిఎఫ్: గోల్డ్ ఇటిఎఫ్లు (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు) బంగారాన్ని భౌతికంగా ఉంచకుండానే బంగారం ధరలకు గురికావడాన్ని అందిస్తాయి. మీరు స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా బంగారు ఇటిఎఫ్లను కొనుగోలు చేయవచ్చు.
3. గోల్డ్–లింక్డ్ బాండ్లు: ఈ ఆర్థిక ఉత్పత్తులు వాటి రాబడిని బంగారం ధరకు అనుసంధానిస్తాయి మరియు గొప్ప రాబడికి అవకాశంతో స్థిర ఆదాయాన్ని అందిస్తాయి.
4. మొబైల్ యాప్లు: వివిధ అంకితమైన మొబైల్ యాప్లు డిజిటల్ బంగారాన్ని సులభంగా యాక్సెస్ చేస్తాయి.
5. సిప్ లు: కొన్ని ప్లాట్ఫారమ్లు డిజిటల్ బంగారంలో క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టడానికి సిప్ పెట్టుబడులను సెటప్ చేయడానికి కూడా మిమ్మల్ని అనుమతిస్తాయి.
6. చెల్లింపు గేట్వేలు: అనేక చెల్లింపు గేట్వే ప్లాట్ఫారమ్లు డిజిటల్ బంగారాన్ని ఆన్లైన్లో సజావుగా కొనుగోలు చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తాయి.
7. బంగారు డిజిటల్ సర్టిఫికెట్లు: ఈ సర్టిఫికెట్లు సెక్యూర్డ్ వాల్టలో నిల్వ చేయబడిన నిర్దిష్ట మొత్తంలో బంగారం యాజమాన్యాన్ని సూచిస్తాయి మరియు ఆర్థిక సంస్థలచే జారీ చేయబడతాయి.
8. బంగారు–ఆధారిత క్రిప్టోకరెన్సీలు: బంగారు నిల్వలతో మద్దతు ఉన్న డిజిటల్ కరెన్సీలు బ్లాక్చెయిన్ ప్లాట్ఫామ్ల ద్వారా వర్తకం చేయగల ప్రత్యేకమైన కొత్త పెట్టుబడి ఎంపిక.



# 5 వేల పరుగులు చేసిన స్మృతి మంధాన

● అత్యంత వేగంగా 5 వేల పరుగులు చేసిన క్రికెటర్‌గా స్మృతి మంధాన రికార్డ్ ● 112 ఇన్నింగ్స్‌లో 5 వేల పరుగులు చేసిన స్మృతి మంధాన
● ఆస్ట్రేలియా పై 10 హాఫ్ సెంచరీలు చేసిన స్మృతి మంధాన.



భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధన సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో ఓ క్యాలెండర్ ఇయర్లో 1000 పరుగులు పూర్తి చేసిన తొలి ప్లేయర్గా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. వన్డే వరల్డ్‌కప్ 2025లో భాగంగా ఆస్ట్రేలియాతో ఇవాళ (అక్టోబర్ 12) జరుగుతున్న మ్యాచ్లో ఈ ఘనత సాధించింది. ఎవరూ సాధించని ఈ ఘనతను మంధన భారీ సిక్సర్తో చేరుకోవడం మరో విశేషం.వన్డేల్లో ఓ క్యాలెండర్ ఇయర్లో అత్యధిక పరుగులు (2025లో 18 ఇన్నింగ్స్లో 1000లి పరుగులు) చేసిన బ్యాటర్ల జాబితాలో మంధన తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియాకు చెందిన బెలిండా క్లార్క్ (1997లో 970 పరుగులు), లారా వోల్వార్ట్ (2022లో 882 పరుగులు), న్యూజిలాండ్కు చెందిన డెబ్బీ హాక్లీ (1997లో 880), న్యూజిలాండ్కు చెందిన యామీ సాటర్త్‌వైట్ (2016లో 853) ఉన్నారు.మ్యాచ్ విషయానికొస్తే.. వైజాగ్ వేదికగా జరుగుతున్న మ్యాచ్లో భారత్ టాస్ ఓడి ఆసీస్ ఆహ్వానం మేరకు బ్యాటింగ్ చేస్తుంది. 17 ఓవర్ల తర్వాత టీమిండియా స్కోర్ 90/0గా ఉంది. ఓపెనర్లు మంధన 49, ప్రతిక రావల్ 40 పరుగులతో క్రీజ్లో ఉన్నారు.

**మంధనఏ18 :** మంధన ఈ ఏడాది వన్డేల్లో 1000 పరుగుల మార్కును 18 పరుగుల వద్ద చేరుకుంది. 1000 పరుగుల మార్కును ఆమె 18వ ఇన్నింగ్స్లో చేరుకుంది. మంధన జెర్సీ నంబర్ కూడా 18 కావడం విశేషం.కాగా, ప్రస్తుత ప్రపంచకప్లో భారత్ వరుసగా శ్రీలంక, పాకిస్థాన్పై విజయాలు సాధించి, మూడో మ్యాచ్లో సౌతాఫ్రికా చేతిలో అనూహ్యంగా ఓడింది. వాస్తవానికి ఆ మ్యాచ్లోనూ భారత్కు గెలిచే అవకాశం ఉండినప్పటికీ.. నదినే డి క్లెర్క్ సంచలన ఇన్నింగ్స్తో భారత్ చేతుల్లో నుంచి మ్యాచ్ను లాగేసుకుంది. ప్రస్తుతం భారత్ 3 మ్యాచ్లో 2 విజయాలతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది.ఆసీస్ విషయానికొస్తే.. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన ఈ జట్టు తొలి మ్యాచ్లో న్యూజిలాండ్పై విజయం సాధించింది. ఆ తర్వాతి మ్యాచ్ (శ్రీలంక) వర్షం కారణంగా తుడిచిపెట్టుకుపోయింది (ఓ పాయింట్ లభించింది). మూడో మ్యాచ్లో ఆసీస్ పాక్పై ఘన విజయం సాధించింది. ప్రస్తుతం ఆసీస్ 3 మ్యాచ్లో 2 విజయాలతో 5 పాయింట్లు ఖాతాలో కలిగి ఉండి పట్టికలో రెండో స్థానంలో ఉంది. 3 మ్యాచ్లో మూడు విజయాలు సాధించిన ఇంగ్లండ్ టాప్ ప్లేస్లో ఉంది.

# ప్రపంచంలో ఒకే ఒక్కడు!

● ఒలింపిక్ మెడల్, నోబెల్ ప్రైజ్ రెండూ గెలిచిన ఏకైక వ్యక్తి
● ప్రపంచ శాంతి కోసం కీలక పోరాటం- 1959లో నోబెల్ శాంతి బహుమతి

ఒక మనిషి ఒక ఫీల్డ్లో రాణించడం అనేది కష్టం. అలాంటిది, ఒక వ్యక్తి రెండు వేర్వేరు రంగాల్లో ప్రపంచం మెచ్చేలా గుర్తింపు అందుకున్నాడు. అతను ఒకవైపు, దేశం కోసం ఒలింపిక్స్లో మెడల్ గెలిచి, మరోవైపు, ప్రపంచ శాంతి కోసం పాటుపడి ఏకంగా నోబెల్ ప్రైజ్ అందుకున్నాడు. వినడానికే ఏదో సినిమా స్టోరీలా ఉంది కదా? కానీ, ఇది రియల్ స్టోరీ. చరిత్రలో ఒకే ఒక్కడు ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు. అటు స్పోర్ట్స్ ట్రాక్పై రఫ్ఫాడించి, ఇటు వరల్డ్ పాలిటిక్స్లో గేమ్ ఛేంజర్ అనిపించుకున్న ఆ ఆల్ రౌండర్ ఎవరో తెలుసుకుందాం.

**ట్రాక్పై రన్నర్ :** ఈ రెండు అత్యుత్తమ ఘనతలు సాధించిన ఆ లెజెండ్ పేరు ఫిలిప్ నోయెల్ బేకర్. ఒలింపిక్ మెడల్, నోబెల్ పీస్ ప్రైజ్ ఈ రెండింటినీ తన ఖాతాలో వేసుకున్న ప్రపంచంలోనే ఏకైక వ్యక్తి ఇతనే. 1889లో లండన్లో పుట్టిన ఫిలిప్, చిన్నప్పటి నుంచే ఆల్ రౌండర్. కేంబ్రిడ్జి యూనివర్సిటీలో చదువులో టాపర్, అదే సమయంలో రన్నింగ్ రేసులో ఒక చిరుత.ఒకవైపు బుక్స్, మరోవైపు రన్నింగ్. ఇలా రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ యూనివర్సిటీ లెవెల్లో బోలెడు ప్రైజ్లు గెలుచుకున్నాడు. అతని స్పీడ్ చూసి, అందరూ గొప్ప అథ్లెట్ అవుతాడని అనుకున్నారు. కానీ, అతని మైండ్లో అంతకుమించిన పెద్ద ప్లాన్స్ ఉన్నాయి.

**ఫ్రెండ్ కోసం త్యాగం!**

ఫిలిప్ 1912, 1920 ఒలింపిక్స్లో బ్రిటన్ తరఫున ఆడాడు. 1912లో జరిగిన 1500 మీటర్ల ఫైనల్లో ఒక అద్భుతం చేశాడు. తన గెలుపు కంటే, తన ఫ్రెండ్ ఆర్నాల్డ్ జాక్సన్ గెలుపు ముఖ్యం అనుకున్నాడు. అందుకే, అతనికి పేస్మేకర్గా మారి, ఫ్రెండ్కు గోల్డ్ మెడల్ వచ్చేలా హెల్ప్ చేశాడు. ఆ రేసులో తను ఆరో స్థానంలో వచ్చినా, అతని క్రీడా స్ఫూర్తికి ప్రపంచమే సలాం కొట్టింది. ఆ తర్వాత, 1920 ఒలింపిక్స్లో మాత్రం తన పవర్ చూపించాడు. 1500 మీటర్ల రేసులో జస్ట్ వన్ సెకండ్ తేడాతో గోల్డ్ మిస్ అయినా, సిల్వర్ మెడల్ను గెలిచి దేశం గర్వపడేలా చేశాడు.

**షూస్ పక్కనపెట్టి పాలిటిక్స్లోకి**

ఒలింపిక్ మెడల్ సాధించిన తర్వాత, చాలా మంది రిటైర్ అయి కోచ్లుగా సెటిల్ అవుతారు. కానీ, ఫిలిప్ మాత్రం తన రన్నింగ్ షూస్ పక్కనపెట్టి, పాలిటిక్స్లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. అతని టార్గెట్ ఒక్కటే. అదే వరల్డ్ పీస్. ప్రపంచ దేశాల మధ్య గొడవలు ఆపడానికి, యుద్ధాలు రాకుండా చూడటానికి పని చేయడం మొదలుపెట్టాడు. బ్రిటన్లో ఏకంగా 36 ఏళ్ల పాటు పార్లమెంట్ మెంబర్గా పనిచేశాడు. అతని మాటల్లో నిజాయితీ, చేతల్లో పట్టుదల చూసి, అందరూ అతన్ని ఫాలో అయ్యారు. ఒకప్పుడు రన్నింగ్ ట్రాక్పై పరుగులు పెట్టిన అతను, ఇప్పుడు ప్రపంచ శాంతి కోసం పరుగులు పెట్టడం మొదలుపెట్టాడు.

**చివరికి కొట్టాడు :** ఫిలిప్ తన లైఫ్లో చాలా ఏళ్లు పాలిటిక్స్కి డెడికేట్ చేశాడు. ముఖ్యంగా, దేశాల మధ్య ఆయుధాల పోటీని తగ్గించాలని గట్టిగా పోరాడాడు. "ఆయుధాలు కాదు, మాటలతో



సమస్యలు పరిష్కరించుకోండి" అని ప్రపంచ దేశాలకు గట్టిగా చెప్పాడు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత, ఎన్నో కీలక పదవుల్లో పనిచేశాడు. విదేశాంగ కార్యదర్శిగా, కామన్వెల్త్ సంబంధాల కార్యదర్శిగా ఇలా ఏ పోస్ట్లో ఉన్నా, అతని ఫైనల్ గోల్ ప్రపంచ శాంతి మాత్రమే. అతని కృషికి ఫైనల్గా ప్రపంచమే సలాం కొట్టింది. 1959లో అతనికి అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ శాంతి బహుమతిని ఇచ్చి గౌరవించింది.ఒక మనిషి అనుకుంటే ఏదైనా సాధించొచ్చు అనడానికి ఫిలిప్ నోయెల్ బేకర్ లైఫ్ స్టోరీ ఒక ఉదాహరణ. స్పోర్ట్స్, పాలిటిక్స్ అనే రెండు వేర్వేరు ప్రపంచాల్లో టాప్లో నిలవడం అంటే మాటలు కాదు. అతని డెడికేషన్, అతని స్పిరిట్ ఇప్పటికీ ఎంతో మందికి ఇన్స్పిరేషన్. కాగా, ఈ ఏడాది (2025) నోబెల్ శాంతి బహుమతిని వెనిజులాకు చెందిన మరియా కొరినా మచాడో గెలుచుకున్నారు. ఆమె కూడా ప్రజాస్వామ్యం కోసం పోరాడిన ఒక ఫైటర్. ఫిలిప్ లాంటి లెజెండ్స్ వేసిన బాటలోనే, ఇప్పటికీ చాలా మంది ప్రపంచాన్ని మార్చడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు.

# జైపూర్‌పై బెంగళూరు బుల్స్ ఘనవిజయం



న్యూఢిల్లీ: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్-12)లో ప్లేఆఫ్స్ రేసులో పడేందుకు బెంగళూరు బుల్స్ జోరు పెంచుతోంది. ఈ సీజన్లో ఏడో విజయాన్ని సాధించి పాయింట్ల పట్టికలో టాప్-5లో నిలిచింది. శనివారం ఇక్కడ జరిగిన మ్యాచ్లో బెంగళూరు ఆల్రౌండ్ ప్రదర్శనతో జైపూర్ పింక్పాంథర్స్పై ఘనవిజయం సాధించింది. బుల్స్ 47-26తో రెండుసార్లు చాంపియన్ అయిన జైపూర్ను చిత్తు చేసింది. బెంగళూరు ఆల్రౌండర్ అలీరెజా మిర్జాయిన్ ప్రత్యర్థి జట్టును బెంబేలెత్తించాడు. 22 సార్లు కూతకెళ్లిన అతను 12 పాయింట్లను తెచ్చిపెట్టాడు. కెప్టెన్, డిఫెండర్ యోగేశ్ (8) జైపూర్ రెయిడర్లను వణికించాడు. రెయిడర్లను 8 సార్లు విజయవంతంగా టాకిల్ చేశాడు. అతనితో పాటు డిఫెన్స్లో దీపక్ శంకర్ (5), సంజయ్ (3) రాణించారు. రెయిడర్లలో ఆశిష్ మాలిక్ (5), ఆకాశ్ షిండే (4)లు అదరగొట్టారు. పింక్పాంథర్స్ జట్టులో రెయిడర్లు అలీ సమది (9), వినయ్ (6) ఆకట్టుకున్నారు. కానీ సహచరుల నుంచి మద్దతు లేకపోవడంతో టాకిల్లో పదేపదే వెనుకబడింది. ఈ సీజన్లో జైపూర్ జట్టుకు ఇది ఏడో పరాజయం.

ప్లేఆఫ్స్ చేరిన పుణేరి పల్టన్ : మాజీ చాంపియన్ (2023) పుణేరి పల్టన్ 12వ సీజన్లో ప్లేఆఫ్స్కు చేరింది. శనివారం జరిగిన రెండో మ్యాచ్లో పుణేరి జట్టు 36-23తో తమిళ్ తలైవాస్పై గెలుపొందింది. రెయిడర్ పంకజ్ మోహితే (9), కెప్టెన్ అస్లామ్ ఇనామ్దార్ (7), ఆల్రౌండర్ గుర్దీప్ (5), డిఫెండర్ విశాల్ భరద్వాజ్ (4) క్రమం తప్పకుండా పాయింట్లు చేసి పుణేరి పల్టన్ విజయంలో కీలకపాత్ర పోషించారు. తలైవాస్ తరఫున కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ (6), అరుళ్ (4), నితీశ్ కుమార్ (3) రాణించారు. లీగ్లో 14 పోటీలాడిన పుణేరి 11 మ్యాచ్లో గెలిచి కేవలం 3 మ్యాచ్లోనే ఓడింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరిన దబంగ్ ఢిల్లీ, పుణేరి పల్టన్ జట్లు నేడు జరిగే తొలి మ్యాచ్లో తలపడనున్నాయి. మరో పోరులో బెంగాల్ వారియర్స్తో బెంగళూరు బుల్స్ పోటీపడుతుంది.

# 3-1తో ఇటలీ విజయం

శనివారం టాలిన్లో జరిగిన 2026 ప్రపంచ కప్ క్వాలిఫైయర్లో ఇటలీ ఎస్టోనియాను 3-1 తేడాతో ఓడించింది, ఇజ్రాయెల్తో గ్రూప్ మ్యాచ్ జరుగుతుంది, ఈ మ్యాచ్లో పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు ఉంటాయి. మోయిస్ కీన్, మాటియో రెటెగుయ్ మరియు పియో ఎస్పోసిటో గోల్స్తో ఇటలీ ఇజ్రాయెల్ కంటే మూడు పాయింట్లు ముందుకు వెళ్లి రెండవ స్థానంలో నిలిచింది, ఇది కెనడా మరియు మెక్సికోలలో ఫైనల్స్కు అర్హత సాధించడానికి ప్లే-ఆఫ్ స్థానాన్ని అందిస్తుంది. జెన్నారో గట్టుసో జట్టు 12 పాయింట్లతో ఉంది, గ్రూప్ లీడర్లు నార్వే కంటే ఆరు పాయింట్లు వెనుకబడి ఉంది, వారు ఇటలీ కంటే 19 గోల్ తేడాతో ఉన్నారు మరియు ప్రపంచ కప్లో స్థానం ఖచ్చితంగా ఖాయం చేసుకున్నారు. 76వ నిమిషంలో జియాన్లుయిగి డోనరుమ్మ తన పాదాల వద్ద క్రాస్ వేయడంతో రౌనో సప్పినెన్ ద్వారా గోల్ చేసిన ఎస్టోనియాకు మూడు పాయింట్లు ఉన్నాయి మరియు అర్హత సాధించలేకపోయింది."నేను చాలా సంతోషంగా ఉన్నాను, మేము సరైన మార్గంలో ఉన్నాము. బాలురు కోరిక మరియు వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించారు" అని గట్టుసో అన్నారు."మేము మ్యాచ్ తర్వాత మ్యాచ్ ముందుకు సాగుతున్నాం, కానీ తరచుగా రెండవ ఆట (అంతర్జాతీయ విరామంలో) మాకు మరింత ఇబ్బందిని కలిగిస్తుంది."ఇజ్రాయెల్తో మంగళవారం జరిగే మ్యాచ్లో అజ్జుర్రీ జట్టు కీన్ లేకుండా ఉండవచ్చు, ఎందుకంటే ఫియోరెంటినా స్ట్రైకర్ ఐదవ నిమిషంలో తన దేశం తరపున నాలుగు ఆటలలో ఆరవ గోల్ చేసిన కొద్దిసేపటికే చీలమండ సమస్యతో మైదానం నుండి బయటకు వచ్చాడు.కీన్ స్ట్రైకర్ భాగస్వామి రెటెగుయ్ 38వ నిమిషంలో ఇటలీ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు, అరగంట మార్కో పెనాల్టీ స్పాట్ నుండి గోల్ చేయడంలో విఫలమవడానికి ఇది కారణమైంది.మరియు ఇంటర్ మిలన్ ఫార్వర్డ్ ఎస్పోసిటో



డోనరుమ్మ హౌలర్కు రెండు నిమిషాల ముందు తన మొదటి అంతర్జాతీయ గోల్తో పాయింట్లను నిర్ధారించుకున్నాడు, లియోనార్డో స్పినాజోలా ఎడమ వైపు నుండి క్రాస్ను డ్రిల్ చేశాడు.ఇటలీ మూడవ స్థానంలో ఉన్న ఇజ్రాయెల్ మరియు నార్వే రెండింటిపై చేతిలో ఒక ఆట ఉంది మరియు వచ్చే వారం ఉడిన్లో జరిగే గ్రూప్లో రెండవ స్థానాన్ని సమర్థవంతంగా పొందగలదు, కానీ మ్యాచ్ సైడ్షోగా ఉంటుంది.ఈ మ్యాచ్ కోసం కేవలం 5,000 టిక్కెట్లు మాత్రమే అమ్ముడయ్యాయి, అంటే బ్లూఎనర్జీ స్టేడియంలో ఖాళీ సీట్లు పెద్ద సంఖ్యలో ఉంటాయి.

# క్యాంప్బెల్-హెూప్ పోరాటంతో విండీస్ ప్రతిఘటన



ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా భారత్తో జరుగుతున్న రెండో టెస్టో (%×అఁఱఖు జం ఔవర ×అఁఱఅవం%) పర్యాటక వెస్టిండీస్ ఫాలో ఆన్ ఆడుతుంది. తొలి ఇన్నింగ్స్లో కుల్దీప్ యాదవ్ (5/82), రవీంద్ర జడేజా (3/46) ధాటికి 248 పరుగులకే కుప్పకూలిన ఆ జట్టు.. ఒటమి ఖరారు చేసుకొనే, రెండో ఇన్నింగ్స్ను ప్రారంభించింది. ఊహించిన విధంగానే 35 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి ఇన్నింగ్స్ పరాజయం దిశగా సాగుతున్న వేళ.. జాన్ క్యాంప్బెల్ (%యశీష్త్రఅ ఝఎజూఎవశ్రీశ్రీ%), షాయ్ హెూప్ (%ూష్ఱుఱ ఎశీజూవ%) అనూహ్యమైన పోరాటాన్ని ప్రదర్శిస్తున్నారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి క్యాంప్బెల్ 87, హెూప్ 66 పరుగులతో అజేయంగా ఉన్నారు. వీరిద్దరు మూడో వికెట్కు అజేయమైన 138 పరుగులు జోడించారు. విండీస్ స్కోర్ 2 వికెట్ల నష్టానికి 173 పరుగులుగా ఉంది. భారత తొలి ఇన్నింగ్స్ స్కోర్కు ఇంకా 97 పరుగులు వెనుకపడి ఉంది. తేజ్నరైన్ చంద్రపాల్ను (10) సిరాజ్.. అలిక్ అథనాజ్ను (7) వాషింగ్టన్ సుందర్ ఔట్ చేశారు.దీనికి ముందు విండీస్ తొలి ఇన్నింగ్స్లో స్వల్ప స్కోర్కే పతనమైంది. 41 పరుగులు చేసిన అథనాజ్ టాప్ స్కోరర్ కాగా.. చంద్రపాల్ (34), జాన్ క్యాంప్బెల్ (10), షాయ్ హెూప్ (36), టెవిన్ ఇమ్లాచ్ (21), జస్టిన్ గ్రీవ్స్ (17), ఖారీ పియెర్ (23), ఆండర్సన్ ఫిలిప్ (24 నాటౌట్), జేడన్ సీల్స్ (13) రెండంకెల స్కోర్లు చేశారు. భారత బౌలర్లలో కుల్దీప్, జడేజాతో పాటు సిరాజ్, బుమ్రా కూడా తలో వికెట్ తీశారు.

ఈ మ్యాచ్లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. యశస్వి జైస్వాల్ (175), కెప్టెన్ శుభ్మన్ గిల్ (129 నాటౌట్) సెంచరీలతో చెలరేగడంతో భారీ స్కోర్ (518/5 డిక్లేర్) చేసింది. సాయి సుదర్శన్ (87) సెంచరీని మిస్ చేసుకోగా.. కేఎల్ రాహుల్ 38, నితీశ్ రెడ్డి 43, జురెల్ 44 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో వారికన్కు 3, ఛేజ్కు ఓ వికెట్ దక్కింది. కాగా, రెండు మ్యాచ్ల ఈ సిరీస్లోని తొలి టెస్టో భారత్ ఇన్నింగ్స్ తేడాతో విండీస్ను చిత్తుగా ఓడించిన విషయం తెలిసిందే.

# బీడబ్ల్యూఎఫ్ కమిషన్‌లో మరోసారి సింధు



భారత స్టార్ షట్లర్ పీవీ సింధు బ్యాడ్మింటన్ ప్రపంచ సమాఖ్య అథ్లెట్స్ కమిషన్లో మూడోసారి చోటు దక్కించుకుంది. 2025 నుంచి 2029 నవంబర్ వరకుగానూ బీడబ్ల్యూఎఫ్ శుక్రవారం సభ్యుల పేర్లను వెల్లడించింది. సింధు 2017 నుంచి కమిషన్లో కొనసాగుతోంది. ఇక 2020 బీడబ్ల్యూఎఫ్ సమగ్రత అంబాసిడర్గానూ ఉంది. తాజాగా అన్ సె యంగ్ (కొరియా), దోహా హానీ (ఈజిప్ట్), జియా యి ఫ్యాన్ (చైనా), డెబోరా జిల్లే (నెదర్లాండ్స్)తో కలిసి సింధు అథ్లెట్స్ కమిషన్కు ఎంపికైంది. ఎలాంటి పోటీ లేకపోవడంతో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రతి నిర్ణయ ప్రభావం వారిపైనే 'బీడబ్ల్యూఎఫ్కు అథ్లెట్లే కీలకం. మేం తీసుకునే ప్రతి నిర్ణయ ప్రభావం వారిపైనే పడుతుంది. బీడబ్ల్యూఎఫ్ అథ్లెట్స్ కమిషన్... ప్రపంచ బ్యాడ్మింటన్ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు దోహదపడుతుంది. కొత్త సభ్యులకు శుభాకాంక్షలు. వీరి చేరికతో కమిషన్ మరింత బలోపేతం అవుతుంది. మనందరం కలిసి బ్యాడ్మింటన్ను ప్రపంచంలోని ప్రముఖ క్రీడల్లో ఒకటిగా నిలిపేందుకు కృషి చేయాలి. భవిష్యత్తు కార్యచరణ రూపొందించడంలో వారి సహకారాన్ని ఆశిస్తున్నాము' అని బీడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు ఖున్యింగ్ పటామా లీస్వాడ్రకుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెట్స్ కమిషన్ బీడబ్ల్యూఎఫ్ కౌన్సిల్కు సంప్రదింపుల సంస్థగా పనిచేస్తుంది. టోర్నమెంట్ల నియమ నిబంధనలు, అథ్లెట్ల సంక్షేమం, అంతర్జాతీయ సర్క్యూట్లో ఎదురయ్యే సవాళ్లు ఇలా పలు కీలక అంశాలపై కమిషన్ సూచనలు చేయనుంది. ప్రస్తుతం కమిషన్లో ఐదుగురు సభ్యులు ఉండగా... కో అప్షన్ మెంబర్ను ఎంపిక చేయడం ద్వారా ఆ సంఖ్యను ఆరుకు పెంపొందించుకునే అవకాశం బీడబ్ల్యూఎఫ్కు ఉంది. కొత్తగా ఏర్పడిన కమిషన్... త్వరలో చైర్మన్ను ఎన్నిక చేసుకోనుంది.

**భువనేశ్వర్:** ఆసియా టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ చాంపియన్షిప్ పోటీలకు రంగం సిద్ధమైంది. శనివారం నుంచి ఈ నెల 15 వరకు భువనేశ్వర్ వేదికగా జరగనున్న ఈ టోర్నమెంట్లో తెలంగాణ ప్లేయర్లు ఆకుల శ్రీజ, సురావజ్జుల స్నేహిత్ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

# జూనియర్ హాకీలో భారత్ విజయం



జొహార్ బ్రహు (మలేసియా): భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు... సుల్తాన్ ఆఫ్ జొహార్ కప్లో శుభారంభం చేసింది. టోర్నీలో భాగంగా శనివారం జరిగిన పోరులో రోహిత్ సారథ్యంలోని యువ భారత జట్టు 3%-%2 గోల్స్ తేడాతో గ్రేట్ బ్రిటన్ను చిత్తుచేసింది. కెప్టెన్ రోహిత్ (45వ, 52వ నిమిషాల్లో) రెండు గోల్స్తో విజృంభించగా... రణ్వీత్ సింగ్ (23వ నిమిషంలో) ఓ గోల్ సాధించాడు. గ్రేట్ బ్రిటన్ తరఫున మైఖేల్ రొయ్డెన్ (26వ నిమిషంలో), కాడెన్ డ్రాసే (46వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. తొలి క్వార్టర్లో ఇరు జట్లు హెూరాహెూరీగా పోరాడగా... ఏ జట్టూ ఖాతా తెరవలేకపోయింది. మ్యాచ్ 13వ నిమిషంలో భారత జట్టుకు తొలి పెనాల్టీ కార్నర్ అవకాశం రాగా... దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. 16వ నిమిషంలో వచ్చిన మరో అవకాశాన్ని కూడా గోల్గా మలచలేకపోయింది. రెండో క్వార్టర్ మధ్యలో గుర్జ్యోత్ సింగ్ ప్రత్యర్థులను బోల్తా కొట్టిస్తూ బంతిని రణ్వీత్కు అందించగా... అతడు దాన్ని గోల్పోస్ట్లోకి పంపి భారత్కు మొదటి గోల్ అందించాడు. కాసేపటికే ఇంగ్లండ్ స్కోరు సమం చేయగా... మూడో క్వార్టర్లోనూ ఇరు జట్లు గోల్స్ కోసం తీవ్రంగా శ్రమించాయి. 45వ నిమిషంలో బ్రిటన్ స్ట్రయికర్లు చేసిన ప్రయత్నాల్ని భారత గోల్కీపర్ ప్రిన్స్‌దీప్ సింగ్ సమర్థవంతంగా అడుకున్నాడు. అదే సమయంలో రోహిత్ పెనాల్టీ కార్నర్ను గోల్గా మలచడంతో భారత్ ఆధిక్యం రెట్టింపు కాగా... తర్వాతి నిమిషంలోనే పెనాల్టీ స్ట్రోక్ను వినియోగించుకున్న గ్రేట్ బ్రిటన్ స్కోరును మరోసారి సమం చేసింది. ఇక చివరి క్వార్టర్లో వరుసగా మూడు పెనాల్టీ కార్నర్ అవకాశాలు దక్కించుకున్న భారత్.

# 'ఆంధ్ర కింగ్ తాలూకా'

## హోల్సమ్ టీజర్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించింది. ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్



హీరోగా కనిపించనున్నారు. వివేక్ & మెర్విన్ సంగీతం అందించారు. ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలు చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. మేకర్స్ టీజర్‌ను రిలీజ్ చేశారు. రామ్ క్యారెక్టర్, సినిమా కథాంశం గురించి ఒక గ్లింప్స్ ఇచ్చారు. రామ్ సినిమాలను ఆరాధిస్తూ, ఆంధ్ర కింగ్‌ని ఆరాధిస్తూ పెరుగుతాడు. అంకితభావంతో ఉన్న అభిమానిగా, అతను తన అభిమాన స్టార్ విజయాలను సెలబ్రేట్ చేసుకుంటాడు. అతనిని సమర్థిస్తూ గొడవల్లో కూడా పాల్గొంటాడు. అతను తన హీరోని ఎంతగా ప్రేమిస్తాడో, అంతే తీవ్రంగా అతన్ని ప్రేమించే ఒక అమ్మాయి ఉంది. మురళి శర్మ చెప్పిన హార్డ్ హిట్టింగ్ డైలాగ్ తో టీజర్ ముగుస్తుంది. రామ్ పోతినేని ఈ చిత్రంలో ఒక సినిమా అభిమాని పాత్రలో ఒదిగిపోయారు. ప్రతి హీరో అభిమానికి ఈ పాత్రలో తామే ఉన్నట్టు అనిపించేలా నటించారు. తన ఎనర్జీ తో రామ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భాగ్యశ్రీ బోర్స్ రామ్ లవ్ క్యారెక్టర్ లో గ్రేస్‌ఫుల్, ఎమోషనల్ గా కనిపించింది. రామ్ తల్లిదండ్రులుగా రావు రమేష్, తులసి బాగా నటించారు. రామ్ స్నేహితుడిగా సత్య హ్యూమర్ అందించగా, ఒక సీన్‌లో మురళీ శర్మ ఆకట్టుకున్నారు. తన తొలి చిత్రంతోనే మంచి హిట్ ఇచ్చిన దర్శకుడు మహేశ్ బాబు పి, ఈసారి మరో యూనిక్ కథను అందిస్తున్నారు. ఆయన డైలాగులు బలంగా, ప్రేక్షకుడికి కనెక్ట్ అవుతున్నాయి. టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు. సిద్ధార్థ్ నూని సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది. వివేక్%-%మర్విన్ సంగీతం టీజర్ టోన్‌కి తగినట్టుగా మారుతూ, కథను మరింత ఎట్రాక్టివ్ గాన వుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు అత్యున్నతంగా ఉన్నాయి. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా అద్భుతమైన వర్క్ అందించారు.

# 'మటన్ సూప్'కి వస్తోన్న స్పందన చూస్తే ఆనందంగా ఉంది

అలుకా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ బ్యానర్లపై రామచంద్ర వట్టికూటి దర్శకత్వంలో మల్లిఖార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మించిన చిత్రం 'మటన్ సూప్'. రమణ్, వర్ష విశ్వనాథ్, జెమినీ సురేష్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన ఈ మూవీ అక్టోబర్ 10న విడుదలై మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ క్రమంలో నిర్మాత మల్లిఖార్జున ఎలికా (గోపాల్) మీడియాతో ముచ్చటించారు. ఆయన ఏం చెప్పారంటే..

**మీ నేపథ్యం ఏంటి? మీ సినీ ప్రయాణం ఎలా మొదలైంది?**

మాది తిరుపతి. పుట్టిపెరిగింది అక్కడే అయినా ..నాకు సినిమా రంగంతో అనుబంధాన్ని ఏర్పరించింది మాత్రం హైదరాబాద్. ఈ ప్రాంతమంటే నాకెంతో ప్రత్యేకం. నాకు చిన్నతనం నుంచి సినిమాలంటే పిచ్చి. ఆ ఇష్టంతోనే రైటింగ్ మీద దృష్టి పెట్టాను. అన్ని క్రాఫ్ట్‌ల మీద అవగాహన పెంచుకున్నాను. ఎన్నో షార్ట్ ఫిల్మ్స్ తీశాను. 'బడి పంతులు' షార్ట్ ఫిల్మ్‌కి రాష్ట్ర స్థాయిలో అవార్డు వచ్చింది. నా పేరుని స్క్రీన్ మీద చూడాలని, నేను సినిమాలు చేయాలని మా అమ్మ కలలు కనేవారు. ఆ కల ఇప్పుడు నిజమైంది. కానీ అది చూడటానికి మా అమ్మ గారు లేరు. ఆ విషయం తలుచుకున్నప్పుడల్లా నాకు బాధగా ఉంటుంది. ఇక ఇండస్ట్రీలోకి వచ్చిన తరువాత అన్ని డిపార్ట్మెంట్లలో పని చేశాను. ఎన్నో సినిమాలకు అసిస్టెంట్‌గా వర్క్ చేశాను. యాక్టింగ్ నేర్చుకున్నాను. ఎంతో మందికి యాక్టింగ్ నేర్పించాను. స్క్రిప్ట్ రాయడంలో నేను దిట్ట. డైరెక్టర్‌గా కూడా నేను ఓ సినిమాను ప్రారంభించాను.



**'మటన్ సూప్' జర్నీ ఎలా ప్రారంభమైంది?**

నా దర్శకత్వంలో ఓ హారర్ మూవీని నేను ప్రారంభించాను. ఆ ప్రాజెక్ట్ చిత్రీకరణ సమయంలోనే నాకు రామ చంద్ర పరిచయం అయ్యారు. ఆయన ఆ కష్టపడే తత్వం నాకు చాలా నచ్చింది.

**'మటన్ సూప్' చిత్రంలో మీరు ఇచ్చిన సలహాలు, సూచనలు ఏంటి?**

'మటన్ సూప్' మూవీకి ముందుగా నేను కో డైరెక్టర్‌గా వచ్చాను. ఆ తరువాత రామచంద్ర ప్యాషన్ చూసి నిర్మించేందుకు ముందుకు వచ్చాను.

**నిజ జీవితంలో జరిగి ఘటనల్ని తీసుకుని తెరకెక్కించారు కదా.. ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి?**

రియల్‌గా జరిగిన సంఘటనలు కాబట్టి అసలు కథ ఏంటి? అన్నది అందరికీ తెలిసిపోయింది. కానీ ఆ తెలిసిన కథను మేం కొత్తగా చెప్పాం. స్క్రీన్ ప్లేతో అందరినీ మ్యాజిక్ చేశాం. కథగా ఒకలా ఉంటే.. షూటింగ్ చేసిన తరువాత సినిమా మొత్తాన్ని ఎడిటింగ్ టేబుల్ వద్ద మార్చేశాం. మా చిత్రం పేపర్ మీద కాకుండా ఎడిటింగ్ టేబుల్ వద్ద రెడీ అయిందని నేను గర్వంగా చెప్పుకోగలను.

**'మటన్ సూప్' ఆర్టిస్టుల గురించి చెప్పండి?**

మా హీరో రమణ్ మాకు ఎంతో సహకరించారు. వర్ష విశ్వనాథ్ ఎప్పుడూ కూడా మమ్మల్ని ఇబ్బంది పెట్టలేదు. జెమినీ సురేష్ ఇచ్చిన సపోర్ట్ ఎప్పటికీ మర్చిపోలేం. గోవింద్ శ్రీనివాస్, శివరాజ్, ఎస్‌ఆర్‌కే, చరణ్, కిరణ్, గోపాల్ మహర్షి, సునీత మనోహర్, మాస్టర్ విహార్, కిరణ్ మేడసాని ఇలా అందరూ మాకు సహకరించారు.

**'మటన్ సూప్' సాంకేతిక బృందం గురించి చెప్పండి?**

'మటన్ సూప్' సినిమాకు టెక్నికల్ టీం స్ట్రాంగ్ పిల్లర్‌లా నిలబడింది. వెంకీ వీణ పాటలు, ఆర్‌ఆర్ సినిమాకు ప్రధాన బలమైంది. భరద్వాజ్, ఫణింద్ర విజువల్స్‌కు మంచి పేరు వచ్చింది. టీం అంతా కలిసి చేసిన ఈ మూవీకి మంచి ప్రశంసలు దక్కుతుండటం ఆనందంగా ఉంది. మా సినిమాను ఇంతలా ఆదరిస్తున్న ఆడి యెన్స్‌కు థాంక్స్.

# ఇద్దరమ్మాయిలతో లవ్‌లో ఉంటే ...

# 'లవ్ ఓటిపి'

సూపర్ ఇంట్రెస్టింగ్ పేస్‌తో 2 నిమిషాల 27 సెకన్ల ట్రైలర్‌ను విడుదల చేసిన లవ్ ఓటిపి టీమ్. ఒకరికి తెలియకుండా మరొకరిని ఇలా ఇద్దరమ్మాయిలను ఒకేసారి ప్రేమించి ఇబ్బందిపడే అబ్బాయిల కథలా ఉంది 'లవ్ ఓటిపి' ట్రైలర్. ప్రేమంటే అస్సలు పడని నాన్న పాత్రలో బెంగుళూరులో ఉండే పోలీసాఫీసర్‌గా రాజీవ్ కనకాల నటించారు. భవప్రీతా ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ యం రెడ్డి నిర్మాతగా అనీష్, జాన్విక, స్వరూపిణిలు హీరో హీరోయిన్లుగా నటించిన 'లవ్ ఓటిపి' చిత్రం అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ట్రైలర్‌ను శనివారం విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సందర్భంగా నిర్మాత విజయ్ యం రెడ్డి మాట్లాడుతూ" ఫ్రెష్ కంటెంట్‌తో వచ్చిన ఏ సినిమాకైనా ఫుల్ డిమాండ్ ఉంటుంది అని అందరికి తెలుసు. మా 'లవ్ ఓటిపి' సినిమాతో ఎవరూ ఊహించని ఎంటర్‌టైన్‌మెంట్‌ని మీ ముందుకు తీసుకువస్తున్నాం. హీరో హీరోయిన్లతో పాటు ఈ కొత్త రకం తండ్రి కొడుకులను చూసి ప్రేక్షకులు మెచ్చుకుంటారు. మా హీరో అనిషే ఈ సినిమా దర్శకుడు కూడా కాబట్టి ఈ సినిమా తర్వాత చాలా పెద్ద హీరోగా, మంచి దర్శకునిగా పేరు సంపాదించుకుంటాడని నేను గట్టిగా నమ్ముతున్నాను".



# షాకింగ్‌లో ప్రభాస్ ఫ్యాన్స్

రెబల్ స్టార్ ఫ్యాన్స్ అందరికీ మెంటల్ ఎక్కించే ఒక న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆల్రెడీ ప్రభాస్ చేయాల్సిన సినిమాలు లైన్ లో చాలానే ఉన్నాయి. రాజా సాబ్ ఎలాగు పూర్తై నెక్స్ట్ సమ్మర్ కి రిలీజ్ అవుతుంది. ఈ సినిమా తర్వాత ప్రభాస్ ఫౌజీ సినిమాను నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకుంటున్నాడు. హను రాఘవపూడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది. ఈ సినిమాలో ప్రభాస్ లుక్స్ కూడా డిఫరెంట్ గా ఉంటుందట. ఇక ఈ సినిమా తర్వాత సందీప్ వంగ సినిమా ఉంటుంది. స్పిరిట్ టైటిల్ తో వస్తున్న ఈ సినిమాను రెబల్ ఫ్యాన్స్ అంచనాలను మించి ఉండేలా సందీప్ వంగా ప్లానింగ్ ఉంది. ప్రభాస్ ఐదు సినిమాలు లైన్‌లో.. ఇక వీటితో పాటు సలార్ 2, కల్కి 2 కూడా ఉన్నాయి. ఇప్పటికే ఐదు సినిమాలు లైన్ లో ఉండగా ఇంకా ప్రశాంత్ వర్మ కూడా ప్రభాస్ తో సినిమా చేస్తాడని అంటున్నారు. ఐతే ఇవి కాకుండానే ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న ఒక సినిమా డైరెక్టర్ తో వెంటనే ప్రభాస్ మరో సినిమా చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నాడట. ఇంతకీ అతనెవరు అంటే హను రాఘవపూడి అని తెలుస్తుంది. ప్రభాస్ తో ఫౌజీ అంటూ ప్రీ ఇండిపెండెన్స్ కథతో వస్తున్నాడు హను. అతని వర్క్ కి ప్రభాస్ ఇంప్రెస్ అయినట్టు తెలుస్తుంది. అందుకే అతనితోనే మరో సినిమా చేయాలనే ఆలోచనలో ఉన్నాడట ప్రభాస్. ఎలాగు హోంబలే ప్రొడక్షన్ ప్రభాస్‌తో3 సినిమాలు అనౌన్స్ చేశారు. అందులో సలార్2తో పాటు మరో స్టాండలోన్ సినిమా కూడా ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఉంటుందని తెలుస్తుంది. ఈ రెండు కాకుండా హను రాఘవపూడితో ప్రభాస్ చేసే నెక్స్ట్ సినిమా కూడా హోంబలే వారు నిర్మిస్తారని తెలుస్తుంది. సౌత్ లోనే కాదు పాన్ ఇండియా లెవెల్.. సో హోంబలే బ్యానర్‌లో ఫౌజీ తర్వాత హను, ప్రభాస్ కాంబో మరో సినిమా ఉంటుందని టాక్. అదే నిజమైతే మాత్రం ఫౌజీ కాదు ఈసారి మరో స్టోరీతో హను ప్రభాస్ సినిమా ఉండే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం సౌత్ లోనే కాదు పాన్ ఇండియా లెవెల్‌లో భారీ సినిమాలతో వరుస సక్సెస్‌లు అందుకుంటున్నారు హోంబలే బ్యానర్.




# "ఒక మంచి ప్రేమ కథ"ను అందరిలోనూ రేకెత్తించేలా



రోహిణి హట్టంగడి, రోహిణి ముల్లేటి, సముద్రఖని, హిమాంశు పోపూరి, సౌమ్య, అనన్య నన్నపనేని ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'ఒక మంచి ప్రేమ కథ'. ఈ చిత్రాన్ని హిమాంశు పోపూరి నిర్మిస్తుండగా.. అక్కినేని కుటుంబరావు తెరకెక్కించారు. ఈ మూవీకి కథ, మాటలు, పాటల్ని ఓల్గా అందించారు. ఈ సినిమాకు లక్ష్మీ సౌజన్య ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో.. దర్శకుడు అక్కినేని కుటుంబరావు మాట్లాడుతూ .. 'సినిమాకి స్క్రిప్ట్ ఎంత ముఖ్యమో.. ఆర్టిస్టులు అంత ముఖ్యం.. ఆ తరువాత టెక్నీషియన్లు మరింత ముఖ్యం. గుమ్మడి గారికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో 'తోడు' సినిమాలో రోహిణి హట్టంగడి గారిని తీసుకులేకపోయాను. అయినా సరే ఆమెకు 37 ఏళ్ల తరువాత ఈ కథ చెప్పడానికి వెళ్లాను. రోహిణి ముల్లేటి గారు లేకపోతే ఈ చిత్రం ముందుకు వచ్చేది కాదు. సముద్రఖని గారు ఎంత బిజీగా ఉన్నా కూడా మాకు సపోర్ట్ చేశారు. మధు అంబట్, రాధాకృష్ణన్, లెనిన్ లేకపోతే ఈ చిత్రం లేదు. ఓల్గా గారు మంచి కథను, మాటల్ని, పాటల్ని ఇచ్చారు. కోట్లు సంపాదించేందుకు పరుగులు పెడుతున్నారు.. కానీ తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదు. అందరిలోనూ ఆలోచనను రేకెత్తించేలా ఈ సినిమాను తెరకెక్కించాను. ఎక్కడా బోర్ కొట్టించకుండా నవ్విస్తూ, ఏడ్పించేలా ఈ మూవీని తీశాను. ఈటీవీ విన్‌లో మా సినిమా వస్తుండటం ఆనందంగా ఉంది అని అన్నారు.

# అక్టోబర్ 15న "మిత్ర మండలి"

బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా విజయేందర్ దర్శకత్వంలో సప్తాస్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా వైరల్ అయిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 15 న ప్రీమియర్ షోలు... ఇక కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో అక్టోబర్ 15న ప్రీమియర్లతో ఆడియన్స్ ముందుకు రాబోతోన్నట్టుగా మేకర్స్ ప్రకటించారు. సినిమా చాలా బాగా రావడం, ఆద్యంతం నవ్వించే బడ్డీ కామెడీ మూవీ కావడంతో ఒక రోజు ముందుగా ప్రదర్శించాలని టీం నిర్ణయం తీసుకుంది. దర్శకుడు తీసిన విధానం, పాటలకి వచ్చిన రెస్పాన్స్ చూసి మేకర్స్ చాలా నమ్మకంగా ఉన్నారు. అందుకే అక్టోబర్ 16 న విడుదల చేస్తున్నా.. ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షో వేయాలని ఫిక్స్ అయ్యారు. 'ఐఎండిబి' లో ట్రెండింగ్: మిత్ర మండలి చిత్రం ప్రస్తుతం ఐఎండీబీ లో ట్రెండ్ అవుతోంది. సోషల్ మీడియాలో ఇప్పటికే సినిమాపై పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయిన సంగతి తెలిసిందే. అన్ని రకాలుగా మూవీపై మంచి బజ్ నెలకొనడంతో టీం ఓ నిర్ణయం తీసుకుంది. మిత్ర మండలి కి సెన్సార్ యు/ఎ దీపావళి కి సరైన కుటుంబ కథా చిత్రం: తాజాగా సెన్సార్ కార్యక్రమాల్ని కూడా చిత్రయూనిట్ పూర్తి చేసుకుంది. సెన్సార్ సభ్యులు సినిమాని వీక్షించి ప్రశంసలు కురిపించారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 'మిత్ర మండలి' చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ట్రాక్.. విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ పాత్రలు ఆకట్టుకోనున్నాయి. అందరినీ సర్ ప్రైజ్ చేసేందుకు బ్రహ్మానందం కూడా కనిపించబోతోన్నారు.



# అఖండ 2: తాండవం కోసం పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా

'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్ లో మోస్ట్ అవైటెడ్ హై-ఆక్టేన్ సీక్వెల్ 'అఖండ 2: తాండవం' పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ2 టీజర్ భారీ బజ్ క్రియేట్ చేసి అభిమానులను ఉర్రూతలూగించింది. సెన్సేషనల్ కంపోజర్ తమన్ తాజాగా అఖండ2 బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రారంభించారు. పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులు సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యంతో ప్రసిద్ధి చెందారు. ఇప్పుడు ఈ ప్రతిభావంతులైన సోదరులు అఖండ 2తో సినీ రంగంలోకి అడుగుపెడు



తు న్నారు. చథమన్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లో వీరు సంస్కృత శ్లోకాలతో మంత్ర ముగ్ధులను చేయబోతున్నారు. ఈ శ్లోకాలు, వేద మంత్రాలు ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెచ్చేలా వుండబోతున్నాయి. థమన్ అందిస్తున్న పవర్ ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకి హై వోల్టేజ్ ఎనర్జీ అందించబోతోంది. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. సి.రాంప్రసాద్, సంతోష్ D Detakae సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. పవర్ ఫుల్ టీమ్, భారీ అంచనాలతో రాబోతున్న అఖండ 2: తాండవం గ్రేట్ స్పిరుచువల్, యాక్షన్ విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. అఖండ 2: తాండవం డిసెంబర్ 5, 2025న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# 'తెలుసు కదా'కు యూఏ సర్టిఫికేట్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ యూనిక్ లవ్ స్టోరీ "తెలుసు కదా" ఈ దీపావళికి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అక్టోబర్ 17న విడుదల కాబోతున్న ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకొని 'యు/ఎ' సర్టిఫికేట్ పొందింది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. సెన్సార్ టాక్ ప్రకారం, చిత్రానికి ఫుల్ పాజిటివ్ రిపోర్ట్స్ రావండతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. సినిమా రన్‌టైమ్ 2 గంటల 16 నిమిషాలు, ఎలాంటి లాగింగ్ లేకుండా రేసీగా, ఎంటర్‌టైనింగ్‌గా వుం టుంది, సిద్ధు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా పాత్రలు యువతరానికి కనెక్ట్ అయ్యేలా ఈ ప్రేమకథ సాగనుంది. కథలో ఊహించని మలుపులు, భావోద్వేగాలు ప్రేక్షకులు సరికొత్త అనుభూతిని పంచనున్నాయి. సిద్ధు తన స్వాగ్ చార్మ్ ఎనర్జీతో ఆకట్టుకోనున్నాడు. శ్రీనిధి, రాశీ గ్లామర్‌తో అలరించబోతున్నారు. వైవా హర్ష తన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను నవ్వించనున్నారు. ఇప్పటికే ఎస్ థమన్ కంపోజ్ చేసిన రెండు పాటలు వైరల్ అవడంతో మ్యూజిక్ సినిమా మీద మరింత బజ్ క్రియేట్ చేసింది. "తెలుసు కదా" ఈ దీపావళికి రొమాన్స్, ఫన్, ఫీల్,సోషల్ మెసేజ్ ఆల్ ఇన్‌వన్ ప్యాకేజ్‌గా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధంగా ఉంది.



# "కాటాలన్"

## ఫస్ట్ లుక్

యాక్షన్ థ్రిల్లర్ "కాటాలన్" ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరోగా అంటోని వర్గీస్ పెపే మాస్ అవాతర్‌లో కనిపిస్తున్నారు. మంటల చుట్టూ, సిగరెట్‌తో, కళ్లలో జ్వాలలతో కనిపిస్తున్న అతని లుక్ అదిరిపోయింది. రక్తంతో తడిసిన ముఖం, చేతులు యాక్షన్ ఇన్‌టెన్సిటీని సూచిస్తున్నాయి.



పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ "మార్కో" తర్వాత, కాటాలన్ క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, షరీఫ్ మహమ్మద్ నుంచి మరో భారీ ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకుంటోంది. డెబ్యూటెంట్ డైరెక్టర్ పాల్ జార్జ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా గ్రాండ్ పూజా కార్యక్రమాలలో ప్రారంభమైంది. పాన్-ఇండియా కాన్సెప్ట్‌గా భారీ స్థాయిలో నిర్మిస్తునారు. థాయ్‌లాండ్ యాక్షన్ సన్నివేశాలను ప్రపంచ ప్రఖ్యాత ఒంగ్-బాక్ సిరీస్ యాక్షన్ డైరెక్టర్ కెచా ఖాంఫక్డీ తన టీమ్‌తో కలిసి రూపొందించారు. అదే సిరీస్‌లో నటించిన పాంగ్ కూడా ఈ సినిమాలో కనిపించనుంది. సినిమాకు అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. కాటాలన్ లో తెలుగు నటుడు సునీల్ (పుష్ప, జైలర్ 2 ఫేమ్), కబీర్ దుహాన్ సింగ్ (మార్కో), రాపర్ బేబీ జీన్, రాజ్ తిరందాసు (పుష్ప ఫేమ్), బాలీవుడ్ నటుడు పార్థ్ తివారి (కిల్ ఫేమ్), అలాగే మలయాళ సినీ నటులు జగదీష్, సిద్ధిక్, వ్లాగర్-సింగర్ హనాన్ షా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కథ, స్క్రీన్‌ప్లేలను జోబీ వర్గీస్, పాల్ జార్జ్, జెరో జేకబ్ సంయుక్తంగా రాశారు. డైలాగ్స్‌ను ఉన్నీ ఆర్. రాశారు.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044